ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

# వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గుంటూరు

fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupati,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 2 పేజీలు: 12 వెల: 6.50

వ్యవసాయానికి రూ.1.27 లక్షల కోట్లు 5లో

58 నిమిషాల్లోనే ప్రసంగం ముగించిన నిర్మలమ్మ




సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించారు. ఈ పద్దులు స్వల్ప కాలానికే పరిమితమైనా రక్షణ శాఖకు భారీగా రూ. **6.2** లక్షల కోట్లు కేటాయించడం విశేషం. సామాన్యులకు ఊరటనిస్తూ పన్ను మినహాయింపును రూ. **7** లక్షలకు పెంచడం మరో విశేషం. వికసిత భారత్‌కు మూల స్తంభాలైన పేదలు, యువత, మహిళలకు కొత్త స్ఫూర్తినిచ్చే పలు పథకలను కూడా నిర్మలాసీతారామన్ ప్రతిపాదించారు. **2047** నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించడానికి ఇది బాటలు వేస్తుందని చెప్పవచ్చు.

## వికసిత్ భారత్‌కు స్ఫూర్తి!

### ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశాభివృద్ధి కొనసాగింపు కోసం ఈ బడ్జెట్ మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. వికసిత్‌భారత్‌కు మూలస్తంభాలైన పేదలు,యువత మహిళలు, అన్నదాతల సాధికారతకు ఈ బడ్జెట్ కృషిచేస్తుందని, >>2

# సంక్షేమ.. వికాస పద్దు



## లోక్‌సభలో 2024 మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్



లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి నిర్మలమ్మ. చిత్రంలో ప్రధాని మోడీ. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 47.65 లక్షలకోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను పార్లమెంటులోప్రవేశపెట్టారు. రాబడులు, వ్యయాలరూపంలో కూడా సమతుల్యతను పాటించిన >>2

- మొత్తం ఓటాన్ అకౌంట్ : రూ. 47,65 లక్షల కోట్లు
- కేంద్రానికి ఆదాయం రూ. 30,80 లక్షల కోట్లు
- యువత కోసం లక్ష కోట్ల కార్పస్ ఫండ్
- కార్పొరేట్ పన్ను 30 నుంచి 22 శాతానికి తగ్గింపు
- ప్రత్యక్ష, పరోక్ష పన్ను విధానంలో మార్పులు లేవు
- పిల్లల ఆరోగ్య రక్షణకు 'ఇంద్రధనస్సు'
- వందేభారత్, నమో భారత్‌తో రైల్వే బలోపేతం
- బియ్యం ధరల నియంత్రణకు చర్యలు
- 2030 నాటికి 5 లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ

### ఏ శాఖకు ఎంత?

- రక్షణరంగం: 6.2 లక్షల కోట్లు
- ఉపరితల రవాణా, జాతీయ రహదారులు: రూ.2.78 లక్షల కోట్లు
- రైల్వేలకు: రూ.2.55 లక్షల కోట్లు
- వినియోగదారుల వ్యవహారాలు ఆహారం ప్రజాపంపిణీ వ్యవస్థలు: రూ.2.13 లక్షల కోట్లు
- హోంశాఖ: రూ.2.03 లక్షలకోట్లు
- గ్రామీణాభివృద్ధి: రూ.1.77 లక్షల కోట్లు
- రసాయనాలు, ఎరువులు: రూ.1.68 లక్షల కోట్లు
- కమ్యూనికేషన్లు: రూ.1.37 లక్షలకోట్లు
- వ్యవసాయం రైతు సంక్షేమం: రూ.1.27 లక్షలకోట్లు
- గ్రామీణ ఉపాధి హామీ: రూ.86 వేలకోట్లు
- ఆయుష్మాన్‌భారత్: రూ.7500 కోట్లు
- పారిశ్రామికప్రోత్సాహకాలకు: రూ.6200 కోట్లు
- సెమీకండక్టర్స్, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి: రూ.6903 కోట్లు
- సోలార్ విద్యుత్‌గ్రిడ్: రూ.8500 కోట్లు
- గ్రీన్ హైడ్రోజెన్ మిషన్: రూ.600 కోట్లు

### పన్ను మినహాయింపు రూ. 7 లక్షలు

#### ఆదాయపన్ను శ్లాబు యధాతథం

#### పన్ను చెల్లింపులు మరింత సులభతరం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితిని భారీగా పెంచారు. గతంలో 2.50 లక్షలవరకూ పన్ను మినహాయింపు ఉండేది. ఇపుడు ఏడులక్షలవరకూ పన్ను మినహాయింపును చూపిస్తున్నారు. గతంలో 2.50 లక్షలనుంచి ఐదు లక్షలవరకూ ఐదు శాతం, ఐదు లక్షలనుంచి పదిలక్షలవరకూ 20శాతం, పదిలక్షలు ఆపైన ఉన్న మొత్తం 30శాతం వరకూ >>2



బడ్జెట్ సమర్పణకు ముందు రాష్ట్రపతి భవన్‌లో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు మిఠాయి తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

### వచ్చే ఐదేళ్లలో మరింత ప్రగతి: నిర్మలాసీతారామన్ 5లో



గురువారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశానికి హాజరైన కృష్ణా యాజమాన్య బోర్డు అధికారులు

## కెఆర్ఎంబికి శ్రీశైలం ఎన్ఎస్‌పి అప్పగింత

**ఒప్పుకున్న ఎపి, తెలంగాణ**

**నిర్వహణ నియమావళి బాధ్యత త్రిసభ్యకమిటీకి**

**బోర్డు నిర్వహణ కోసం 40:45శాతం సిబ్బంది కేటాయింపు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నిర్వహణ బాధ్యతను కెఆర్ఎంబికి అప్పగించడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అంగీకరించాయి. గురువారం హైదరాబాద్‌లో కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం జరిగింది. కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో జనవరి 17న జరిగిన సమావేశంకు కొనసాగింపుగా ఈ సమావేశం జరిగింది. నీటి వాటాలను పంపకం కోసం త్రిసభ్య కమిటిని ఏర్పాటు చేయబోతున్నారు. నీటి కేటాయింపులపై >>2

## ఇన్‌చార్జిల మార్పుపై ఇంకా కసరత్తు

### మైలవరం నుంచి తలశిల రంగంలోకి

### ఆరో జాబితాలోనూ కీలక మార్పులు



**విజయవాడ ఫిబ్రవరి1,ప్రభాతవార్త ప్రతినిధి :** వైఎస్సార్సీ అభ్యర్థుల ఎంపిక అంశంపై సిఎం జగన్ అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆయన కీలక సంస్థలతో పాటు,తాను వ్యక్తిగత యంత్రాంగంతో చేయించిన సర్వేనివేదికలను అనుసరించి నిర్ణయం తీసుకుంటున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జీలను మార్చిన ప్రాంతాలతో సీఎంవో, కొన్ని సంస్థలద్వారా నేరుగా ప్రజల నుంచి నూతన అభ్యర్థులను గురించి ఆరా తీస్తున్నారంటున్నారు. ఈ క్రమంలో వైఎస్సార్సీ అధిష్టానం ఏడుగురిపేర్లతో అయిదవ జాబితాను నిన్న రాత్రి ప్రకటించింది ఈ జాబితాలో మూడు అసెంబ్లీ నాలుగు లోక్‌సభ నియోజకర్గాలున్నారు.. ఇప్పటికే ప్రకటించిన రెండు స్థానాల్లో ప్రజాభిప్రాయంను అనుసరించి మార్పులు చేసారు. ఇప్పటికే ప్రకటించిన అరకు ఇన్‌ఛార్జ్ గొట్టేటి మాధవిని తొలగించి. ఆమె స్థానంలో రేగం మత్స్యలింగానికి బాధ్యతలు అప్పగించారు. సత్యవేడులోనూ మరోసారి మార్పు జరిగింది. మూడో జాబితాలో సత్యవేడు ఇన్‌ఛార్జ్‌గా అపాయింటైన ఎంపి గురుమూర్తిని తిరిగి తిరుపతి పార్లమెంట్ స్థానానికి పంపారు. దాంతో సత్యవేడు కొత్త ఇన్‌ఛార్జ్‌గా నూకతోటి రాజేష్‌ను ప్రకటించారు. అవనిగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుకు మచిలీపట్నం పార్లమెంట్ బాధ్యతలు అప్పగించడంతో అక్కడ కొత్త ఇన్‌ఛార్జ్‌గా సింహాద్రి చంద్రశేఖర్‌రావును నియమించారు. ఇక నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా నెల్లూరు సిటీ సిట్టింగ్ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్‌ను, కాకినాడ ఎంపీ అభ్యర్థిగా చలమలశెట్టి సునీల్‌ను ప్రకటించింది. వైఎస్సార్సీ ఇప్పటి వరకు 74 మందిని ప్రకటించింది వైఎస్సార్సీ తొలి జాబితాలో 11 మందిని, రెండో జాబితాలో 27 మందిని, మూడో జాబితాలో 21 మందిని, నాలుగో జాబితాలో 8మందిని, ఐదో జాబితాలో ఏడుగురు ఇన్‌ఛార్జ్‌లను మార్చింది.

ఆరో జాబితాలోనూ భారీగా మార్పులు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రకటించిన ఇన్‌ఛార్జ్‌ల్లో కొందరిని మార్చుతారని ప్రచారం జరుగుతోంది. కాకినాడ, అమలాపురం ఎంపీ అభ్యర్థులపై సస్పెన్స్ వీడటం లేదు. గుంటూరు బాపట్ల ఎంపీ అభ్య >>2

## సలహాదారులపై ఖర్చు రూ. 680 కోట్లు

### వైఎస్సార్సీ పాలనలో ప్రజాధనం సలహాదారుల పాలు: నాదెండ్ల

**అమరావతి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ప్రభుత్వం సలహాదారులకు పెట్టిన ఖర్చు అక్షరాలా రూ.690 కోట్లు అని, ఇందులో ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కోసం పెట్టిన ఖర్చే రూ.140 కోట్లు అరి జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఇంత భారీగా ప్రజాధనాన్ని వెచ్చించి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ సలహాదారులు ఈ ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు ఏంటో? ఆ సలహాలు వల్ల తీసుకున్న నిర్ణయాలు, వాటి వల్ల అందిన అభివృద్ధి ఫలాలు, అసలు ఎవరికి ఎంత మొత్తం ఖర్చు చేశారో ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో సమాధానం చెప్పాలని మనోహర్ డిమాండ్ చేశారు.

సుమారుగా 89 మంది సలహాదారులు ఉన్నారని, ఇసిఎంకు తన ప్రభుత్వంలో సలహాదారులు ఎంత మంది ఉన్నారో, వారి పేర్లేమిటో సిఎంకు కూడ తెలియదన్నారు. అసలు ఈ సలహాదారుల వివరాలను ప్రభుత్వం అత్యంత రహస్యంగా ఎందుకు ఉంచుతుందో కూడ బయటపెట్టాలని ఆయన కోరారు. గురువారం ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో మనోహర్ మీడియాతో మాట్లాడారు. ఇబ్బడి ముబ్బడిగా, ఏ అర్హత లేకున్నా, వైకాపా ప్రభుత్వం నియమించిన సలహాదారుల విషయంలో ప్రభుత్వం మొదట్లోనే కేసును ఎదుర్కొందని అన్నారు. సలహాదారుల సంఖ్య చూసి జిల్లా కలెక్టర్లకు కూడా సలహదారులను నియమిస్తారేమో అని గౌరవ హైకోర్టు ఆశ్చర్యపో >>2



### సీతానగరం శిరోముండనం కేసులో క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం పిఎస్ పరిధిలోని శిరోముండనం కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఉన్నత న్యాయస్థానం తీర్పును గురువారం వెలువరించింది. గతంలో విచారణపై ఇచ్చినస్టేను ఎత్తివేసింది. ఇసుక రవాణాను అడ్డుకున్నాడంటూ ప్రసాద్ అనే వ్యక్తికి ప్రత్యర్థులు శిరోముండనం చేసారు. నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసారు. దీనిపై నిందితులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు. ఆరోపణ నిరాధరమైనందున కేసునుకొట్టివేయాలని కోరారు. కేసు విచారణను చేపట్టిన ఉన్నత న్యాయస్థానం శిరోముండనం ఫిర్యాదును తీవ్రంగానే పరిగణించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కేసును కొట్టివేయడం సాధ్యం కాదని తెల్చిచెప్పింది, విచారణ జరుగవలసివుందని స్పష్టం చేసింది. నిందితులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది. గతంలో విచారణపై ఇచ్చిన స్టేను ఎత్తివేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.



గురువారం న్యూఢిల్లీలో బడ్జెట్ ప్రతులను పార్లమెంటుకు తరలిస్తున్న సిబ్బంది




గురువారం వర్షంలోనే పార్లమెంటుకు చేరుకున్న నిర్మలాసీతారామన్‌కు గొడుగు పడుతున్న సిబ్బంది




వర్షంలోనే పార్లమెంటు వద్ద పహారా కాస్తున్న భద్రతాదళాలు

# సంక్షేమ వికాస పద్దు

>> ఆర్థిక మంత్రి మూలధన వ్యయం మాత్రం 11.11 లక్షలకోట్లకు పెంచారు. గత బడ్జెట్‌లలో 7.5 లక్షలుమాత్రమే ఉన్న మూలధన వ్యయాన్ని ఈసారి 11.11 లక్షలకోట్లకు పెంచారు. అంటే స్థూల దేశీయోతనపత్తిలో 3.4శాతంగా కేటాయింపులు జరిపారు. మౌలికవనరుల వృద్ధి కారణంగా నిరుద్యోగం తగ్గుతుందన్న బలమైన విశ్వాసం ఆర్థిక మంత్రి వ్యక్తంచేసారు. అదేవిధంగా ఆర్థికలోటును 5.1శాతంగా ఉందని,. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లోటు 4.5శాతానికి తీసుకురావాలన్న ధృఢసంకల్పంతో పనిచేస్తున్నట్లుమంత్రి చెప్పారు. ప్రస్తుత సంవత్సరంలో ఆర్థికలోటు స్థూల దేశీయోత్పత్తిలో 5.8శాతంగా ఉంది. ఆర్థికరంగంలో తెచ్చిన సంస్కరణలు వృద్ధికారకం అవుతాయని మంత్రి తన బడ్జెట్‌ప్రసంగంలో పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లపాటు అనుకోనివిధంగా అభివృద్ధి సాధ్యం అవుతుందని, భారత్‌కు ఇవి సువర్ణ క్షణాలని పేర్కొన్న మంత్రి భావితరం సంస్కరణలన్నింటినీ రాష్ట్రప్రభుత్వాలను సంప్రదించి చేస్తామన్నారు. భారత్ వాస్తవ జీడీపీ వృద్ధిపరంగాచూస్తే 2024-25లో ఏడుశాతానికి చేరుతుందని 2030నాటికి భారత్ ఏడుశాతం వృద్ధిని అధిగమిస్తుందని, ఆర్థికవ్యవస్థ ఐదులక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారగలదని ఆమె ధీమా వ్యక్తంచేసారు. ఇక కార్పొరేట్‌రంగానికి ప్రస్తుతం ఉన్న 30శాతం పన్ను చెల్లింపులను 22శాతానికి తగ్గించారు. అలాగే కొత్తగా ఏర్పాటుచేసిన పరిశ్రమలకు 15శాతం వరకూ పన్నురాయితీలను కూడాప్రకటించారు. ప్రంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని తెలిపారు. పరోక్షపన్నులపరంగా జిఎస్టీ రాబడులు డిసెంబరునెలలోనే 1.65 లక్షలకోట్లకు పెరిగాయని, వరుసగా ఏడునెలలు 1.6 లక్షలకోట్లు దాటాయన్నారు. మొత్తం రుణాలు కాకుండా రాబడులు 2024-25 సంవత్సరంలో 47.66 లక్షలకోట్లుగా ఉంటాయని,వ్యయాలు 30.70 లక్షలకోట్లుగా ఉండవచ్చని అంచనావేసారు. పన్నురాబడులే ఈ మొత్తం 26.02 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2025-26 సంవత్సరానికి ఆర్థికలోటు 4.5శాతంగా అంచనావేసారు. ప్రస్తుతం 5.1శాతంగా ఉంది. ఇక మార్కెట్లనుంచి సెక్యూరిటీలద్వారా ఈ సంవత్సరంలో 14.13 లక్షలకోట్లు, 11.75 లక్షలకోట్లు రాగలవని అంచనావేసారు. సవరించిన అంచనాల్లో రాబడులు 27.56 లక్షలకోట్లు అయితే వీటిలోపన్ను రాబడులే 23.24 లక్షలకోట్లుగా ఉన్నాయి. మొత్తం వ్యయాలపరంగా 44.90 లక్షలకోట్లుగా ఉన్నాయి. రెవెన్యూ రాబడులు 30.03 లక్షలకోట్లుగా ఉన్నాయి. బడ్జెట్ అంచనాలకంటే ఎక్కువగా ఉన్నాయి. 2047 నాటికి భారత్‌ను వికసిత్‌భారత్ అంటే అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దే కృషిలో భాగంగానే కేటాయింపులు, వ్యయాలమధ్య సమతుల్యతను పాటిస్తున్నట్లు చెప్పారు. అన్నింటికంటే ఏడుదశాబ్దాలనుంచి పన్నురిజిస్టర్లలో బకాయిలుగా ఉన్నవాటిని రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. ఇలాంటి వివాదాస్పద పన్ను డిమాండ్లవల్ల నిజాయితీగా పన్నులుచెల్లించేవారు ఆందోళన చెందుతున్నందున బకాయిలు 2009-10 నాటికి 25 వేల వరకూ ఉన్న బకాయిలు, 2010-11 నుంచి 2014-15వరకూ ఉన్న వాటికి 10 వేల రూపాయలు బకాయిలు రద్దవుతాయి. వీటివల్ల కోటిమందికిపైగా పన్ను చెల్లింపుదారులకు లబ్ధిచేకూరుతుంది.

భారత్‌లోని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులప్రవాహం 2014-23 వరకూ 596 బిలియన్ డాలర్లు వచ్చాయన్నారు. 2005-14 వరకూ వచ్చిన పెట్టుబడులతోపోలిస్తే రెండురెట్లు పెరిగాయన్నారు. నిరుపేదలు, మహిళలు, యువశక్తి, అన్నదాతలను దృష్టిలోపెట్టుకుని బడ్జెట్ రూపకల్పనచేసినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. యువత స్వయం ఉపాధికోసం లక్షకోట్లను కేటాయించామని, 50 ఏళ్లపాటు వడ్డీరహిత రుణాన్ని యువతకు అందించేలక్ష్యంగాపెట్టుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రాలకు అయ్యే మూలధన వ్యయం కొనసాగుతుందని, మొత్తం ఈ ఏడాది కూడా కేటాయింపులు జరుగుతాయని, 1.3 లక్షలకోట్లవరకూ కేటాయింపులు జరిపినట్లు తెలిపారు.కాగా బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులు కూడాపెరిగాయి. కేంద్ర తాత్కాలిక బడ్జెట్‌లో తాజాగా రక్షణరంగానికి సింహభాగం కేటాయింపులు జరిపారు. ఈరంగానికి 6.2 లక్షలకోట్లు కేటాయింపులుజరిపారు. సరిహద్దుల్లోభద్రత, ఆయుధ సంపత్తిని పెంచుకుని దేశభద్రతను దృష్టిలో ఉంచుకుని కేటాయింపులు పెంచారు.మౌలికవనరులరంగపరంగా పరితల రవాణాకు 2.78 లక్షలకోట్లు, రైల్వేలకు 2.55 లక్షలకోట్లు, వినియోగదారుల వ్యవహారాలు ఆహారం ప్రజాపంపిణీలకు 2.13 లక్షలకోట్లు, హోంశాఖకు 2.03 లక్షలకోట్లు, గ్రామీణాభివృద్ధికి 1.77 లక్షలకోట్లు, రసాయనాలు ఎరువులు 1.68 లక్షలకోట్లు,కమూనయనికేషన్లకు 1.37 లక్షలకోట్లు, వ్యవసాయం రైతు సంక్షేమానికి 1.27 లక్షలకోట్లుచొప్పున కేటాయింపులు జరిపారు.



# వికసిత్ భారత్‌కు స్ఫూర్తి!

>> 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా భారత్ అవతరించేందుకు ఈ బడ్జెట్ ఒక గ్యారంటీ అని ప్రధానిమోడీ అన్నారు. అభివృద్ధి ఆధారిత బడ్జెట్ అని గ్రామీణమధనయతరగతి ప్రజల ఆకాంక్షలకు ఈ బడ్జెటటన అద్దం పట్టిందన్నారు. ఈ బడ్జెట్‌లోరైతులు మేలుకోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆదాయపు పన్ను రిమిషన్ స్కీమ్‌తో మధ్యతరగతికి చెందిన కోటిమందికి భారీ ఊరట లభిస్తుందని చెప్పారు. అన్ని రకాలుగా మౌలిక వనరులను, సదుపాయాలను రికార్డుసమయంలోనే కల్పిస్తున్నట్లు తెలిపారు.

భారత అభివృద్ధిలో అన్ని ప్రాంతాలు భాగస్వామనయం అవుతున్నాయని, వన్‌నేషన్ వన్ మార్కెట్‌వల్లద్రవ్యోల్బణం అదుపులోకి వచినచందని, ఉన్నత విద్యాభివృద్ధిలో మహిళల సంఖ్య పెరిగిందని, 25కోట్లమందిని పేదరికంనుంచి విముక్తికల్పించినట్లు ప్రధాని అన్నారు. ఈ బడ్జెట్ యువభారత ఆకాంక్షలకు ప్రతిబింబం అని సాంకేతిక రంగంలో పరిశోధన, సృజనాత్మకతకోసం లక్షకోట్లనిధిని ఏర్పాటుచేసామని, అలాగే బడ్జెట్‌లో చెప్పిన మూలధన వ్యయంతోమౌలిక సదుపాయాలకల్పనతోపాటుయువకు ఉద్యోగ సృష్టికూడా జరుగుతుందని మోడీ అన్నారు. పీఎం ఆవాస్‌యోజనకింద ఐదేళ్లలో రెండుకోట్ల ఇళ్లనిర్మాణం జరుగుతుందని, మహిళలను లక్షాదికారుల్నిచేసేపథకం మూడు కోట్లమందికి విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఆయుష్మాన్‌భారత్‌పరిధిలోకి ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలను చేరుస్తున్నట్లు తెలిపారు. సామాన్యపౌరులపై భారం పడకుండా జీవనశైలిని మరింత సులభతరంచేయడం ఈ బడ్జెట్‌ముఖ్య ఉద్దేశ్యమని ప్రధాని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో భారీగా తహసీల్దార్ల బదలీ

## జోనులు వారిగా సుమారు 600ల మంది బదలీ

**విజయవాడ,ఫిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సార్వత్రికఎన్నికల పూర్వనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 600లమంది తహసీల్దార్‌లను బదిలీ చేస్తున్నారు.వీరి బదిలీని ధృవీకరిస్తూ భూపరిపాలన ప్రధాన కమీషనర్ ఉత్తర్వులు జారీ చేసారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఈ బదిలీలను చేపట్టారు. ఈ బదలీలు జోనులు వారిగా జరుగుతున్నాయి.జోన్-1లో 137మంది, జోన్-2లో 170మంది, జోన్-3లో 154 మంది.జోన్-4లో 249 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తున్నారు.మూడేళ్లలకు మించి ఒక ప్రాంతంలో ఉన్న తహసీల్దార్లుతో పాటు,ఇతర నిబంధనలను అనుసరించి పలువురు తహసీల్దార్లును బదిలీ చేసారు.

# ఖర్చు రూ. 680 కోట్లు

>> యిందని మనోహర్ గుర్తుచేశారు.. సలహాదారులు కూడ ప్రజాసేవకు నియమితులైనవారే అని, అంతా తగిన అర్హతలు ఉన్నవారినే నియమించామని కూడ ప్రభుత్వం తెలియజేసిందన్నారు. ప్రభుత్వం ఆయా శాఖల వారీగా ఏ నిర్ణయం తీసుకున్నా , సలహాదారులను అడిగే తీసుకుంటున్నామని తెలిపిందని, ప్రభుత్వం వారివివరాలను మాత్రం బయటపెట్టటం లేదన్నారు.

సలహాదారులు సైతం సిఎంను, ప్రభుత్వ అధికారులను కలవలేని దౌర్భాగ్య పరిస్థితి ఉందన్నారు. దీంతోనే వైకాపా నియమించిన సలహదారుల్లో కొందరు రాజీడపలేని వ్యక్తులు ఉన్నారని, వారు రాజీనామా చేసి వెళ్లిపోయారని తెలిపారు. సుభాష్‌గార్గ్, రామచంద్రమూర్తి, జుల్ఫీ వంటివారు ఈ ప్రభుత్వం తమ సలహాలు ఎవరూ వినేవారే లేరని తెలుసుకుని వెళ్లిపోయారని అన్నారు. అయితే వైకాపా ప్రభుత్వంలో 'తమ' అనుకున్న వారి కోసం వేతనాలు, వారి ఖర్చులు, ఇతర సిబ్బంది ఖర్చుల కోసం రూ.680 కోట్లు వెచ్చించారని అన్నారు. వీరి ఇచ్చిన సలహాలు ఏంటి? దానివల్ల తీసుకున్న పాలసీలు ఏంటో? ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

అసలు ఇప్పటికీ ఎంత మంది సలహాదారులున్నారు? వారికి నెలవారీ అవుతున్న ఖర్చులు, వారిచ్చిన సలహాలు, సూచనలపై ప్రజలకు ప్రభుత్వం శాసన సభ వేదికగా సమాధానం చెప్పాలన్నారు. 89 మంది సలహాదారుల్లో సిఎంకు ఎంత మంది తెలుసోకూడా చెప్పాలన్నారు. హైకోర్టు కూడ ఇది అనవసర ఖర్చు, అనవసర హంగామా అని ప్రభుత్వ తీరుని తప్పుపట్టిందని మనోహర్ గుర్తుచేశారు. సమాంతర పాలన తీసుకొచ్చేందుకు రూ.680 కోట్లు దానికి వెచ్చించటం అంటే మాటలు కాదన్నారు.

# ఎన్ఎస్‌పి అప్పగింత

>>తుది నిర్ణయం త్రిసభ్యకమిటీదే ఉండబోతుంది. తెలంగాణ ఇఎన్‌సి మురళిధర్‌రావు సమావేశం అనంతరం మాట్లాడుతూ కృష్ణా నది జలాలలో 50శాతం వాటాను తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ ఇప్పటికీ చేస్తున్నామని ప్రకటించారు. సమావేశంలో నీటి వాటాలపై నిర్ణయాలు జరగలేదని ఏమైనా ఇబ్బందులు వుంటే చర్చిండానికి ఢిల్లీవేదిక ఉందని ఆయన పేర్కొన్నారు. నీటి ఔట్‌లెట్‌లు అప్పగించడానికి రెండు రాష్ట్రాలు ఆమోదించాయి.జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్వహణపై చర్చ జరగలేదు.నీటి విడుదల బాధ్యతనుకూడా త్రిసభ్యకమిటికి అప్పగించామని ఆయన వెల్లడించారు. తెలంగాణ డిమాండ్లపై కేంద్రానికి లేఖను కూడా రాశామని ఆయన గుర్తుచేశారు. ఇప్పటి వరకు తెలంగాణ ఎన్ఎస్‌పి ప్రాజెక్టుపై అజమాయిషీ ఉండేదని శ్రీశైలంపై ఆంధ్రప్రదేశ్ అజమాయిషీ ఉండేదని ఇక నుంచి కృష్ణానది యాజమాన్య బోర్డు పరిధిలో ఈ రెండు జలాశయాలు ఉండబోతున్నాయి. కృష్ణాబోర్డు ఆధ్వర్యంలో ప్రాజెక్టు భద్రత కూడా సిఆర్‌పిఎఫ్ పహారాతో చేపట్టనున్నారు.కెఆర్‌ఎంబి పరిధిలో ఉన్న 15 ప్రాజెక్టులు కూడా బోర్డు పరిధిలోకి వెళ్తాయి. తెలంంగాణ పరిధిలో 9 ఔట్‌లెట్‌లు, ఏపి పరిధిలో ఆరు ఔట్‌లెట్‌లు ఉన్నాయి. బోర్డు పాలన అంశాలు సజావుగా సాగేందుకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 40:45శాతంలో సిబ్బందిని కూడా కేటాయించాల్సి వుంటుంది.

**ఎపికి మార్చిలో ఐదు టిఎంసిలు ఏప్రిల్‌లో ఐదు టిఎంసిలు నీటి విడుదల : ఎపి ఇఎన్‌సి నారాయణరెడ్డి**

ఆంధ్రప్రదేశ్‌కు మార్చిలో ఎడమ కాలువద్వారా రెండు టిఎంసిలు, కుడికాల్వ ద్వారా మూడు టిఎంసిలు నీటి విడుదలకు ఒప్పుకున్నారని ఎపి ఇఎన్‌సి నారాయణరెడ్డి తెలిపారు. ఏప్రిల్‌లో ఐదు టిఎంసిలు ముందుగానే ఏపికి కేటాయింపులు ఉన్నాయని దీనికి తెలంగాణ ఒప్పుకొందని ఆయన తెలిపారు. త్రిసభ్యకమిటి ప్రోటోకాల్ మేనేజ్‌మెంట్ చూసుకుంటుందని అది కూడా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన వివరించారు. కృష్ణాబోర్డు యాజమాన్యంకు అప్పగించడం మాకు ఏలాంటి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు. వరదతో వచ్చే కృష్ణా జలాలపై చివరి కింది రాష్ట్రంకు హక్కులు సహజంగానే ఉంటాయని 50శాతం నీటి వాటా తెలంగాణ అడుగనులేదు బోర్డు సమ్మతిచెప్పను లేదని ఆయన కొట్టిపారేశారు.

# ఇన్‌చార్జిల మార్పుపై ఇంకా కసరత్తు

>> ర్థులపైనా ఉత్కంఠ కొనసాగుతోంది. బాపట్లకు రావెల కిశోర్‌బాబును ప్రకటిస్తారని టాక్ నడుస్తోంది. గుంటూరు అభ్యర్థిగా పరిశీలనలో ఉమ్మారెడ్డి వెంకటరమణ పేరు పరిశీలనలో ఉంది అంటున్నారు. ఆరో జాబితాలో ఎలాంటి సంచలనాలు ఉండబోతున్నాయ్? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కాకినాడ (ఎంపీ) - చలమలశెట్టి సునీల్, మచిలీపట్నం (ఎంపీ) - సింహాద్రి రమేష్‌బాబు, తిరుపతి(ఎంపీ)- మద్దెల గురుమూర్తి, అవనిగడ్డ - సింహాద్రి చంద్రశేఖర్‌రావు, సత్యవేడు(ఎస్సీ) - నూకతోటి రాజేష్, అరుకు వేలి (ఎస్టీ) - రేగం మత్స్య లింగం, నర్సారావుపేట (ఎంపీ) - పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ అయిదవ జాబితాలో ఇన్‌చార్జిలుండగా.ఆరవ జాబితాలో మరో11మంది ఇన్‌చార్జిలను చేర్చి వచ్చే సోమవారం విడుదల చేసారు.ఈ నెల 3వ తేదిన సిద్ధం దెందులూరు సభ జరుగుతున్న నేపథ్యంలో మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ హైదారాబాద్ వెళ్ళిపోయారు.ఆయన వ్యక్తిగత పనుల కారణంగా ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నట్లు చెబుతుండటంతో,అక్కడ ఎంపీ కేశినేని నాని నేరుగా ఏర్పాట్లు చూస్తున్నారు.అనుకున్నట్లు వసంత టీడీపీలో చేరితే ఇక్కడ రంగంలోకి సీఎం వ్యక్తిగత వ్యవహారాల ఇన్‌చార్జ్ తలశిలరఘురామ్‌ను తీసుకుని వచ్చే అవకాశం ఉంది.ఆశించినట్లు జోగికి మైలవరం సీటు దక్కకపోవచ్చు.

# రూ. 7 లక్షలు

>> పన్నులు చెల్లించాల్సి వచ్చేంది. ఇపుడు 2023-24 సంవత్సరంలోను, 2024-25 సంవత్సరంలో కొత్తపన్ను విధానంఎంచుకునే వారికి న్ను మినహాయింపు 2.5 లక్షలనుంచి మూడు లక్షలకు పెంచారు. ఇది పాత బడ్జెట్‌లో పొందుపరిచినదే. సెక్షన్ 87(ఎ)ప్రకారం ఏడు లక్షలవరకూ ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అధిక ఆదాయం కలిగిన వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలకు సర్‌ఛార్జిని తగ్గించారు. రూ.ఐదు కోట్లకు మించి ఆదాయం ఉన్నవారికి 37శాతం సర్‌ఛార్జి వస్తిస్తుండగా 25శాతానికి తగ్గించారు. పన్నుచెల్లింపుదారులు కొత్తపన్ను, లేదా పాతపన్ను విదానంలో ఏదో ఒకదానిని మాత్రమే ఎంచుకునే వీలుంది. పన్ను రిటర్నులు దాఖలుచేసే సమయంలో వెబ్‌సైట్‌లో కొత్తపన్నువిధానమే డిఫాల్ట్‌గా వస్తుంది. పాతపన్నుల విధానంలో 50వేలవరకూ ప్రామాణికతగ్గింపును అనుమతించారు. ఇపుడు కొత్త పన్ను విధానంఎంచుకున్న వారికి కూడా ఇదే పన్ను మినహాయింపు వర్తిస్తుంది. ప్రతిపాదిత కొత్తపన్న విధానంలో మూడు లక్షలవరకూ పన్నుల్లేవు. మూడునుంచి ఆరులక్షలవరక ఐదు, 6 నుంచి 9 లక్షలవరకూ పదిశాతం, 9నుంచి 12 లక్షలు 15, 12 నుంచి 15 లక్షలవరకూ 20శాతం ఆపై ఆదాయం ఉన్నవారికి 30శాతంగా నిర్ణయించినట్లు బడ్జెట్ వివరాలు పేర్కొంటున్నాయి. అయితే ఆదాయపు పన్ను కొత్త పద్ధతిలో ఉన్నవారికి మాత్రమే ఏడు లక్షలవరకూ ఎటువంటి పన్ను ఉండదని స్పష్టంచేసారు. ప్రస్తుతం దేశంలోని ప్రజల సగటు వాస్తవిక ఆదాయం 50శాతం పెరిగిందని అన్నారు.పన్నువివాదాల్లో చిక్కుకుని సుదీర్ఘకాలంగా ఉన్న స్వల్పమొత్తాల బకాయిలను రద్దుచేస్తున్నారు. 2009-10 మధ్య రూ.25 వేలవరకూ ఉన్న డిమాండ్‌నోటీసులు విత్‌డ్రా చేసారు. 2010-11 నుంచి 2014 వరకూ 15 ఆర్థికసంవత్సరాలమధ్య రూ.10వేలవరకూ ఉన్న డిమాండ్‌నోటీసులను రద్దుచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 02-02-2024, శుక్రవారం.
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం.
పుష్య మాసం, ఉత్తరాయణం.
హేమంత ఋతువు, బహుళపక్షం
సప్తమి సా. 4.03, స్వాతి తె. 5.56
వ.ఉ. 9.54-11.39,దు.ఉ. 9.04-9.49
2) మ. 12.52-1.37, (శ్రావణ కార్తె)
శుభసమయం ఉ. 6.00-7.00
రాహుకాలం-ఉ. 10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యులను కలుసుకుంటారు. రుణాలు చేస్తారు.

**వృషభం :** మీరు అనుకున్న ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**మిథునం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు

**కర్కాటకం :** మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు. నూతన అవకాశాలు లభిస్తాయి.

**సింహం :** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఋణాలు వసూలు అవుతాయి.

**కన్య :** ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు.

**తుల :** పెద్దల సలహాలు తీసుకుంటారు. ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం :** వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**ధనుస్సు :** కుటుంబ సమస్యలు ఏవైనా అధిగమిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మకరం :** వాహనయోగం పొందుతారు. నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తారు. దైవదర్శనం.

**కుంభం :** బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**మీనం :** తీర్థయాత్రలు,ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వస్తులాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

# ప్రమాదవశాత్తు బావిలో పడ్డ కారు - ఇద్దరు ఢిల్లీ వ్యాపారులు మృతి



పులివెందుల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం ఇప్పట్ల గ్రామం సమీపంలోని లీలావతి వృద్ధాశ్రమంలో బుధవారం రాత్రి అదుపుతప్పి కారు బావిలో పడిన సంఘటనలో అరటి వ్యాపారులైన ఢిల్లీకి చెందిన సునీల్‌కుమార్ ఖిల్వాని (54), మహారాష్ట్రకు చెందిన డ్రైవరు ప్రకాష్ బురా ఠాకూర్(60)లు మృతిచెందారు. ఢిల్లీ గుర్గావ్‌కు చెందిన సునీల్‌కుమార్ ఖిల్వాని అరటి వ్యాపార నిమిత్తం పులివెందుల పట్టణానికి నెలన్నర క్రితం వచ్చి రూము అద్దెకు తీసుకుని పట్టణ పరిసర ప్రాంతాలలో అరటితోటల వద్ద, రైతుల వద్ద అరటి కాయలు కొనుగోలు చేసి ఢిల్లీ, హర్యానా, తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నారు. బుధవారం అనంతపురం జిల్లా నార్పల గడ్డవాగెపల్లె వద్ద అరటికాయలు లోడ్‌చేసి పంపించి డ్రైవరు ప్రకాష్ బురా ఠాకూర్‌తో కలిసి పులివెందులకు తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గమధ్యలో రాత్రి 9.00గంటల సమయంలో రూములో ఉన్న సహచరులకు ఫోన్ చేసి మేము పులివెందులకు చేరువలో ఉన్నాము.. నాకు వసతి చేయండి అని సమాచారం అందించారు. సునీల్‌కుమార్ ఖిల్వాని ఎంత సమయం అవుతున్నా రూమ్‌కు రాకపోవడంతో అనుమానం వచ్చిన సహచరులు గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యల అనంతరం ఇప్పట్ల సమీపంలోని లీలావతి వృద్ధాశ్రమం సమీపాన బావికి ఏర్పాటు చేసిన ప్రొటెక్షన్ వాల్ పగిలి ఉండడాన్ని గమనించారు. అక్కడ ఏదో ఢీకొట్టినట్లు ఉందని గమనించి పరిశీలించగా కారుకు సంబంధించి ఒక వస్తువు అక్కడే ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు పరిశీలించి గురువారం తెల్లవారుజామున కారు బావిలో పడినట్లు గుర్తించారు. అనంతరం క్రెయిన్ సాయంతో గజ ఈతగాళ్లను బావిలోకి దింపి కారును పైకి లాగి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు

## - భక్తి పారవశ్యంలో భక్తులు



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురుదక్షిణా మూర్తికి షోడశాభిషేకాలు,పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు,పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసి పోయారు. ఇక్కడ అనాథలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కదుమగడ వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కదుమగడవ నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితీ. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడశాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మ వార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:** ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితీ. ఇక్కడ గురు సంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.

# వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్‌లో ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకున్న రాష్ట్రం

విజయవాడ ఫిబ్రవరి ప్రభాతవార్త ప్రతినిధి : ఒక జిల్లా ఒక ఉత్పత్తి(వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్ - ఓడీఓపీ)లో ఆరు ప్రతిష్టాత్మక అవార్డులను ఆంధ్రప్రదేశ్ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో అధికారులను సీఎం జగన్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్ - ఓడీఓపీలో ఒక్క ఏపీకే 6 అవార్డులు రావడం గమనార్హం. ఉప్పాడ జామ్దాని చీరలు, అరకు కాఫీకి బంగారు పతకాలు రాగా పొందూరు కాటన్, కొండపల్లి బొమ్మలు గద్వాల్ చీరలకు కాంస్య పతకాలు లభించాయి. మదనపల్లి పట్టు, మంగళగిరి చేనేత చీరలకు ప్రత్యేక జ్యూరీ అవార్డులు లభించాయి. సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో దేశంలోని ప్రతి జిల్లా నుంచి ఒక ఉత్పత్తిని ఎంపిక చేసి, బ్రాండింగ్, విస్తృత ప్రచారం కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం - వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్ జరిగిన ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అధికారులు అవార్డులు అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రిని కలిసిన పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఇతర ఉన్నతాధికారులు కలిశారు. వారిని సీఎం జగన్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వంవన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్ (ఓడీఓపీ) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఇది ప్రత్యేకించి చేతివృత్తుల వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. దీని ద్వారా వివిధ కళాకారులను బలోపేతం చేసింది. అలాగే ఈ కార్యక్రమం కళాకారుల జీవనోపాధిని కూడా కాపాడింది. అంతేకాదు, ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించింది. అరకు కాఫీ, సవర ఆదివాసీ పెయింటింగ్ చిత్తూరు బెరకోట, దుర్గి రాతి శిల్పాలు వంటి స్థానిక ఉత్పత్తులను అభివృద్ధి చేయడం, ప్రోత్సహించడం ద్వారా ఇది విజయవంతమైంది. రాష్ట్ర అంతర్గత వనరులను గుర్తించి ఉపయోగించుకునే ప్రక్రియ ద్వారా ఒకే జిల్లా ఒకే ప్రోడక్ట్ (ఓడీఓపీ) దొరవ ఆట్టడుగు వర్గాలకు ఆర్థిక విలువను అందించింది.

## రైల్వేలో ఉద్యోగ విరమణ చేసిన వారికి బకాయిలు చెల్లింపు

గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జనవరి మాసంలో ఉద్యోగ విరమణ గావించిన వారికి డిఆర్‌ఎం వినీత్ సింగ్ బకాయిలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గురువారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బకాయిల చెల్లింపుల కార్యక్రమంలో డివిజన్ పరిధిలో జనవరిలో 14 మ ంది రైల్వే సిబ్బంది పదవీ విరమణ చేశారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నెం.21/2023-24, తేదీ నెం.940 నుండి 950. తేదీ: 29.01.2024
[illegible]
DIPR.No. 12739/CL/Advt/1/1/2022-23 తేదీ: 01.02.2024




రంపచోడవరంలో ఐటిడిఏ పిఓకు విధుల్లోకి చేరుతున్నట్లు పత్రాలను ఇస్తున్న వెలుగు ఉద్యోగులు

# 5న తెలుగుభాషా సేవారత్న పురస్కారాలు నాగార్జున వర్శిటీలో ప్రదానం

విజయవాడ ఫిబ్రవరి1 ప్రభాతవార్త ప్రతినిధి : వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి ఆశయాలకు అనుగుణంగా పాటి కేయులకు తెలుగుభాషా రత్న,సాఫల్య, తెలుగు భాషా సేవారత్న పురస్కారాలను అందిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘ అధ్యక్షులు పి విజయ్ బాబు తెలిపారు.తెలుగు భాష జౌనత్య,ప్రాశస్త్యాలను గౌరవిస్తూ,విశిష్ట ప్రచారం చేస్తున్న పాత్రికేయులకు ఈ పురస్కారాలను అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు సంఘం, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం సౌజన్యంతో అధికారభాషా సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. గతంలో టీవీ యాంకర్లకు గత ప్రతిభా పురస్కారాలు అందించామని, అదేవిధంగా తెలుగు భాష మీద మంచి పట్టు ఉన్న మీడియా రంగ రచయితలకు పురస్కారాలు ప్రదానం చేయాలనే వినూత్న ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సౌజన్యంతో ఫిబ్రవరి 5న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆవరణలోని డైక్ మెన్ హాల్‌లో తెలుగు భాష సేవారత్న పురస్కారాలు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు పాత్రికేయరంగంలో తెలుగు భాష సేవారత్న పురస్కారాల్లో భాగంగా 20 మందిని, తెలుగు భాషారత్న జీవన సాఫల్య పురస్కారాలతో సత్కరించనున్నామని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘ అధ్యక్షులు పి విజయ్ బాబు వివరించారు.

# సమ్మె విరమించిన వెలుగు ఉద్యోగులు

రంపచోడవరం రాజమొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఏ ఎదురుగా సమస్యలను పరిష్కరించాలంటూ నిరవధ దీక్షలు చేపట్టిన వెలుగు (సెర్ప్) ఉద్యోగులుగురువారం నుండి సమ్మెను విరమించి విధుల్లోకి చేరుతున్నట్లు రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్‌గనోరేకు వినతిపత్రం ఇచ్చారు. శుక్రవారం నుండి విధులకు యదావిధిగా హాజరవుతారని ఏపిడి శ్రీనివాసరావును ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా తెలిపారు. రంపచోడవరం, చింతూరు ఐటిడిఏల పరిధిలోగల 70 మంది సిసి, ఏపియంలు, కార్యాలయసిబ్బంది కలిపి 92 మంది సమ్మెలో ఆరు రోజులు పాటు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కారుణ్య నియామకాలు అమలు చేయాలని, పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని దీక్షలను చేసారు. రాష్ట్రస్థాయి కమిటీతో మంత్రులు జరిపిన చర్చలు నేపథ్యంలో సమ్మె నుండి ప్రస్తుతం వైదొలగడం జరిగింది, 92 మంది ఉద్యోగులు విధుల్లోకి చేరారని ఏపిడి అన్నారు.

# రైల్వే ధర్మవరం గేటు వంతెన ఎత్తు పెంచండి

## - డిఆర్ఎం వినీత్ సింగ్‌కు వినతి

గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త గుంతకల్లు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రంలోని ధర్మవరం రైల్వే క్రాసింగ్ గేట్ స్థానంలో కొత్తగా నిర్మిస్తున్న రోడ్ అండర్ బ్రిడ్జి ఎత్తును పెంచాలని కోరుతూ సిపిఐ రాష్ట్రకార్యదర్శి సభ్యులు దేవరగుడి జగదీష్ డిఆర్ఎం వినతిపత్రం సమర్పించారు. గుంతకల్లు పట్టణంలో ప్రస్తుతం ఉన్న ధర్మవరం గేటు వద్ద నిత్యం పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్ఓబి లేదా ఆర్‌యుబిలను నిర్మించాలని గత కొన్నేళ్లుగా ప్రజలు కోరుతున్నారు. ఇందుకు స్పందించిన రైల్వే, మున్సిపాలిటీలు ఆర్‌యుబి నిర్మాణానికి ఈ నెల 09న టెండర్లు పిలిచారు. కొత్తగా నిర్మించనున్న ఆర్‌యుబి ఎత్తును 3.6 మీటర్లతో మాత్రమే ఉండటంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కోవలసి వస్తోందని, కావున దీని వెడల్పు 10 మీటర్లు ఎత్తును 5.5 మీటర్ల ఎత్తు తో నిర్మించాలని వినతిలో కోరారు. డిఆర్ ఎం వినీత్ సింగ్ ను వివరించారు.

# వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యేలకు మళ్లీ నోటీసులు పంపిన శాసనసభ కార్యాలయం

విజయవాడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంఎల్‌ఏలకు మళ్లీ నోటీసులు పంపిన శాసనసభ కార్యాలయం నోటీసులు పంపించి,ఈ నోటీసులపై ఫిబ్రవరి 5 లోపుగా లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఆదేశించారు.నలుగురు రెబల్ ఎంఎల్‌ఏలు ఫిబ్రవరి8న స్పీకర్ ముందు విచారణ హాజరు కావాలని నోటీసుల్లో స్పష్టం చేసారు.???రెబల్ ఎంఎల్ఏలు ఉండవల్లి శ్రీదేవి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రాంనారాయణరెడ్డి,మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి శాసనసభ అధికారులు బుధవారం జారీ చేసిన నోటీసుల్లో అంతకు ముందు విచారణలో మీరు పెన్‌డ్రైవ్‌లు,సీడీలు ఓపెన్ కాలేదని తెలిపారు.మీకు జారీ చేసిన నోటీసులతో పాటు మళ్ళీ పెన్‌డ్రైవ్‌లు,సీడీలు పంపుతున్నామని స్పీకర్ కార్యాలయంలో వివరించింది.ఈ నెల 29న రెబల్ ఎంఎల్ఏలను స్పీకర్ తమ్మినేని సీతారామ్ వారిని విచారించారు.తాజాగా వారిని ఫిబ్రవరి8న ఒకే సారి ?ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ విచారించనున్నారు.వీరిపై ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు ఫిర్యాదు చేసారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నారా లోకేష్ దంపతులు

శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్ర వరి01,ప్రభాతవార్త శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను గురు వారంనాడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణి,కుమారుడు నారా దేవాన్ష్ కుటుంబ సమేతం గా వారు ప్రత్యేక హెలికాప్టర్ లో హైదరాబాద్ నుంచి సుండిపెంట హెలీ ప్యాడ్‌కు చేరుకు న్నారు. హెలిప్యాడ్ వద్ద శ్రీశైల మాజీ ఎమ్మె ల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, తమ్ముడి జిల్లాల టిడిపి నేతలు భూమా బ్రహ్మానందరెడ్డి,భ్ స్వా తదితరులు పాల్గొన్నారు. ... [illegible] ... నంలో బయలు దేరారు. ముందుగా సాక్షి గణపతి దేవా లయంకు చేరు కొని దర్శిం చుకు న్నారు. అక్కడ నుండి శ్రీశైలంకు చేరుకున్నారు. శ్రీశైల దేవస్థానం భ్రమ రాంబా అతిథి గృహం వద్దకు చేరుకోగా ... [illegible] ... కుటుంబ సమేతంగా ఆల యం వద్దకు చేరు కు న్నారు.

# మెగా డిఎస్సీ కాదు.. దగా డిఎస్సీ

## -50,892 పోస్టులు ఖాళీలుంటే 6,100కు నోటిఫికేషన్ ఏమిటి?

### టిడిపి అధికార ప్రతినిధి దాసరి శ్యామచంద్ర శేషు



అమరావతి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం విడుదల చేసింది మెగా డిఎస్సీ నోటిఫికేషన్ కాదని, దగా డిఎస్సీ అని ఇది నిరుద్యోగులను వంచించటమే అని టిడిపి అధికారప్రతినిధి దాసరి శ్యామచంద్ర శేషు దుయ్యబట్టారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జగన్‌రెడ్డి నిరుద్యోగుల్ని మరోసారి వంచించటానికి సిద్ధమయ్యారన్నారు. గురువారం ఆయన టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం .. చెబితే జగన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం 6,100 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వటం నిరుద్యోగులను వంచించటం కాదా? అని ప్రశ్నించారు.. రాష్ట్రంలో 717 ఉపాధ్యాయ పోస్టులుమాత్రమే ఖాళీగా ఉన్నాయని ఒక సందర్భంలో మంత్రి బొత్స అబద్దం చెప్పటం , నిరుద్యోగుల ఆశల్ని ఆవిరి చేయటమే అని అన్నారు. ఏటా మెగా డిఎస్సీ, జాబ్ క్యాలెండర్, 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయో జగన్ నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్నారు. సిఎం నిర్వాకం వల్ల దేశవ్యాప్తంగా 11 శాతం నిరుద్యోగితా శాతం ఉంటే, ఏపిలో 24శాతం ఉందన్నారు.. యువతను వంచించి ప్రస్తుతం నిరుద్యోగాంధ్రప్రదేశ్, మద్యాంధ్రప్రదేశ్, గంజాయాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పించలేని జగన్‌రెడ్డి చేతగానితనంతో రాష్ట్ర వ్యాప్తంగా 1745 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోఉంటే గంజాయి, కల్తీ మద్యం తాగి సైకోలు అవుతామన్న భయంతోనే యువత ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలు వలసపోతుందని అన్నారు.


CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that an account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 13th February 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the Bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding (Rs.) as on 18-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

GUNTUR | 02 February 2024

వార్త

చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.

- వివేకానంద

# నిర్మలమ్మ పద్దుపై పెదవి విరుపు!

పార్లమెంటులోఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తాత్కాలిక బడ్జెట్ మాత్రమే కావడంతో పెద్దగా ఎవ్వరూ ఆశలు పెంచుకోలేదు. నాలుగునెలల కాలం తర్వాత మళ్లీ కొత్తప్రభుత్వం సమగ్ర బడ్జెట్‌కు రూపకల్పన జరిగే అవకాశం ఉండటంతో ఆదిశగానే అన్ని వర్గాలూ ఆలోచించాయి. 47.65 లక్షలకోట్లతోప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కొత్త తాయిలాలు ఎక్కడా కనిపించలేదు. అయితే కేటాయింపులు మాత్రం ఘనంగానే కనిపిస్తున్నాయి. అత్యవసరమైన కీలక శాఖలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా అంతరాయం లేకుండా మాత్రం చూసుకున్న ఆర్థిక మంత్రి ఈసారి బడ్జెట్‌లో పిఎం కిసాన్‌నిధిని పెంచుతారని అందరూ ఆశించారు అదేమీ కనిపించకపోవడం పట్ల రైతాంగం కొంత నిరాశకు లోనయింది. రైతు సంక్షేమానికి 1.27 లక్షలకోట్లు కేటాయించారు. రసాయనాలు ఎరువులకు 1.68 లక్షలకోట్లు కేటాయింపులు జరిగాయి. ఇక సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఆశించే ప్రజాపంపిణీ, ఆహారం విభాగానికి మాత్రం 2.13 లక్షలకోట్లు కేటాయింపులు జరిపారు. సహజంగానే ఎన్నికలకు ముందుప్రవేశపెట్టిన బడ్జెట్ కావడంతో తాత్కాలిక బడ్జెట్ అయినా ఎంతో కొంత కేటాయింపులు ఉంటాయని అందరూ ఆశించారు. పన్నుశ్లాబ్‌లను మాత్రం యధాతథంగానే కొనసాగించారు. ఏడు లక్షలవరకూ ఎలాంటి పన్నులుండవని వేతన జీవులకు ఊరటనిచ్చారు. అలాగే పన్ను శ్లాబుల పరంగా కార్పొరేట్ పన్నుల్లో 30శాతం వరకూ ఇప్పటివరకూ ప్రత్యక్ష పన్నుల్లో వసూళ్లు ఉండేవి. ఇపుడు ఆ 30 శాతాన్ని 22శాతానికి తగ్గిస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఇక ఎగుమతులు, దిగుమతులపై ఇచ్చే ప్రోత్సాహకాల పట్ల ప్రస్తావన రాలేదు. రవాణారంగానికి ఇచ్చే ప్రాధాన్యత కూడా కొంతపెరిగింది. ఎక్కువ మూలధన వ్యయం కేటాయింపులు పెంచడంవల్ల వనరులు పెరిగి అభివృద్ధికి ఊతం ఇస్తుంది. వీటితో పాటు నిరుద్యోగం కూడా కొంత మేర తగ్గుతుందని అంచనావేసిన కేంద్రం 11.11 లక్షల కోట్లను మూలధన వ్యయం కింద కేటాయించారు. మౌలికవనరుల వృద్ధి ఉంటేనే జాతీయ వనరుల అభివృద్ధిజరుగుతుందని భావిస్తున్న ప్రభుత్వం అందుకు సంబంధించి భారీ కేటాయింపులే చేసింది. అదేవిధంగా ఆర్థికలోటును 4.5శాతానికి తీసుకురావాలి. అప్పుడే నిధుల వినియో గంలో సమ తుల్యత పెరుగుతుంది. గత ఏడాది బడ్జెట్‌లో మూలధన వ్యయం 10 లక్షల కోట్లుగా ఉంది. అదే ఈ ఏడాది బడ్జెట్‌లో 11.11 లక్షల కోట్లకు పెంచింది. అలాగే రవాణా రంగం వృద్ధికోసం రైల్వేలకు సైతం సముచితప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది.మూడు కారిడార్లుగా వృద్ధిచేయ నున్నామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. సరకు రవాణాకు ఎలాంటి అంతరాయం లేకుండా వివిధ విభాగాలకు ప్రత్యేకకారిడార్లు ఏర్పాటు చేయడంద్వారా రవాణా రంగాన్ని మరింత వృద్ధిచేయ వచ్చున్న భావనతో మూడు కారిడార్లు పనిచేస్తాయని అంచనా. వీటిలో పారిశ్రామిక రంగం, ఓడరేవుల కనెక్టివిటి, హైట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లను ఏర్పాటు చేయాలనినిర్ణయించారు. అంతేకాకుండా 40 వేలవరకూ ప్రస్తుతం కొనసాగుతున్న సాధారణ బోగీలను వందే భారత్ స్థాయి బోగీలకు తీసుకు రావాలని నిర్ణయించి నట్లు కేంద్ర బడ్జెట్ స్పష్టంచేస్తోంది. అన్నింటి కంటే ఆరోగ్యరంగానికి సముచిత ప్రాధాన్యం లభించింది. కొత్తగా సర్వైకల్ క్యాన్సర్‌కు వ్యాక్సినేషన్ చేయడంతో పాటు మరిన్ని వైద్యకళాశాలలను కూడా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. అంతేకాకుండా సామాన్యునికిసైతం కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండాలని ప్రవేశపెట్టిన ఆయుష్మాన్‌భారత్‌కు 7500 కోట్లు కేటాయించడం పట్ల కొంత హర్షం వ్యక్తం అవుతోంది. 9-14 ఏళ్ల బాలికలే ఎక్కువగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడుతున్నారన్న సర్వేలకు అనుగుణంగా ఈసారి అదనపు నిధులు కేటాయించారు. పిల్లల్లో రోగనిరోధకశక్తిని పెంచేందుకు తెచ్చిన యువిన్ ప్లాట్‌ఫామ్‌ను దేశవ్యాప్తంగా చేయాలని నిర్ణయించింది. టెక్నాలజీతోపాటు కొత్త ఆవిష్కరణలు, పరిశోధనలకు లక్షకోట్ల నిధులు కేటాయింపులు జరిపారు. మిషన్ టెక్‌కింద ఈరంగం పరిశ్రమలకు 50 ఏళ్లపాటు వడ్డీలేని రుణాలను అందిస్తారు. గత ఏడాది రెండుకోట్ల ఇళ్ల నిర్మాణం చేసామని, ఈ ఏడాది కూడా పీఎం ఆవాస్ యోజన కింద రెండుకోట్ల ఇళ్ల నిర్మాణంజరుగుతుందని ప్రకటించారు. సామాన్య మధ్య తరగతి ప్రజలకోసమే ఈసారి హౌసింగ్ స్కీమ్ కేటాయింపులు పెరిగాయి. కొత్త గృహపథకం కూడా ప్రకటించారు. కోటి ఇళ్లకు రూఫ్ టాప్ సోలార్‌పవర్‌ను ప్రకటించడంతో పాటు కొత్తగా రెండుకోట్ల ఇళ్లనిర్మాణం చేపడతామని ప్రకటించారు. మూడు కోట్ల ఇళ్లనిర్మాణ లక్ష్యం ఉందని, కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌కూడా అందించాలని చెప్పిన నిర్మలమ్మ తన ప్రసంగంలో దిగువస్థాయి వర్గాలను సంతృప్తిపరచాలని ప్రయత్నించారు. పర్యాటక రంగానికిమాత్రం బడ్జెట్‌లో ప్రాధాన్యత పెరుగుతోంది. యుపిలోప్రారంభించిన అయోధ్య రామమందిరం నుంచి లక్షద్వీప్ ఇతరత్రా కీలక ప్రాంతాలను అభివృద్ధిచేయడంతోపాటు ఈశాన్య పర్యాటకరంగాన్ని వృద్ధిచేయాలన్న లక్ష్యం కనిపిస్తోంది. ఇక పెట్టుబడులప్రోత్సాహకాలకు సంబంధించి ప్రత్యేకప్రస్తావనలు లేకపోయినా గత ఏడాది బడ్జెట్‌లో ఉన్న కేటాయింపులు యధావిధిగానే కొనసాగుతాయన్న ఆశలతో కార్పొరేట్‌రంగం ఉంది.మొత్తంగాచూస్తే కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఎన్నిలకు ముందుప్రవేశపెట్టే తాత్కాలిక బడ్జెట్‌గానే ఉందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.

తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.



శామ్యూల్ జాన్సన్

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.



జాన్‌మిల్

## ప్రజావాక్కు



### దుష్ప్రభావాలకు దూరంగా..

స్మార్ట్‌ఫోన్ల ద్వారా పిల్లలు వయసుకు తగని విషయాలను తెలుసుకుంటున్నారు. పరిచయాలను పెంచుకుంటున్నారు.దీంతో చదువులు దెబ్బతింటున్నాయి. ఏకాగ్రత కోల్పోతున్న పిల్లలు ఒత్తిడి, గందరగోళానికి గురై తల్లిదండ్రులకు సమస్యగా మారుతున్నారు. ఫీజులు వసూలు, మార్కుల సాధనే తమ బాధ్యతగా పాఠశాలలు, కళాశాలలు వ్యవహరిస్తున్నాయి.మనోవైజ్ఞానిక నిపుణులతో ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలి. ఇంటా బయటా పాఠశాలల్లో నిరంతరం కనిపెడుతుండాలి.

-తూలుగు రమణారావు, అక్కారపల్లి

### నోటిఫికేషన్ విడుదల చేయాలి

గత ప్రభుత్వం జారీచేసిన 5089 టీచర్ పోస్టులకు ఖాళీగా ఉన్న మిగతా 15వేల పోస్టులు జత చేసి 20 వేల టీచర్ పోస్టులకు మెగా డీయస్సీ అనుబంధ నోటిఫికేషన్ జారీ చేసి షెడ్యూల్ ఇవ్వాలి. లక్షలాది మంది అభ్యర్థులు గత ఏడు సంవత్సరాలుగా టీచర్ పోస్టుల భర్తీ కోసం ఎదురు చూస్తున్నారు. కొత్త ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకొని లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చేలోపే డి.యస్సీ అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలి. ఇప్పటికే 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. అనుబంధ నోటిఫికేషన్ జారీ చేసిగతంలో అప్లయ్‌చేయని అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలి. ఒకవేళ ప్రభుత్వం టీచర్లబదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ చేపట్టాలి అనుకుంటే డీ.యస్సీ షెడ్యూల్ ఇచ్చి పరీక్షలకు నాలుగు లేదా ఐదునెలల సమయం ఇచ్చి ఆలోపు టీచర్ల బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### పెరుగుతున్న అసమానతలు

ఉజ్వల, ప్రధానమంత్రి అన్న యోజన, ప్రధాన మంత్రి జన్‌దన్ యోజన లాంటి పథకాలు ఫలించి భారత్ నేడు పేదరిక రేఖలో మెరుగుపడింది. కానీ భారతదేశంలో మూడుశాతం జనాభా చేతిలో 60 శాతం సంపద పోగుపడడం వల్ల పేదరిక అసమానతలు పెరిగిపోతున్నాయి. అందువల్లనే భారత్ ఇంకా అమృతకాలంలోను మధ్యస్థ స్థాయి ఆదాయ దేశంగా ఉన్నది. కాబట్టి సుస్థిర సమ్మిళిత ఆదాయ దేశంగా పరిణమించాలి అంటే ఆదాయం వికేంద్రీకృతం కావాలి..

-భారత అవినాష్, జనగామ

### పెరుగుతున్న అసమానతలు

ఉజ్వల, ప్రధానమంత్రి అన్న యోజన, ప్రధాన మంత్రి జన్‌ దన్ యోజన లాంటి పథకాలు ఫలించి భారత్ నేడు పేదరిక రేఖలో మెరుగుపడింది. కానీ భారతదేశంలో మూడుశాతం జనాభా చేతిలో 60 శాతం సంపద పోగుపడడం వల్ల పేదరిక అసమానతలు పెరిగిపోతున్నాయి. అందువల్లనే భారత్ ఇంకా అమృతకాలంలోను మధ్యస్థ స్థాయి ఆదాయ దేశంగా ఉన్నది. కాబట్టి సుస్థిర సమ్మిళిత ఆదాయ దేశంగా పరిణమించాలి అంటే ఆదాయం వికేంద్రీకృతం కావాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్రభుత్వ బడుల్లో ఐబి సిలబస్

ఎపిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం హర్షణీయం. ఈ మేరకు విద్యాశాఖ, ఐబి అధికారుల మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందం జరిగింది.ఈ ఒప్పందం ప్రకారం వచ్చే విద్యా సంవత్సరంలో ఐబి బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. 2025 జూన్ నుంచి ఒకటో తరగతిలో ఐబి సిలబస్ బోధన ప్రారంభమవుతుంది. ఏటా ఒక్కో తరగతికి సిలబస్ విస్తరిస్తారు. రాబోవు తరాలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఈ ఒప్పందం ఎంతగానో ఉపకరిస్తుంది. ఆటపాటల బోధనతో ప్రారంభమయ్యే ఐబి విధానంలో గణితం,సైన్స్, ఆర్ట్సులతోపాటు మాతృభాషలు, విదేశీ భాషలు నేర్చుకోవడానికి పిల్లలకు శిక్షణ ఇస్తారు. ఈ విధానం అమలయితే విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రీడర్స్ కమిటీ ఏర్పాటు చేయాలి

గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం. అవి నేడు విజ్ఞాన కేంద్రాలుగా విరజిల్లుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. గ్రంథాలయాల అభివృద్ధికి గాను మౌలిక వసతులకు గాను దినపత్రికలు, వారపత్రికలు మ్యాగ్జిన్ పోటీ పరీక్షలకు సంబంధించిన విలువైన పుస్తకాలను ప్రభుత్వం ద్వారా పొందడం కోసం గతంలో వలె రీడర్స్ కమిటీలను నియమించాలి. రాష్ట్రంలో ఉన్న జిల్లా గ్రంథాలయాల పాలక మండలిలను ఏర్పాటు చేయాలి. గ్రంథాలయాలు సమయపాలన పాటించే విధంగా పర్యవేక్షణ అవసరం.గ్రంథాలయాలకు విద్యార్థులు యువకులు వచ్చే విధంగా ప్రోత్సహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# పదవీ కాలం ముగిసినా.. పరిష్కారం లేదా?

*గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వాలు ఇలా స్థానిక సంస్థల పాలనను నిర్వీర్యం చేస్తున్నాయి. మళ్లీ ప్రత్యేక అధికారుల పాలనలోకి పోతున్నవేళ ఎన్నో ఆశలతో ఎన్నుకున్న ఈ ప్రభుత్వమైనా పెండింగ్ బిల్లులను ఇచ్చి సర్పంచులను, స్థానిక సంస్థలను కాపాడవలసిన బాధ్యత ఉందని గమనించండి. పదవీ కాలం ముగుస్తున్నవేళ మానవతా దృక్పథంలో ఈ నిధులను విడుదల చేయాలని రాజకీయ విశ్లేషకులు, బాధిత సర్పంచులు స్థానిక సంస్థల ప్రజలు భావిస్తున్నారు. ఇక పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత నూతన ప్రభుత్వం పైనే ఉంది. వాస్తవంగా ఆయా సంస్థల పదవీకాలంలోనే నిధులు మంజూరు చేసే విధానం అమలు చేసి, సరికొత్త చరిత్రకు ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి.*



మేకిరి దామోదరం

మన దేశంలో పరిపాలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు,స్థానిక సంస్థల ద్వారా కొనసాగుతుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు క్రమం తప్పకుండా ఎన్నికలు జరుగుతుంటాయి. కానీ దేశానికి పట్టుగొమ్మలైన పల్లెలు చిన్న, మధ్యరకమైన పట్టణాల్లో స్థానిక సంస్థల పాలన సజావుగా సాగితేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనా విధానాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగి అభివృద్ధికి మార్గం సుగమవుతుంది. కానీ అనేక కారణాలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, నిధుల విడుదల, అధికారాలు, స్థానిక సంస్థల హక్కుల రక్షణలో ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నాయి. స్థానిక సంస్థల స్వతంత్రతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయి. అంతేకాదు స్థానిక సంస్థల పదవీకాలం ముగిసినా ఎన్నికల నిర్వహణ అనేక కారణాలతో వాయిదాలు వేస్తూ, ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగడం చూస్తున్నాం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మారినప్పుడల్లా నిధుల విడుదలలో జాప్యం జరుగుతుంది. దీని మూలంగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, వ్యక్తిగత ప్రతిష్టకుపోయి అప్పులు తెచ్చి పనులు చేస్తే నిధులు రాకపోవడం జరుగుతుంది. రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానాలతో చాలా మంది పంచాయితీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.'పల్లెలో ఈ దేశానికి పట్టు కొమ్మలన్న' గాంధీజీ మాటలు గంగలో కలిసిపోతున్నాయి. ఇలా మన తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాలుగా స్థానిక సంస్థల పంచాయతీలకు సకాలంలో నిధులు ఇవ్వలేకపోయింది. మళ్లీ ప్రభుత్వం రావాలని అనేక హామీలను గుప్పించిన పంచాయతీ సర్పంచులచే పనులు చేయించి నిధులు రాకపోవడంతో 20మంది దాకా సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న వైనం చూసాం. మరోవైపు పంచాయతీల పదవీకాలం 2,ఫిబ్రవరి-2024తో ముగిసిపోవడంతో పనులు చేసిన బిల్లులు రాక నిధులు లేక సర్పంచ్‌ల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. కొత్త సర్కారు ఆదుకుంటుందని సర్పంచులు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారు. పంచాయతీల పదవీ కాలం దగ్గర పడ్డా ఇంకా పెండింగ్‌లోనే బిల్లులున్నాయి. 14 నెలలుగా అందని ఎస్‌ఎఫ్‌సి నిధుల కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ 20మంది దాకా సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రభుత్వాలు మారినందున పార్టీలకు అతీతంగా మా పదవీకాలం ముగిసిపోతున్నందున మేము చేసిన పనులకు బిల్లులు చెల్లించండని ఏ సర్పంచును తట్టినా మనోవేదనను వెళ్లబోస్తున్నారు. పేరుకే ఊరుకు సర్పంచనే పెద్దరికం,అప్పుల గురించి ఎవరికీచెప్పుకోలేని దౌర్భాగ్యం అన్నట్లుంది సర్పంచుల పరిస్థితి. పెండింగ్ బిల్లులు అన్నింటినీ విడుదల చేసేదాకానైనా తమ పదవీ కాలాన్ని పెంచాలని వేడుకోలు! ఫిబ్రవరి రెండో తేదీ నుంచి ప్రత్యేక అధికారుల పాలన రాబోతోంది? అంతేకాదు."ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహకాలు" ఇవ్వలేదు. మరి ఈ ప్రభుత్వమైనా గత ప్రభుత్వ హామీలను అమలు



చేస్తుందా! బిల్లులు మంజూరు చేస్తుందా? అనే ప్రశ్నకు సమాధానం పాలకుల విజ్ఞతపైనే ఆధారపడి ఉంటుంది. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, స్మశాన వాటికలు, పల్లె ప్రగతి, పల్లె ప్రకృతి వనాలు,డంపింగ్ యార్డులు,సిసిరోడ్లు, డ్రైనేజీ పనులు ఇలా అనేక అభివృద్ధి పనులను సర్పంచ్‌లు చేశారు. ప్రభుత్వం నిధులు ఇస్తుందనే ధీమాతో అప్పులు చేసి మరీ చేపట్టిన పనులకు బిల్లులు రాక "కక్కలేక మింగలేక వెక్కి వెక్కి" ఏడుస్తున్నారు. రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు అందాల్సిన పెండింగ్ బిల్లులన్నీ కలిపితే రూ.10వేల కోట్ల దాకా ఉంటాయని సర్పంచులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. స్మశాన వాటికలకు సంబంధించిన బిల్లుల్లో 10శాతం చెల్లించాల్సి ఉంది. క్రీడా ప్రాంగణాలకు కూడా బిల్లులు అందలేదు. కొత్త పంచాయతీల్లో కార్యాలయాలు లేని గ్రామాల్లో కొత్త గ్రామ పంచాయతీ కార్యాలయాలు కట్టేందుకు రాష్ట్ర సర్కారు వీరికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోయినా చేతుల నుంచి పెట్టుకొని కొందరు, అప్పులు చేసి మరికొందరు సర్పంచులు తమ హయాంలో ఊర్లో పంచాయతీ కార్యాలయం కట్టినపేరు వస్తుందనే ఉత్సుకతతో ముందడుగు వేసి పనులు పూర్తిచేయించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద చేపట్టిన జిపిల నిర్వహణలకు ఇప్పుడు బిల్లులు రాక తలలు పట్టుకుంటున్నారు. మాది చిన్న పంచాయతీ 1400 జనాభా ఉంటుంది. మా ఊర్లో ఎన్‌ఆర్‌ఈ జిఎస్ నిధులు కింద గ్రామ పంచాయితీ కార్యాలయాలు కట్టిస్తున్నాం స్లాబ్ పడింది. గోడలు అయిపోయినాయి పనులు చివరిదశలో ఉన్నాయి అంటూ ఇట్లా ఒక్కొక్క సర్పంచ్ ఒక్కొక్క రకమైన గోడును వెళ్లబోసుకుంటున్నారు. ఇటు ప్రభుత్వాల బిల్లులు ఇవ్వని పోకడలతో, మరోవైపు ప్రజల ముందు పని చేయలేదనే ఒత్తిడితో గ్రామాల్లోని వార్డుల్లో వివిధ రకాల కింద సిసి రోడ్ల డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టిన బిల్లులు ఇవ్వని దుస్థితి.15 ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు వస్తున్నా గ్రామపంచాయితీ మెయింటేనెన్స్,సిబ్బంది జీతాలు, కరెంటు బిల్లుల చెల్లింపు, ఇతరత్రా ఖర్చులు ఈ ఎమ్‌ఐల చెల్లింపులు కూడా సరిపోనిపరిస్థితి నెలకొంది. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కూడా అందట్లేదు. 20లక్షల నుంచి 25 లక్షల వరకు జిపిలకు ఇస్తామనిప్రకటించిన నిధులు గతప్రభుత్వం ఇవ్వలేదు. ఆ ఫండు వస్తుందని ఆశతో పనులు చేయించిన సర్పంచులు ఇప్పుడు బిల్లులు రాక నానాతిప్పలు పడుతున్నారు.పంచాయతీ ఎన్నికల వేళ" ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహకాలు" ఇస్తామని ఇవ్వలేదు. సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామాల అభివృద్ధికి రూ.10 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. మంత్రులు, ఎమ్మెల్యేలు ముందడుగువేసి తమ నిధుల నుంచి అదనంగా మరో 10 లక్షల వరకు ఇస్తామని గొప్పలు చెప్పారు. తమ ఊర్లు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశతో చాలా ఊర్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇలాంటి గ్రామ పంచాయతీలు 2,000కు పైగా ఉన్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ఫిబ్రవరి రెండో తేదీతో ముగుస్తున్నప్పటికీ రూ.10 లక్షల ప్రోత్సహకాలు ఇప్పటి దాకా ఆ గ్రామాలకు అందలేదు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీ నీటిమీద రాతలుగానే మిగిలిపోయాయి. గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వాలు ఇలా స్థానిక సంస్థల పాలనను నిర్వీర్యం చేస్తున్నాయి. మళ్లీ ప్రత్యేక అధికారుల పాలనలోకి పోతున్న వేళ ఎన్నో ఆశలతో ఎన్నుకున్న ఈ ప్రభుత్వమైనా పెండింగ్ బిల్లులను ఇచ్చి సర్పంచులను, స్థానిక సంస్థలను కాపాడవలసిన బాధ్యత ఉందని గమనించండి. పదవీ కాలం ముగుస్తున్నవేళ మానవతా దృక్పథంలో ఈ నిధులను విడుదల చేయాలని రాజకీయ విశ్లేషకులు, బాధిత సర్పంచులు స్థానిక సంస్థల ప్రజలు భావిస్తున్నారు. ఇక పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత నూతన ప్రభుత్వం పైనే ఉంది. వాస్తవంగా ఆయా సంస్థల పదవీకాలంలోనే నిధులు మం జూరు చేసే విధానం అమలు చేసి, సరికొత్త చరిత్రకు ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి. ●

# అధికారం 'హస్త'గతానికి త్యాగాలు తప్పనిసరి!

**మహమ్మద్ ఆరిఫ్**

పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ అప్పుడో, ఇప్పుడో అన్న చర్చ నడుస్తున్న సందర్భంలోనే 'ఇండియా' కూటమిలో విభేదాలు బయటపడ్డాయి. పశ్చిమబెంగాల్‌లో ఒంటరిగానే పోటీ చేస్తామని టిఎంసి చీఫ్ మమతాబెనర్జీ బహిరంగంగానే ప్రకటించారు. కూటమితో సంబంధం లేకుండానే పంజాబ్‌లో తాముసైతం ఒంటరిగానే ముందుకు వెళ్తామని ఆమ్ ఆద్మీ పార్టీ నిర్ణయం తీసుకున్నది. కాంగ్రెస్ అధిష్టానంతోపాటు ఆ పార్టీ రాష్ట్రనేతల వ్యవహారశైలి వల్లే పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లోని అధికార పార్టీలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. గత నవంబర్‌లో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క తెలంగాణలో మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అప్పటివరకు అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రతిపక్షానికి పరిమితమైంది. అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్న మధ్యప్రదేశ్‌లోనూ సత్తా చాటలేకపోయింది. మిజోరంలో ఒక్క సీటుకు మాత్రమే పరిమితమైపోయింది. ఇందుకు కాంగ్రెస్ అవలంబిస్తున్న ఏకపక్ష ధోరణియే కారణమని స్పష్టంగా తెలుస్తున్నది. పొత్తులపై సరైన నిర్ణయం తీసుకోకపోవడం, త్యాగాలు చేయడానికి సిద్ధం కాకపోవడంతోనే హిందీరాష్ట్రాల్లో కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. మధ్యప్రదేశ్‌లో సమాజ్ వాది పార్టీతో పొత్తు పెట్టుకునేందుకు కాంగ్రెస్ ససేమీరా అన్నది. అఖిలేష్ యాదవ్ ఎంత మొత్తుకున్నా పది సీట్లు కూడా ఇచ్చేందుకు అంగీకరించలేదు. దీంతో సమాజ్ వాది పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగింది. ఈ పరిణామం ఓట్లను చీల్చి బిజెపికి లాభాన్ని చేకూర్చింది. రాజస్థాన్‌లోనూ బిఎస్పీతో పొత్తు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఫలితాలపై ప్రభావం పడింది. ఛత్తీస్‌గఢ్‌లో ఓవర్ కాన్ఫిడెన్స్‌తో కాంగ్రెస్ బోల్తాపడింది. ఇంకా అనేక రాష్ట్రాల్లో ఇండియా కూటమిలోని పార్టీల మధ్య విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ఔదార్యం ప్రదర్శించకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తున్నది. మహారాష్ట్రలో ఇండియా కూటమి, మహా వికాస్ అఘాడీలో భాగమైన కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన, మధ్య సీట్ల పంపకంపై ఏకాభిప్రాయం




కుదరడం లేదు. శివసేన, ఎన్సీపీలో చీలికల తర్వాత ఆ పార్టీలు బలహీనపడిపోయాయని, అందుకే ఎక్కువ సీట్లు ఇవ్వమని మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించడం ఆ పార్టీలకు ఆగ్రహం తెప్పించింది. మరోవైపు బీహార్‌లోనూ ఆర్జేడీ, కాంగ్రెస్, జేడీయూ మధ్య కూడా సీట్ల కేటాయింపు విషయంలో విభేదాలు వస్తున్నాయని చర్చ జరుగుతున్నది. అంతేకాకుండా 'ఇండియా' కూటమి ఛైర్మన్‌గా మల్లిఖార్జున్ ఖర్గేను ఎన్నుకోవడంతో కూటమి ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బీహార్ సిఎం జనతాదళ్(యూ) అధ్యక్షుడు నితీష్ కుమార్ అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఆయన ఈ విషయాన్ని ఖండించినా నితీష్ వ్యవహార శైలిలో వచ్చిన మార్పు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియచేస్తున్నది. కమ్యూనిస్టుపార్టీలతో జాతీయస్థాయిలో కలిసివెళ్లామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నా కేరళలో అధికారంలో ఉన్న కమ్యూనిస్టు నేతలు అక్కడ కాంగ్రెస్‌కుసీట్లు ఇవ్వడానికి సిద్ధపడే అవకాశాలు లేవు. కాస్త బలమున్న పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి నడిచినా, మమతాబెనర్జీ లేకుంటే మళ్లీఓట్లు చీలి బిజెపి లాభపడే అవకాశముంది. ఇండియా కూటమిలో ఐక్యత లేకపోవడం, కాంగ్రెస్ వ్యవహారశైలిపై ఇప్పటికే జమ్ముకాశ్మీర్ మాజీ సిఎం ఒమర్‌అబ్దుల్లా సైతం అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ఒక్కఎమ్మెల్యే కూడా లేదు. అక్కడ అధికారవైసీపీ,ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలో ఇండియా కూటమిలోచేరేందుకు నిరాసక్తత కనబరుస్తున్నాయి.'ఇండియా'లో చేరేందుకు ఒడిశాలోని అధికారపార్టీ బిజెడి కూడా ముందుకు రావడంలేదు. ఉత్తరప్రదేశ్‌లోని బిఎస్పీ కూడా అంటీముట్టనట్లుగానే ఉంటున్నది.తమిళనాడులో డిఎంకె కాస్త పాజిటివ్‌గా కనిపిస్తున్నా సీట్ల పంపకంపై కాంగ్రెస్ ఇంకా ఎలాంటి చర్చలు ప్రారంభించలేదు. కూటమిలో ఉన్న ఐయూఎంఎల్, జెఎంఎం కాస్త ప్రభావం చూపగలిగే పార్టీలు.పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, బీహార్‌తోపాటు మధ్యప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్‌లలో ఓటమిని సాకుగా చూపి, ప్రాంతీయ పార్టీలు 'ఇండియా' కూటమిలో ఆధిపత్య ధోరణిని ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తున్నాయి. అనేక అంశాలపై టిఎంసి, జేడియూ,ఆర్జేడి, ఎస్పీ, ఆమ్ ఆద్మీపార్టీలు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నాయి. ఇలాంటి సమస్యలను కాంగ్రెస్ చాకచక్యంగా పరిష్కరించి ముందుకు సాగాల్సిన అవసరమున్నది. పార్లమెంట్‌లోని మొత్తం 543 సీట్లలో 272సీట్లలో నెగ్గితేనే అధికారాన్ని సాధించవచ్చు.ఈ టార్గెట్‌ను చేరుకోవాలంటే ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు తమ పరిమితులను గుర్తుంచుకోవాల్సిన అవసరమున్నది. ●

# అభివృద్ధి పథంలో ఉన్నత విద్య!


**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**

విద్యార్థులకు తగిన సంఖ్యలో కళాశాలలు అందుబాటులోఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ప్రతి పది లక్షల జనాభాకు 52 కాలేజీలతో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. 66 కాలేజీలతో కర్ణాటక మొదటిస్థానంలో నిలిచింది. ఇక జిల్లాల పరంగా చూస్తే హైదరాబాద్‌లో 491 కాలేజీలతో దేశంలోనే మూడో స్థానంలో ఉంది. రంగారెడ్డి జిల్లా 369 కాలేజీలతో 6వ స్థానంలో నిలిచింది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన ఆల్ ఇండియా సర్వే ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎ.ఐ.ఎస్.హెచ్.ఈ 2021-22) నివేదిక వెల్లడించింది. రాష్ట్రాల వారీగా దేశంలోనే దాదాపు 24 కోట్లతో అత్యధిక జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో అధిక సంఖ్యలో 8,375 కాలేజీలు ఉన్నాయి. యూపి తర్వాత స్థానంలో మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాలు ఉన్నాయని తెలిపింది.యూపిలో ఎక్కువ కాలేజీలు ఉన్నప్పటికీ ఆ రాష్ట్ర జనాభాను బట్టి చూస్తేప్రతి పది లక్షల మందికి కేవలం 30కళాశాలలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్రధాన మంత్రి మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ప్రతి పది లక్షల మందికి కేవలం 29 కాలేజీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇదే సమయంలో కేవలం నాలుగు కోట్ల జనాభా మాత్రమే ఉన్న తెలంగాణలో 2,083 కాలేజీలు ఉన్నాయి. అంటే ప్రతి పదిలక్షల మందికి 52 కాలేజీలు అందుబాటులో ఉన్నట్లు లెక్క. ఈ టాప్-10 రాష్ట్రాల్లో ప్రతి పది లక్షల మంది జనాభాకు కనీసంగా 30 లేదా అంతకంటే ఎక్కువ కాలేజీలు ఉన్నట్టు నివేదిక తెలిపింది. కాగా ఏ.ఐ.ఎస్.హెచ్.ఈ కింద 328 యూనివర్శిటీలకు చెందిన 45,473 కాలేజీలు రిజిస్టరై ఉన్నాయి. ఇక కోర్సుల వారీగా చూసుకుంటే సాధారణ కాలేజీలు 60 శాతం, ఉపాధ్యాయ విద్యలో 8.07శాతం, ఇంజినీరింగ్ కాలేజీలు 8.1శాతం ఉన్నాయి.ఇక మనదేశంలో పిజి కోర్సు ఆఫర్ చేస్తున్న కాలేజీలు 14,197,పిహెచ్.డి ఉన్నకాలేజీలు 1,063 ఉన్నాయి. ఇక ఉన్నత విద్యలో ప్రవేశం పొందే ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల సంఖ్య రాష్ట్రంలో యేటా పెరుగుతూనే ఉంది. మరీ ముఖ్యంగా అమ్మాయిలు, ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాల ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా పెరుగుతుంది. ఇదే విషయాన్ని ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ సర్వే వెల్లడించింది.2017-18 నుంచి 2021-22 మధ్య ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో మొత్తం నమోదు ఆరుశాతం పెరిగింది.ఇదివరకు 34శాతం ఉండగా ఐదేళ్లలో 40.0శాతానికి చేరింది. వారిలో పురుషుల నమోదు నాలుగు శాతం పెరిగి 34.7శాతం నుంచి 38.5 శాతా



నికి, మహిళల నమోదు ఏకంగా ఏడు శాతం పెరిగి 34.1 శాతం నుంచి 41.56 శాతానికి చేరింది. ఎస్సీల మొత్తం నమోదు శాతం 30.4 శాతం నుంచి 39.2 శాతానికి చేరగా, పురుషుల నమోదు 28.6 శాతం నుంచి 34.6 శాతానికి, మహిళల నమోదు 32.4 శాతం నుండి 42.9 శాతానికి అంటే ఏకంగా పది శాతం పెరిగింది. అలాగే ఎస్టీల నమోదు శాతాన్ని పరిశీలిస్తే మొత్తం నమోదు 28.4 శాతం నుంచి 38శాతానికి చేరగా, పురుషుల నమోదు 30.2 శాతం నుంచి 39.1 శాతానికి,మహిళలను నమోదు 26.6 శాతం నుంచి 36.9 శాతానికి చేరింది. జాతీయ సగటు జి.ఈ.ఆర్ 28.4 శాతం, పురుషులకు జిఈఆర్ 28.3 శాతం, మహిళల జిఈఆర్ 28.5 శాతం మాత్రమే ఉంది. ఎస్సీ,ఎస్టీలసహా మహిళలు ఏకేటగిరిలో తీసుకున్నా తెలంగాణ జాతీయ సగటు కన్నా ఉత్తమంగా ఉండడం విశేషం. రాష్ట్రాల్లో విద్యార్థుల సంఖ్యపరంగా ఉన్నత విద్యలో మొత్తం నమోదు 2017-18 లో 14.19 లక్షలు ఉండగా, 2021-22కు వచ్చే సరికి 15.96 లక్షలకి చేరింది. అంటే 1.77లక్షల నమోదు పెరిగింది. పురుషుల నమోదు 7.35లక్షల నుంచి 7.93లక్షలకు పెరిగితే మహిళల నమోదు 6.83 లక్షల నుంచి 8.03 లక్షలకు చేరింది. ఎస్సీ 2017-18 విద్యార్థుల నమోదు మొత్తం 2.03 లక్షలుంటే 2021-22లో 2.53 లక్షలకు చేరింది. పురుషుల నమోదు 98వేల నుండి 1.19 లక్షలకు చేరితే, మహిళల నమోదు 1.05లక్షల నుంచి 1.34 లక్షలకు చేరింది. ఎస్టీల నమోదు 2017-18 నుంచి 2021-22 మధ్యకాలంలో 1.06 లక్షల నుంచి 1.37 లక్షలకు, పురుషుల నమోదు 57వేల నుంచి 72వేలకు పెరిగింది. అలాగే మహిళల ఎన్రోల్మెంట్ 48వేల నుంచి 65వేలకు పెరిగింది. ఓబిసిల నమోదు 2017-18 నుంచి 2021-22 మధ్యకాలంలో 5.96 లక్షల నుంచి 7.39 లక్షలకు చేరగా పురుషుల నమోదు 3.03 లక్షల నుంచి 3.70 లక్షలకు, మహిళల నమోదు 2.92 లక్షల నుంచి 3.68 లక్షలు పెరిగింది. ఒక రాష్ట్రంలో అత్యధిక కాలేజీలు ఉన్న వాటిల్లో మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, టాప్5లో నిలువగా, ఆ తర్వాత ఎపి, గుజరాత్, తర్వాత తెలంగాణ 2,395 కాలేజీలతో 8వస్థానంలో ఉంది.ఉన్నత విద్య నమోదులో తెలంగాణతో సహా పలు రాష్ట్రాల్లో పురుషుల వెనక్కినెట్టి మహిళలు దూసుకుపోతున్నారు. కేరళ, తెలంగాణ, హర్యానా, అసోం, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకాశ్మీర్,మేఘాలయ, ఛత్తీస్‌గఢ్‌లలో పురుషుల కన్నా మహిళల నమోదు అధికంగాఉంది. కేంద్ర పాలిత ప్రాంతాలను మినహాయిస్తే అత్యధికంగా నమోదు శాతం గల రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగోస్థానంలో ఉంది. తమిళనాడు 47,హిమాచల్‌ప్రదేశ్ 43.1 శాతం,ఉత్తరాఖండ్ 41.8శాతం, కేరళ 41.3 శాతం, తెలంగాణ 40శాతం వరుస టాప్ 5లో నిలిచాయి. ●

# 2024 - కేంద్ర మధ్యంతర బడ్జెట్



# వచ్చే ఐదేళ్లలో మరింత ప్రగతి

## సుస్థిర అభివృద్ధికి ఆర్థిక విధానాలే అజెండా

## బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి సీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో అద్భుత ప్రగతిని సాధించబోతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రకటించారు. సుస్థిర అభివృద్ధి అజెండాగా ఆర్థికవిధానాలుంటా యన్నారు. పార్లమెంటులో గురువారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌నుప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌ప్రసంగంలో ప్రజాస్వామ్యం, భౌగోళిక స్వరూపం, భిన్నత్వంలో ఏకత్వం త్రయానికి దేశప్రజల ఆకాంక్షలను సాకారంచేసే సత్తా ఉంద న్నారు. గడచిన పదేళ్లలో గుణాత్మక మార్పులు వచ్చాయన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంస్కరణలు మంచి ఫలితాలిస్తున్నాయ న్నారు. భవిష్యత్తుపై ఆశతో దేశప్రజలున్నారు. ఉచిత రేషన్ ఇస్తున్నామని, సుమారు 80 కోట్ల మందికి లబ్దిచేకూరుతున్నదని రైతులకు కనీస మద్దతుధర ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచే స్తున్నట్లు తెలిపారు. సామాజిక న్యాయం గతంలో నినాదంగా మాత్రమే ఉందని, మేం దాన్ని అమలుచేసి చూపిస్తున్నట్లు తెలిపారు. వ్యవస్థీకృత అసమానతలు నిర్మూలిస్తున్నట్లు తెలిపారు. పేదలు, మహిళలు,యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టిపెట్టిందని, గడచిన పదేళ్లలో 25కోట్లమందిని పేదరికం నుంచి విముక్తికల్పించామన్నారు. పిఎం స్వనిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరుచేసామని, మరో 2.3 లక్షలమందికి కొత్తరుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రత్యక్ష నగదు బదిలీద్వారా జన్‌ధన్‌ఖాతాలకు రూ.34 లక్షలకోట్లు బదిలీచేసామన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7 లక్షలకోట్లు ఆదా అయిందని తెలిపారు. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్లమంది యువకులకు నైపుణ్య శిక్షణ అందించామని, పీఎం ముద్రయోజన కింద 22.5 లక్షలకోట్లు విలువచేసే 43 కోట్లరుణాలు మంజూరుచేసామన్నారు. అదే విధంగా 11.8 కోట్లమందికి ఏటా పిఎం కిసాన్ నిధిద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. పిఎం ఫసల్‌బీమా యోజన కింద నాలుగు కోట్లమంది రైతులకు పంటబీమా సాయం అందుతోందన్నారు.

జాతీయ విద్యావిధానం అమలుకు వచ్చాక మూడువేల ఐటిఐలు,ఏటు ఐఐటిలు, 16 ట్రిపుల్ ఐటిలు, 15 ఎయిమ్స్‌లు, 390 విశ్వవిద్యాలయాలను ఏర్పాటుచేసామని నిర్మలా సీతారామన్ తెలిపారు. గత పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28శాతం పెరిగిందన్నారు.పన్నుల వ్యవస్థలో తెచ్చిన కీలక సంస్కరణల వల్ల పన్నుచెల్లింపుదారుల సంఖ్య పెరిగిందన్నారు. డిజిటల్ ఇండియా నేడు భారత్ ఆర్థిక వ్యవస్థ సంఘటితం అవడానికి ఎంతోకీలకంగా నిలిచిందన్నారు. మూలధన పెట్టుబడులకు గిఫ్ట్ ఒక ప్రధాన మార్గం అయిం దన్నారు. ద్రవ్యోల్బణం అదుపులోకి వచినచందని, ఆధునిక మౌలిక సదుపాయాలే వికసిత్‌భారత్ విజన్ అని ఆశావహ జిల్లాల అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం చేస్తుందని, తూర్పున ఉన్న రాష్ట్రాలు భారత అభివృద్ధిలో కీలకభూమిక పోషించే విధంగా కృషిజరుగుతున్నదని ఆర్థికమంత్రి వివరించారు.

## 300 యూనిట్ల సోలార్ విద్యుత్ ఉచితం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. డిజిటల్ రూపంలోనే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతా రామన్ ఇది ప్రజల బడ్జెట్ అని, గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ అద్భుత ప్రగతిని సాధించిందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సార థ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీస్తుం దని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశం లోని ప్రజలందరి అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని, గత పదేళ్లలో భారతదేశ ఆర్థిక పరి స్థితి ఉన్నతస్థాయికి చేరుకుందని నిర్మలా సీతా రామన్ పేర్కొన్నారు. ఇక బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. కరెంట్ కష్టాలులేని దేశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. దేశంలో కోటి ఇండ్లపై సోలార్ సెటప్స్‌ను ఏర్పాటు చేస్తామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ప్రతి ఇంటికి 300 యూనిట్ల సోలార్ విద్యుత్ ఉచితంగా అందిస్తామని బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీని వల్ల ప్రతి కుటుంబానికి ప్రతి సంవత్సరం 15వేల నుంచి 18వేల రూపాయలు ఆదా అవు తుందని ఆమె పేర్కొన్నారు. దేశంలోని ప్రజల కరెంటు కష్టాలను, కరెంటు ఛార్జీల బాదుడును తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటనతో అర్థమవుతుంది. అయితే సోలార్ సెటప్స్ వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్తులో ప్రజల అవసరాలకు పోగా మిగిలిన విద్యుత్తును పంపిణీ సంస్థలకు విక్రయించవచ్చు అని నిర్మలా సీతారామన్ తెలిపారు. అంతేకాకుండా గత పదేళ్లలో అందరికీ ఇల్లు, గ్యాస్, నీళ్ల ఇచ్చామని శతాబ్దంలోని అతిపెద్ద సంక్షోభం అయిన కరోనాను ఎదుర్కొన్నామని అభివృద్ధిని సాధించా మని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్ ఇదే తమ మంత్రమని నిర్మలాసీతారామన్ తెలిపారు.

## సర్వైకల్ కేన్సర్‌కు వ్యాక్సినేషన్

### మరిన్ని మెడికల్ కాలేజీలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈసారి పెద్దగా కీలకపథకాల జోలికి వెళ్లని విత్త మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు. దీంతోపాటు ఆరోగ్య సంరక్షణ రంగానికి సంబంధించి కొన్ని ప్రకట నలు చేశారు. బాలికల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు కొత్తగా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైద్యులుగా ప్రజలకు సేవ చేయాలని చాలా మంది యువత ఆశ పడుతున్నారు. అందుకే, ప్రస్తుతమున్న మౌలిక సదుపాయాలను ఉపయోగించుకుని మరిన్ని వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తాం. ఈ అంశాన్ని పరిశీలించి సంబంధిత సిఫార్సులు చేసేందుకు ఓ కమిటీని నియమిస్తాం. 9,14 ఏళ్ల బాలికలు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ బారిన పడకుండా ఉండేలా వ్యాక్సినేషన్‌పై దృష్టి సారిస్తాం. పిల్లల్లో రోగ నిరోధకత పెంచడం కోసం తీసుకొచ్చిన మిషన్ ఇంద్రధనస్సు ను నిర్వహించేందుకు కొత్తగా ఏర్పాటు చేసిన యు విన్ ప్లాట్‌ఫామ్‌ను దేశవ్యాప్తంగా విస్తరిస్తాం. మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ కోసం అమలు చేస్తున్న పథకాలను సమగ్ర ప్రోగ్రామ్ కిందకు తీసుకొస్తాం. సాక్షమ్ అంగన్‌వాడీ పథకం కింద అంగన్వాడీ కేంద్రాలను ఆధునీకరిస్తాం. చిన్నారుల ఎదుగుదల కోసం పోషకాహార పంపిణీని మెరుగ్గా అందించేందుకు పోషణ్ 2.0 కార్యక్రమాన్ని అప్‌గ్రేడ్ చేస్తాం.

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సంరక్షణ పథకాన్ని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు విస్తరిస్తాం. ప్రపంచ మహిళా జనాభాలో 16 శాతం మంది భారత్‌లోనే ఉన్నారు. సర్వైకల్ క్యాన్సర్ బారిన పడుతున్న ప్రతి నలుగురిలో ఒకరు మనదేశంలోనే ఉండటం గమనార్హం. ఇక, ఈ వ్యాధి కారణంగా మరణిస్తున్న వారిలో మూడో వంతు భారతీయ మహిళలే. తాజా గణాంకాల ప్రకారం యేటా దేశంలో 80 వేల మంది గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ బారిన పడుతున్నారు. 35 వేల మంది ఈ వ్యాధి కారణంగా మరణిస్తున్నట్లు తేలింది.



గురువారం బడ్జెట్ సమర్పణకు ముందు రాష్ట్రపతి ముర్ముతో ఆర్థికమంత్రి సీతారామన్, శాఖ అధికారులు

## వందే భారత్ స్థాయికి 40వేల సాధారణ కోచ్‌లు

*న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు 40వేల సాధారణ బోగీలను వందే భారత్ ప్రమాణాలకు అనుగుణంగా మార్చనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశపెడుతూ ఆమె ఈ ప్రకటన చేశారు. దేశ ఆర్థికాభివృద్ధికి భారతీయ రైల్వే ఒక చోదక శక్తిగా పేర్కొన్న విత్త మంత్రి, ఆ శాఖను మూడు ప్రధాన ఆర్థిక కారిడార్‌లుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మొదటిది, 'ఇంధన, ఖనిజాలు, సిమెంట్ నడవా' కాగా, రెండోది 'నౌకా అనుసంధాన నడవా', మూడోది 'ట్రాఫిక్ డెన్సిటీ కారిడార్' (రవాణా సాంద్రత నడవా)గా పేర్కొన్నారు. వీటిని ప్రధాని 'గతిశక్తి పథకం' కింద గుర్తించి వివిధ మార్గాల ద్వారా అనుసంధానించనున్నట్లు తెలిపారు. రవాణా సాంద్రత నడవాల ద్వారా ప్యాసింజర్ రైళ్ల కార్యకలాపాలు మెరుగుపరిచి వేగవంతమైన, సురక్షితమైన రైలు సర్వీసులు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందులో భాగంగా వందే భారత్ వంటి సెమీ-హైస్పీడ్ రైళ్లను ఇప్పటికే రైల్వే శాఖ ప్రవేశపెట్టింది. విడతల వారీగా వీటి సర్వీసులను దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది.*

## • మూలధన వ్యయం రూ. 11.11 లక్షల కోట్లు • గత బడ్జెట్ కంటె పెరిగిన కేటాయింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎన్నికల వ్యయం ముందు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మరోసారి మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారించింది. 2024 ఆర్థిక సంవత్స రానికి గాను తాత్కాలిక బడ్జెట్‌లో మూలధన వ్యయాన్ని మరింత పెంచింది. గతేడాదితో పోలిస్తే 11.11 శాతం మేర కేటాయింపులు పెంచి రూ.11.11 లక్షల కోట్లు కేటాయించింది. ఈ మేరకు ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. 2022,23 బడ్జెట్‌లో రూ.7.36 లక్షల కోట్లుగా ఉన్న మూలధన వ్యయం 2023,24లో ఏకంగా 30 శాతం పెంచి రూ.10 లక్షల కోట్లకు చేర్చిన సంగతి తెలిసిందే. రైల్వేను మూడు కారిడార్లుగా అభివృద్ధి చేయనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఎనర్జీ, మినరల్, సిమెంట్ కారిడార్, పోర్ట్ కనెక్టివిటీ కారిడార్స్, హై ట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల సరకు రవాణా సామర్థ్యం మెరుగ వడంతో పాటు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. 40 వేల సాధారణ బోగీలను వందే భారత్ స్థాయికి తీసుకురావడం ద్వారా ప్రయాణి కుల భద్రత, సౌకర్యాలు మెరుగుకానున్నాయని చెప్పారు. దేశంలో ఎయిర్‌పోర్టుల విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధిని వేగవంతం చేయను న్నట్లు నిర్మలాసీతారామన్ ప్రకటించారు. గత పదేళ్లలో విమానాశ్రయాలు రెట్టింపు చేసి 149కి పెంచినట్లు తెలిపారు. దేశీయ విమానయాన సంస్థలు వెయ్యి కొత్త విమానాలకు ఆర్డర్ పెట్టినట్లు వివరించారు. ప్రపంచంలోనే పౌరవిమానయాన రంగంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఉడాన్ స్కీమ్ ద్వారా 517 కొత్త రూట్లు అందుబాటులో వచ్చాయని, 1.3 కోట్ల మంది ప్రయాణికులు ఆయా మార్గాల్లో ప్రయాణం సాగించారని చెప్పారు. జాతీయరహదారుల కోసం బడ్జెట్‌లో ఈసారి రూ.2.78 లక్షల కోట్లు కేటాయించారు. 2023,24 బడ్జెట్‌లో ఈ మొత్తం రూ.2.70 లక్షల కోట్లుగా ఉంది. ఎన్‌హెచ్‌ఎఐకి బడ్జెట్‌లో రూ.1.67 లక్షల నుంచి రూ.1.68 లక్షల కోట్లకుకేటాయింపులు పెంచారు.

దేశంలో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ వే రహదారుల నిర్మాణ బాధ్యతను ఎన్‌హెచ్‌ఎఎల్, నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు చూస్తుంటాయి. దేశంలో విద్యుత్ వాహనాలకు ఊతం ఇచ్చేందుకు ఛార్జింగ్ మౌలిక వసతుల కల్పన, తయారీని ప్రోత్సహించేందుకు నిర్ణయించింది. ఛార్జింగ్, తయారీ మౌలికవసతులను ప్రోత్సహిం చాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ముఖ్యంగా ప్రజారవాణాకు వినియోగించే ఇ-బస్సులకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు.

## ఎవరికి లాభం ?ఎవరికి నష్టం?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1 :** ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో మధ్యతరగతి రైతులకు సానుకూలంగా ప్రకటనలు వెలువడ్డాయి. కానీ,కొన్ని రంగాల వారికి ఆశించిన ప్రకటనలు రాలేదు.కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్న వేళ రైతులు, పేదలను ఆకర్షించేలా కేంద్ర పద్దులో కొన్ని ప్రకటనలు వెలువడ్డాయి.పర్యాటకం, హౌసింగ్ రంగాల అభివృద్ధి పద్దుతో ఎవరికి లాభం ఎవరిక నష్టం? ఓ సారి చూద్దాం.బడ్జెట్ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం దక్కింది. సాగులో ప్రైవేటు,ప్రభుత్వ పెట్టుబడులు పెంచే దిశగా, నూనెగింజల ఉత్పత్తిలో స్వాలంబన సాధించేలా కేంద్రం ప్రకటనలు చేసింది. దీంతోపాటు పాడిరైతుల అభివృద్ధి, మత్స్యసం పద పెంచేందుకు పథకాలను తీసుకురానుంది. బస్తీలు, అద్దె ఇళ్లలో నివసించేవారు తమ సొంతింటి కలను సాకారం చేసుకునే దిశగా 'హౌసింగ్ స్కీమ్'ను తీసుకురానున్నారు. సామాన్యులపై విద్యుత్తు బిల్లుల భారం తగ్గించేలా 'రూఫ్ టాప్ సోలారైజేషన్ల్ పథకాన్ని అమలు చేయనున్నారు. పద్దులో పర్యాటక రంగానికి కేంద్రం పెద్ద పీట వేసింది. పర్యటన కేంద్రా లను అభివృద్ధి చేసి,ప్రపంచ స్థాయిలో మార్కెట్ కల్పించేలా రాష్ట్రాలను ప్రోత్సహించనుంది. ఇందుకోసం దీర్ఘకాల వడ్డీ రహిత రుణాలను ఇవ్వ నుంది. మౌలిక వసతుల రంగానికి 11.11శాతం వృద్ధితో ర.11.11 లక్షల కోట్లను కేటాయించారు. అయితే, ఈ రంగంలో ఉన్న సవాళ్లను పరిష్కరించేందుకు ఈ పెట్టుబడులు మరింత పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని మరింత పెంచాలని కేంద్రం భావిస్తోంది. కానీ,ఇందుకు అవసరమైన 1,2 బిలియన్ డాలర్ల సబ్సిడీ ప్రోగ్రామ్ డాలర్ల సబ్సిడీ ప్రోగ్రామ్ ఈ ఏడాది మార్చితో ముగియనుంది. దీని పొడిగింపుపై బడ్జెట్ ప్రకటన చేయలేదు. బంగారం దిగుమతులపై ప్రస్తుతం 15శాతం సుంకం విధిస్తోంది. దీని వల్ల దేశంలోకి పసిడి అక్రమ రవాణా పెరిగిందని.. సుంకాన్ని తగ్గించాలని పరిశ్రమ వర్గాలు డిమాండ్ చేశాయి. కానీ, ఇందుకుఅనుగుణంగా బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటనా వెలువడ లేదు. ఈ నేపథ్యంలోనే స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ఆయా షేర్లు నష్టపోతాయి. పద్దులో వేతన జీవులకు ఊరట లభించలేదు. ఎన్నికల నేపథ్యంలో పన్ను విధానాల్లో మార్పుల జోలికి కేంద్రం వెళ్లలేదు. అయితే, ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వివాదస్పద డిమాండ్ నోటీసులు అందుకున్న వారికి ఉపశమనం కల్పించారు.

## వచ్చే ఐదేళ్లలో 2 కోట్ల పక్కాగృహాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** లోక్‌సభ ఎన్నికలకు ముందు మధ్యంతర బడ్జెట్ 2024 ప్రకటనలో అద్దె ఇళ్లలో నివసించే వారితో పాటు మురికివాడలు లేదా అనధికార కాలనీల్లో నివసించే వారి కోసం ప్రభుత్వం గృహనిర్మాణ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించారు. అందరికి హౌసింగ్ మిషన్ కింద ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, అర్బన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన రూరల్ లేదా గ్రామీణ పథకాలు ఉన్నాయి. పిఎంఎవై, రూరల్ కింద 30 మిలియన్ల ఇళ్లను నిర్మించారని, కుటుంబాల సంఖ్య పెరగడం వల్ల తలెత్తే డిమాండ్‌ను తీర్చడానికి వచ్చే ఐదేళ్లలో 20 మిలియన్స్ లేదా 2 కోట్ల ఇళ్లను చేపట్టనున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. మధ్య తరగతి ప్రజల కోసం కొత్త గృహనిర్మాణ పథకంపై, అర్హులైన మధ్యతరగతి ప్రజలు స్వంత గృహా లను కొనుగోలు చేయడానికి లేదా నిర్మించడానికి ప్రభుత్వం గృహనిర్మాణ పథ కాన్ని ప్రారంభిస్తుందని కేంద్ర మంత్రి వెల్లడిం చారు. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకానికి కేంద్ర బడ్జెట్ 2023లో ఏకంగా రూ.79000కోట్లు కేటాయించింది. ఇది అంతకు ముందు ప్రవేశపెట్టగా బడ్జెట్ కంటే 66 శాతంఎక్కువ. ఇందులో అందరికీ హౌసింగ్ మిషన్‌ను వేగవంతం చేయడానికి పిఎంఎవై, అర్బన్‌కు రూ.25,103 కోట్లు కేటాయించారు. మిగిలిన మొత్తం పిఎంఎవై రూరల్ పథకానికి కేటాయించారు.

## విశాఖ రైల్వేజోన్ డిపిఆర్ సిద్ధం

### ఎపి ప్రభుత్వం భూమి ఇవ్వలేదు: రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

**విజయవాడ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్టంలో రైల్వేస్ అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తి దృష్టితో పనిచేస్తుందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.ఆంధ్రాలో విశాఖ జోన్ ఏర్పాటు సంబంధించి ఇంకా స్థల సమీకరణ పూర్తి కావాల్సి ఉందన్నారు. తాత్కాలిక బడ్జెట్‌లో ఎపిలో రైల్వే అభివృద్ధికి రూ.9.138 కోట్లు, తెలంగాణకు రూ.5,071 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటుకు 53 ఎకరాల భూమిని కేటాయించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఇప్పటికే అడిగామని, అయితే ప్రభుత్వం ఇంకా అప్పగించటేదని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. జోన్ ఏర్పాటుకు డిపిఆర్ సిద్ధమైందని. భూమి ఇస్తే



పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారం లోకి రాకముందు 2009 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీలో రైల్వే అభివృద్ధికి రూ.886 కోట్ల నిధులు ఇవ్వగా ప్రస్తుత బడ్జెట్లో ఒక్క ఎపికే రూ.9,138కోట్లు కేటాయించామని తెలిపారు. ఆంధ్రాలో ఏడాదికి 240 కి.మీ మేర నూతన ట్రాక్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. 98 శాతం లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయ న్నారు. ఇక తెలంగాణలో రైల్వేల కోసం రూ.5,071 కోట్లు కేటాయించినట్లు అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. రాష్టంలో వంద శాతం విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయన్నారు. గత పదేళ్లలో వివిధ చోట్ల 414 ఫ్లైఓవర్లు అండర్ పాసేజ్‌లు నిర్మించినట్లు తెలిపారు. రైల్వేపై రాష్ట్రంలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయ న్నారు. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసినట్లు గుర్తు చేసిన ఆయన, పనులు జరుగుతున్నట్లు చెప్పారు.

## కోనసీమ రైలుకి రూ.300 కోట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** 2024 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌లో కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్‌కు రూ.300 కోట్లు కేటాయించారు. ఈ చిరకాల రైల్వే ప్రాజెక్టుకి నిధులు కేటాయించిన కేంద్ర బిజెపి ప్రభుత్వానికి కెఆర్‌ఎస్‌ఎస్‌తో పాటు రైల్వే సాధన సంఘాలు, ప్రజల నుంచి హర్షాతి రేకాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ మిగిలిన స్థల సేకరణ త్వరగా పూర్తయితే, ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతాయని కోనసీమ రైల్వే సాధన సమితి ఆశాభావం వ్యక్తం చేసింది.

కెఆర్ ఎస్ఎస్ కన్వీనర్ డాక్టర్ ఇఆర్ సుబ్ర హ్మణ్యం, నాయకులు ఎంఎల్సీ కుడిపూడి సూర్యనారా యణ రావు, కె.తాతాజీ, సప్పా నాగేశ్వరరావు, బిఎస్ మూర్తి, ఉప్పుగంటి భాస్కర రావు, తదితరులు ఉన్నారు.

## 58 నిమిషాల్లోనే ప్రసంగం పూర్తి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టిన బడ్జెట్‌పరంగా ఈసారి ఆర్థిక మంత్రి కొన్ని ప్రత్యేకతలు మూటగట్టు కున్నారు. ప్రత్యేకించి గతంలో ఎన్నడూలేని విధంగా ఆమె బడ్జెట్‌ప్రసంగం 58 నిమిషాల్లోనే ముగించారు. ఆమె బడ్జెట్‌ప్రధాన ప్రసంగాన్ని ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. గంట లోపే ఆమెప్రసంగం ముగించారు. 58 నిమిషాల్లోనే ముగించి అతి స్వల్పవ్యవధి ఉన్న బడ్జెట్ ప్రసంగంచేసిన మంత్రిగా రికార్డు సాధించారు. ఇప్పటివరకూ నిర్మలా సీతా రామన్ ఆరు బడ్జెట్‌లుప్రవేశపెట్టారు.

2023లో ఆమె బడ్జెట్‌ప్రసంగం 87 నిమిషాల పాటు కొనసాగింది. 2017లో రెండు గంటల 17 నిమిషాలు, 2020లో 2.40 గంటలు, 2021లో 1.50 గంటలపాటు ఆర్థికమంత్రి ప్రసంగం జరిగింది. 2022లో 93 నిమిషాలు కొనసాగితే 2023లో 87 నిమిషాలుకొన సాగింది. ఈసారిమాత్రం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో 58 నిమిషాలపాటుమాత్రమే ప్రసంగం నడిచింది. అత్యంత సుదీర్ఘ సమయం భారీ నిడివి ఉన్న బడ్జెట్‌ప్రసంగాన్ని నిర్మలా సీతారామన్ 2020లో 2.40 గంటలపాటు కొనసాగించారు.

# వ్యవసాయానికి 1.27 లక్షల కోట్లు

## ఎరువులు, రసాయనాలకు రూ.1.68 లక్షల కోట్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 మధ్యంతర బడ్జెట్‌లో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. రైతులపై వరాల జల్లు కురిపించింది. అంతేకాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలు, రైతుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా వ్యవసాయం, రైతుల సంక్షేమానికి 1.27 లక్షల కోట్ల రూపాయ లను కేటాయింపులు చేసింది. మద్దతు ధరలు, పెట్టుబడి రాయితీలతో రైతులకు పలు ప్రయోజ నాలు కల్పించింది. పశుపోషణ, మత్స్య సాగు, పాడి పరిశ్రమ రుణాలకు ప్రాధాన్యం ఇచ్చింది. మోదీ సర్కార్ 11.8 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం పరిధిలోకి తెచ్చి ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించింది. అలాగే 4.5 కోట్ల మందికి బీమా సౌకర్యాన్ని ఇప్పటికే కల్పించింది. అలాగే సాగుకు అవసర మైన ఎరువులు, క్రిమి సంహారిక మందులు, రసాయనాల నిమిత్తం 1.68 లక్షల కోట్ల రూపా యలను బడ్జెట్‌లో కేటాయిపులుజరిపింది. నూతన పరిజ్ఞానం, మార్కెట్ వ్యవస్థ అనుసం ధానంతో వ్యవసాయ రంగాలకు కొత్త ఆదాయ మార్గాలకు రూపకల్పన చేసింది. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతను తీసుకొచ్చి పంటల ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా కొత్త విధానాలను అందుబాటులోకి తీసుకురా నుంది. అంతేకాకుండా వృధాను అరికట్టి రైతు లకు అధిక ఆదాయాన్ని సమకూర్చే పథకాలను అమలు చేయనుంది. వ్యవసాయ ఉత్పత్తుల కోసం గిడ్డంగులు, ప్రాసెసింగ్ కోసం ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు నూనె గింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఒక కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. ఇదే సమ యంలో వ్యవసాయ అనుబంధ రంగం పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రణాళిక రూపొందిం చింది. రాష్ట్రీయ డెయిరీ ప్రాసెసింగ్, గోకుల్ మిషన్ ద్వారా డెయిరీ ప్రాసెసింగ్‌కు ఆర్థిక సహాయాన్ని అందించనుంది. వికేంద్రీకృత నిల్వ సామర్థ్యాన్ని రైతుల కోసం గోవర్ధన్ పథకం కింద కొత్తగా 500 వేస్ట్ టు వేల్త్ బయోగ్యాస్ ప్లాంట్ లను నిర్మిస్తామని ప్రకటించింది. ఇందు కోసం 10 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. వచ్చే మూడేళ్లలో కోటి మంది రైతులు సేంద్రియ వ్యవసాయం చేసేందుకు వీలుగా 10 వేల బయో ఇన్‌ఫుట్ రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేయనుంది.

## లక్షద్వీప్‌తోపాటు పర్యాటకరంగానికి ప్రోత్సాహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1:** లక్షద్వీప్‌తో పాటు భారత్‌లో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా లక్షద్వీప్‌పై స్పందించారు.పర్యాటక రంగానికి ప్రోత్సాహాన్ని అందించేందుకు లక్షద్వీప్‌తో సహా ఇతర దీవుల్లో ఫ్లోర్ కనెక్టివిటీ, టూరిజం ఇన్‌ఫ్రా, ఇతర సౌకర్యాల కోసం ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు తెలిపారు. దేశంలో ఆధ్యాత్మిక పర్యాటకానికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఆర్థిక మంత్రి అన్నారు. పర్యాటక రంగంలోనే అద్భుతమైన అవకాశాలున్నాయని, విదేశీ పర్యాటలను ఆకర్షించేందుకు ఐకానిక్ టూరిస్ట్ సెంటర్ల అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని సీతారామన్ ప్రకటించారు. పర్యాటక రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తామన్నారు. ఇక మూడోసారి బీజేపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుంద విశ్వాసం వ్యక్తం చేశారు.'జులై నెలలో పూర్తి బడ్జెట్‌లో వికసిత భారత్‌కోసం ప్రభుత్వం ఒక వివరణాత్మక రోడ్‌మ్యాప్‌ను అందజేస్తుంద్ని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడే వరకు మధ్యంతర బడ్జెట్ ఆర్థిక అవసరాలను తీర్చనున్నది. కొత్త ప్రభుత్వంపూర్తి స్థాయిలో బడ్జెట్ పెట్టనుంది.బడ్జెట్ ప్రసంగం ప్రారంభంలో కేంద్ర మంత్రి కేంద్రం తీసుకువచ్చిన విధానాలు మూడోసారి బీజేపీని అధికారంలోకి తీసుకవచ్చేందుకు సహాయపడతాయన్నారు. ఇదిలా ఉండగా .. ఇటీవల భారత్-మాల్దీవుల మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీ లక్షద్వీప్‌లో పర్యటించిన తార్వత మాల్దీవులకు చెందిన మంత్రులు ప్రధానితోపాటు భారత్‌పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చాలా మంది భారతీయులు, సెలబ్రిటీలు మాల్దీవుల పర్యటనను రద్దు చేస్తూ నిర్ణం తీసుకున్నారు. లక్షద్వీప్‌ని సందర్శించాలంటూ పిలుపు నిచ్చారు.

# రూ.7.23 కోట్ల నగదు పట్టివేత

## - నిందితులంతా బంగారు వ్యాపారులు

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** ఎటువంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.7,23,50,000 శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పోలీసు తనిఖీల్లో పట్టుకున్నారు. ఈ తనిఖీల్లో నగదుతో వెళ్తూ పట్టుబడిన వారంతా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బంగారు నగల దుకాణాల యజమానులు, సిబ్బంది కావడం గమనార్హం. జిల్లాలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ సంఘటన సంబంధించిన వివరాలను నెల్లూరు నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డిలు గురువారం నెల్లూరులో జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. వారు తెలిపిన సమాచారం మేరకు ప్రభుత్వానికి సక్రమంగా చెల్లించాల్సిన బిల్లులు చెల్లించకుండా అక్రమ మార్గంలో బంగారం వ్యాపారం చేస్తున్న వారిపై నెల్లూరు పోలీసులు నిఘా ఉంచారు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి నెల్లూరు జిల్లా వెంకటాచలం టోల్‌ప్లాజా సమీపంలో జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు నరసరావుపేట నుండి పాండిచ్చేరి వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సులో ముగ్గురు అనుమానస్పద వ్యక్తులు బ్యాగులు తనిఖీ చేయడంతో అందులో రూ.1,40,50,000 నగదు బయటపడింది. పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన షేక్ జిలాని, షేక్ దావూద్, షేక్ హర్షద్‌లు చెన్నైలో బంగారు నగలను కొని ప్రభుత్వానికి బిల్లులు కట్టకుండా చేస్తుంటారని పోలీసుల విచారణలో వెల్లడైంది. అదే విధంగా నెల్లూరు పట్టణ పరిధిలోని ప్రధాన రైల్వే స్టేషన్, పీఎస్ఆర్ బస్టాండ్ ప్రాంతాల్లో అనుమానస్పదంగా తిరుగుతున్న 12 మంది గమణించిన నవాబుపేట పోలీసులు వారి బ్యాగులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రూ.5,83,00,000 పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈసంఘటన సంబంధించి రాజమహేంద్రవరం చెందిన అచ్చిరెడ్డి అప్పారావు, బొందాడ పవన్, చోరా దుర్గా ప్రసాద్ రెడ్డి, సాయి కృష్ణ, పటాల శివ, బక్క నరసింహం, ఊడిగ సత్యనారాయణ, పసగాడా అరవింద, కాకినాడకు చెందిన తాతారావు, తోట రమేష్, తోట సత్యవేణి, పాల మణికంత అదుపులోకి తీసుకున్నారు. వీరంతా బిల్లులు లేకుండా బంగారం కొనుగోలు అమ్మకాలు జరుపుతుంటారని ద్వారా ప్రభుత్వానికి చెల్లించకుండా ప్రభుత్వానికి భారీ నష్టం కలిగిస్తున్నారని పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదును ఆదాయ పన్ను శాఖ అధికారులకు అందజేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో నవాబుపేట సీఐ బాబి, వెంకటాచలం సీఐ అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో కలిసి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రసంగాన్ని తిలకిస్తున్న డిఆర్ఎం వినీత్ సింగ్..

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులకు రూ.9,138 కోట్లు

## - సీమ ప్రాజెక్టులకు భారీగా నిధులు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం గరిష్ట స్థాయిలో రూ.9138 కోట్ల రూపాయలను కేటాయించినట్లు డిఆర్ఎం వినీత్ సింగ్ తెలిపారు. గురువారం స్థానిక డిఆర్ఎం కార్యక్రమంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ సుధాకర్, సీనియర్ డిసిఎం మనోజ్ రంగరాజన్‌లతో కలిసి మాట్లాడుతూ.. కేంద్ర, ఆర్ధిక మంత్రి నిర్మలా సీతారమన్ గురువారం ప్రవేశ పెట్టిన కేంద్ర మధ్యంతర (ఓట్ ఆన్ అకౌంట్) బడ్జెట్‌లో రైల్వేశాఖలో 2024-25 ఆర్ధిక సంవత్సరంలో ప్రస్తుతం పనులు జరుగుతున్న ప్రాజెక్టుల నిర్మాణాలకుగాను రూ.02,52,000ల రూపాయలను కేటాయించారని రైల్వే అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. 2024-25 బడ్జెట్ ముఖ్యాంశాలుపై మీడియాతో సమావేశంలో రైల్వేలు, కమ్యునికేషన్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూ ఢిల్లీలోని రైల్ భవన్ నుంచి ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన కేటాయింపుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీ అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సబ్కాసాథ్ సబ్కా వికాస్‌పై దృష్టి సారించినట్లు ఆయన తెలియజేశారు. రైల్వేలో సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 3 ముఖ్యమైన ఎకనామిక్ రైల్వే కారిడార్ ప్రాజెక్టులను అమలు చేస్తామని, ఫలితంగా రాబోవు 6 నుంచి 8 సంవత్సరాల వ్యవధిలో 40వేల కిలోమీటర్ల రైలు మార్గాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల గురించి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేలకు 2024-25 సంవత్సరానికిగాను బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం రూ.9,138 కోట్లు రూపాయలన్నారు. 2009-14 సంవత్సరాల మధ్య ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడిగా బడ్జెట్ కేటాయింపులు సగటున కేవలం రూ.886 కోట్లు మాత్రమే అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్ కేటాయింపులు 2009-14 మధ్యకాలంలో జరిగిన సగటు కేటాయింపుల కంటే ప్రస్తుత సంవత్సరం కేటాయింపులు దాదాపు పది రెట్లు పెరిగాయని అన్నారు. రైల్వే అభివృద్ధికి మొత ం పెట్టుబడి రూ.68,059 కోట్ల రూపాయలన్నారు. రాష్ట్రంలో విద్యుదీకరణ 97 శాతం మ ఏర పూర్తైందన్నారు. 2009-14లో ఏటా 70 కిలోమీటర్ల ట్రాక్ మాత్రమే వేయడం జరిగిందని, కానీ ప్రస్తుతం ప్రతి సంవత్సరం 246కిలోమీటర్ల రైల్వేట్రాక్‌ను వేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికుల సౌకరార్యర్థం 709 ఆర్ఓబిలు, ఆర్‌యూబిలు నిర్మించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైల్వే స్టేషన్‌లో 109కి పైగా వన్‌స్టేషన్ వన్ ప్రొడక్ట్ స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు గౌరవ మంత్రి తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్‌పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దాదాపు 72 రైల్వే స్టేషన్‌ను పునరాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాయలసీమ జిల్లాలోని తుముకూరు-కళ్యాణదుర్గం-రాయదుర్గం నూతన రైలు మార్గానికి రూ.250 కోట్ల రూపాయలు, మరికుప్పం-కుప్పం నూతన రైలు మ ఆర్గానికి రూ.170 కోట్లు, మాలుగూరు-పాలసముద్రం నూతన రైలు మార్గానికి రూ.20 కోట్ల రూపాయల చొప్పున కేటాయించారు. అలాగే డబ్లింగ్ రైలు మార్గానికి సంబంధించి పెనుకొండ-ధర్మవరం డబ్లిఇంగ్ రైలు మార్గానికి రూ.180.4 కోట్ల రూపాయల మేర కేటాయించారు. సమావేశంలో చీఫ్ కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ బాపూజీ రావు, పిఆర్ఐ హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలోనే 6,100 పోస్టులతో డిఎస్సీ నోటిఫికేషన్

## ఎంపి విజయసాయిరెడ్డి

**అమరావతి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో టీచర్ అభ్యర్థులకు తీపికబురు అందించిందని, 6,100 పోస్టులతో ఒకటి రెండు రోజుల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుందని రాజ్యసభసభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్‌మీడియా వేదికగా గురువారం పలు అంశాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 185 కేంద్రాల్లో 15 రోజులపాటు డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి విద్య అమలుకు శ్రీకారం:** విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిన జగన్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వ పాఠశాల్లో ఐబి 'ఇంటర్నేషనల్ బాకలారేట్) విద్య అమలుకు శ్రీకారం చుట్టిందని విజయసాయిరెడినడ తెలిపారు. ఈమేరకు ఎస్సీఈఆర్టీ ఐబీ బోర్డు ఒప్పందం జరిగిందని తెలిపారు. ఈమేరకు ఈ ఏడాది ఉపాధ్యాయులు, అధికారులకు ఐబీపై శిక్షణ అందించనున్నట్టు తెలిపారు. 2025 సంవత్సరం నుంచి ఒకటో తరగతిలో ఐబీ సిలబస్ ప్రారంభం కానుందని, ఉమ్మడిగా సర్టిఫికెట్ అందించనున్నట్టు తెలిపారు.. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయికి ప్రభుత్వ విద్యను తీసుకెళ్లిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదే అని అన్నారు.

**ఇంధన రంగంలో పెట్టుబడుల ప్రవాహం:** రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతంలో భారీగా సోలార్, విండ్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయని, ఇంధన రంగంలో రూ,.22,302 కోట్ల పెట్టుబడులతో 5300 మందికి ప్రత్యక్షంగా వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని విజయసాయిరెడ్డి తెలిపారు.

# ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో బిజెపి కార్యాలయం ప్రారంభం

## ఎన్నికల్లో బిజెపి విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి: పురందేశ్వరి



. భీమవరం బిజెపి కార్యలయంలో రాష్ట్ర నాయకులు

**భీమవరం ప్రభాతవార్త 1 పిబ్రవరి** రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గల్లో బీజేనీ ఎన్నికల కార్యలయలు ప్రారంభించారు.పశ్చిమగోదావరి జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి బీజేపీ కార్యలయంను ప్రారంభించారు.ఏలూరులో బీజేపి కార్యలయంను వర్చువల్‌గా భీమవరం నుండి ప్రారంభించారు.ఎన్నికల శంఖారావం పూరించారు.ఈ కార్యక్రమంలో ఆమే మాట్లడుతూ2024 ఎన్నికల్లో దేశంలో బీజేపీ 350 ఎంపి సీట్లు గలవనుందని విశ్లేషకుల చెబుతున్నారని అన్నారు.14వ ఆర్ధిక సంఘం నిబంధధనల ప్రకారం రాష్ట్రనికి ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు1980లో రెండు పార్లమెంట్ సభ్యులతో ప్రారంభమైన బీజేపి ప్రస్థానం నేడు 303 సభ్యులను ఎన్నుకునే స్థాయికి వచ్చిందని అన్నారు.ఎస్‌సి ఎస్‌టిలకు ఉన్న చట్టబద్దత లాగనే బిసిలకు చట్టబ్దత కల్పించడం జరిగిందని అన్నారు.ఎస్‌సి వర్గీకరణ ట్రిపుల్ తలాక్,మహిళలకు రిజర్వేషన్ కాశ్మీర్370 ఆర్టికల్ రద్దు అయోద్యలో రామలయం నిర్మాణం వంటి అనేక కార్యక్రమలు బీజేపి నాంది పలికిందని అన్నారు. తల లేని మొండంలా రాజధాని లేని రాష్ట్రంగా ఏపి మిగిలిపోయంది.ఎన్ని ఇళ్ళు కట్టి పేదలకు ఇచ్చారో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి.స్టిక్కర్ల ప్రభుత్వంగా ఈ ప్రభుత ్వం మిగిలిపోయిందని అన్నారు.బిల్లులు రాక ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీని దూరం పెడుతున్నాయని అన్నారు. పోత్తులు కేంద్రం నిర్ణయిస్తుందని, జనసేనతొ బీజేపీ పోత్తులో ఉందని అన్నారు.బీజేపీ కార్యలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసవర్మ,జిల్లా బీజేపి అధ్యక్షులు నార్ని తాతాజీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్జి,సాగి కాశీవిశ్వనాధరాజు, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గోన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలనుండి భారిగా బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఘనం స్వాగతం పలికారు.

# రైతులను తీవ్ర నిరాశపరచిన కేంద్రబడ్జెట్ : డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురిచేసిందని రాష్ట్రకాంగ్రెస్ మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి విమర్శించారు. ఈబడ్జెట్‌లో రైతులకు ఉపయోగపడే పథకాలు ప్రకటిస్తారనుకున్న రైతుల ఆశలు అడియాశలయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు. రైతులకు పియం కిస్సాన్ యోజన ద్వారా ఇస్తున్న ఆర్దికసాయాన్ని రూ.6వేల నుండి రూ.12వేలకు పెంచుతారని ఆశపడితే నిరాశేమిగిలిందన్నారు. రైతుల రుణాలను మాఫీ చేస్తారని భావించగా రైతులను గాలికి వదలివేసారని కేంద్రంపై మండిపడ్డారు. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల ఊబిలో మునిగిపోగా ఈబడ్జెట్‌లో రైతులకు కనీస ఉపశమన చర్యలు కూడా కేంద్రం చేపట్టలేదని విమర్శల వర్షం కురిపించారు. వంటగ్యాస్ సిలిండర్ ధరలు తగ్గిస్తారని భావించిన పేద మధ్యతరగతి గృహుణి ఆశలను అడియాశలు చేసారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంటగ్యాస్ సిలిండర్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా 14లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీ ఇస్తుందనుకున్న నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్రబడ్జెట్‌లో మన రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రత్యేకహోదా ప్రసక్తే లేదని, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రత్యేక అభివృద్ధి ప్యాకెజీ అంశం ప్రసంగంలో లేకపోవటం శోచనీయమన్నారు.

విజయవాడ విశాఖ మెట్రో, కడప స్టీలు ప్లాంటు, దుగరాజపట్నం ఓడరేవు, పోలవరం, విశాఖ చెన్నై పారిశ్రామిక క్యారిడార్, కాకినాడ పె ట్రో కెమికల్ కాంప్లెక్స్, తదితర అంశాలను గాలికి వదలివేసారని కేంద్రంపై నిప్పులు చెరిగారు. ఈబడ్జెట్ పరిశీలిస్తే మట్టిముంత ప్రజలకు ఇచ్చి వెండిచెంబు లాక్కున్నట్లు ఉందని ఘాటుగా విమర్శించారు.

# నలుగురిపై ఎలుగుబంట్ల దాడి

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో మళ్లీ ఎలుగుబంట్లు భీభత్సం సృష్టించాయి. నలుగురుపై దాడి చేశాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే వజ్రపుకొత్తూరు మండలం గడూరు, డెప్పూరు ప్రాంతంలో గత కొన్ని రోజులుగా హల్ చల్ చేస్తుండడంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. అయినా ఒంకులూరు గ్రామానికి చెందిన మహిళలు, వృద్ధులు ఎలుగుబంటి దాడికి గురవ్వడంతో వారి పరిస్థితి విషమంగా ఉంది. రక్తపు మడుగులో చిక్కుకున్న క్షతగాత్రులను పలాస ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కుమారస్వామి, ఊర్మిళ, నారాయణమ్మ, తాతారావులున్నారు. ఎలుగుబంటి దాడితో ముఖమంతా ఛిద్రంగా మారింది. వారి పరిస్థితి చూసి వైద్యులు సైతం కలవరపడ్డారు. తీవ్రగాయాలతో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో కలకలం సృష్టించింది. వజ్రపుకొత్తూరు మండలంలో జీడి తోటలుండడంతో భల్లోకాలు అక్కడే మకాం వేశాయి. ఎప్పటికప్పుడు జనంపై దాడి చేయడంతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. అటవీ శాఖాధికారులు స్పందించి వాటిని తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్యేలు

**తిరుమల,ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణా ఎమ్మెల్యేలు ఆదినారాయణ, రోహిత్ తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వీరిరువురూ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఏడుకొండల్లో ధార్మిక సదస్సు ఆరంభం

## - ఆధ్యాత్మిక భావవ్యాప్తికోసమేనంటున్న టిటిడి

**తిరుమల,ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై మూడురోజులపాటు దేశంలోని 57మంది పీఠాధిపతులు, మఠాధిపతుల పర్యవేక్షణలో జరగనున్న ధార్మికసదస్సుకు తిరుమల తిరుపతి దేవస్థానం సర్వం సిద్ధంచేసింది. ఇందుకోసం తిరుమలలోని ఆస్థానమండపాన్ని పూర్తిగా మరింత అదనపు ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దారు. సనాతన హిందూ ధర్మప్రచారం, వ్యాప్తిలో భాగంగా మరింతగా హైందవధర్మాన్ని వ్యాప్తిచేసేందుకు ఈ ధార్మికసదస్సు ఎంతగానో దోహదపడనుంది. దేశవ్యాప్తంగా ఉన్న భక్తుల్లో ఆధ్యాత్మిక భావ వ్యాప్తికోసమే హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ధార్మికసదస్సు శనివారం ఉదయం నుండి సోమవారం వరకు సాగుతుంది. ఈ సదస్సు జరిగే ఆస్థానమండపాన్ని ఇప్పటికే టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో హైందవ ధర్మాన్ని, వేంకటేశ్వరస్వామి వైభవాన్ని వ్యాప్తిచేసేందుకు ,

మతాంతీకరణకు అడ్డుకట్ట వేసేందుకు చిన్న వయసునుండే పిల్లల్లో మానవతా విలువలు పెంపొందించేలా ఈ సదస్సు

ముఖ్య ఉద్దేశ్యంగా సాగనుంది. మూడురోజులపాటు మఠాధిపతులు, పీఠాధిపతులు సూచనలు,సలహాలు స్వీకరించి మరింతగా ధర్మప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దృష్టి సారించనున్నారు.

# సిఎస్‌ను కలిసిన తిరుపతి కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీశా గురువారం ఉదయం సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా పుష్పగుచ్చం అందించారు. తిరుపతిజిల్లా అభివృద్దిలో ముందుకు సాగాలని ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని జవహర్‌రెడ్డి ఆకాంక్షించారు.

# భవిష్యత్ బాగుండాలంటే టిడిపి అధికారంలోకి రావాలి: నారా భువనేశ్వరి

**కొండాపురం(నెల్లూరు),ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలిచింది కార్యక్రమంలో భాగంగా ఆమె గురువారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కొండాపురం మండలం కొమ్మి గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆమెకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌తో మనస్థాపం చెంది తాడిపత్రి సుధాకర్ మృతి చెందారు. దీంతో నారా భువనేశ్వరి ఆ కుటుంబాన్ని పరామర్శించి 3 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయించిందన్నారు. ఆ సమయంలో ఎందరో అభిమానులు మనస్థాపానికి గురై గుండెపోటుతో మరణించారన్నారు. ఆ కుటుంబాలను ఆదుకునే బాధ్యత తమపై వుందన్నారు. తప్పనిసరిగా ఆ కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.



01ఎన్‌ఎల్ఆర్ 01-బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న నారా భువనేశ్వరి)

వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం ఎంతో వెనుకబడిపోయిందన్నారు. తిరిగి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వుండాలని తెలిపారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. భువనేశ్వరికి స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు ఆమెకు ఘనస్వాగతం పలకడం విశేషం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ పొన్నుబోయిన చెంచలబాబు యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శాంతకుమారి, తాళ్ళపాక అనురాధతో పాటు స్థానిక టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గోనుగుంట్ల కారుపై వైస్సార్సీ వర్గం రాళ్ల దాడి ఉద్రిక్తంగా మారిన గోనుగుంట్ల అరెస్టు

**ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** మాజీ ఎంఎల్‌ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ అరెస్టు సంఘటన ఉద్రిక్తతకు దారితీసింది. కనీసం పట్టణంలోకి కూడా పోనివ్వకుండా ఆయనను పట్టణ శివారులోనే పోలీసులు అడ్డుకున్నారన్న వార్త వ్యాపించడంతో పెద్దసంఖ్యలో గోనుగుంట్ల అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతం కేకలు, పోలీసుల, ఎంఎల్‌ఏ వ్యతిరేక నినాదాలతో మారుమ్రోగింది. దాదాపు రెండు గంటలపాటు పోలీసులు గోనుగుంట్లకు నచ్చచెప్పినా, హెచ్చరించినా పట్టువీడకపోవడంతో ఎట్టకేలకు అరెస్టు చేసేందుకు సన్నద్ధం అయ్యారు. దీన్ని గమనించిన అభిమానులు గోనుగుంట్లకు చుట్టూ వలయంగా ఏర్పడి పోలీసులను దగ్గరికి రానీకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన పెనుగులాటలో పలువురు గాయాలపాలయ్యారు. డిఎస్‌పి శ్రీనివాసులుకు కూడా స్వల్పంగా గాయం కావడం గమనార్హం. గోనుగుంట్ల అరెస్టుకు పోలీసులు చాలాసేపు విఫలయత్నం చేశారు. చివరకు కార్యకర్తలను పక్కకు ఈడ్చిపారేసి గోనుగుంట్లను కారులోకి ఎత్తుకపోయారు. కారును ముందుకు కదలనీయకుండా అడ్డంగా ఇతర కార్లను అడ్డుపెట్టిన కార్యకర్తలు పోలీసులతో పెద్ద పోరాటం చేశారు. గోనుగుంట్ల సూచనలతో పోలీసుల వాహనంకు దారి ఇచ్చారు. గోనుగుంట్లతో పాటు పలువురిని ద్వితీయ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించి 4 గంటలపాటు ఉంచారు. అనంతరం వారిని పూచీకత్తుపై విడుదల చేశారు. అభిమానించే నాయకునికోసం చిత్తశుద్ధితో పనిచేసే కార్యకర్తలు ఉండడం ఆ నాయకునికి గర్వకారణం.: గోనుగుంట్ల సూర్యనారాయణను ధర్మవరం రానీయకుండా అనంతపురంలోనే గోనుగుంట్ల నివాసంలోనే గృహనిర్బంధం చేయాలన్న పోలీసుల సంకల్పం నెరవేరలేదు. ఇంటివద్దకు వెళ్ళిన పోలీసుల కళ్లుకప్పిన గోనుగుంట్ల ధర్మవరం వచ్చేశారు. దీంతో పోలీసులు ఖంగుతిన్నారు.గోనుగుంట్లను అరెస్టుచేసి తీసుకపోతున్న పోలీసుల కాన్వాయ్‌పై వైసిపి మూకలు రాళ్లు విసిరారు. కళాజ్యోతి సర్కిల్‌లో రోడ్డు పక్కన ఎంఎల్‌ఏ సమావేశం జరుగుతున్న సమయంలోనే గోనుగుంట్లను అరెస్టు చేసి తరలిస్తున్న వాహనం అక్కడకు చేరుకుంది. దీన్ని గమనించిన అక్కడే ఉన్న వైసిపి మూకలు ఆ కారుపైకి రాల్లు విసిరారు. గోనుగుంట్లను తరలిస్తున్న కారు వెనుక వస్తున్న కార్లపైకి ఈ రాళ్ళుపడడంతో ఇద్దరు గోనుగుంట్ల వర్గీయులు గాయపడ్డారు.



బిజెపి 2: నేలపై కూర్చున్న గోనుగుంట్ల

# ఆటో, మోటార్ సైకిల్ ఢీ - ఇరువురు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కొత్తపేట మండలం గంటి- పలివెల రోడ్డులో సత్తెమ్మ తల్లి గుడి వద్ద గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఎస్సై జ్వాలా సాగర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడుకు చెందిన చీమల మాధవరావు తన తండ్రి చీమల నరసింహారావుతో కలిసి మోటార్ సైకిల్‌పై గురువారం కొత్తపేట మండలం వాడపాలెంలోని అత్తారింటికి వెళ్ళాడు. తిరిగి ముమ్మిడివరప్పాడు వస్తుండగా పలివెల శివారు చౌదరి పాలెం సత్తెమ్మ గుడి వద్దకు వచ్చే సరికి ఎదురుగా వస్తున్న ఆటో వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పక్కనే ఉన్న పంట బోదెలోకి బోల్తా పడగా మోటార్ సైకిల్ నడుపుతున్న చీమల మాధవరావు ( 35), ఆచంట మండలం కొడమంచిలి బోళ్ళ ప్రహద వారి చెరువుకి చెందిన ఆటో డ్రైవర్ బండి మోషే తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు.

# 2047 నాటికి అభివృద్ధి భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్యం సాధించి 2047 నాటికి 100 ఏళ్ల పూర్తిచేసుకునే సమయానికి దేశాన్ని అభివృదినధ చెందిన దేశంగా తీర్చిదిద్దేలా కేంద్ర బడ్జెట్ ఉందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. బడ్జెట్ నిర్ణయాలు ఆ లక్ష్యసాధన దిశగా ఉన్నాయి ఆయన కొనియాడారు.. మౌలిక రంగానికి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వటం మంచి పరిణామమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. దేశ గతిని మార్చే మౌలిక రంగానికి 11 లక్షల కోట్లు కేటాయించటంతోపాటు 1.40 కోట్ల మంది యువతకు స్కిల్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని అములు చేయాలనుకోవటం హర్షణీయమని అన్నారు. 2014-2019 మధ్యకాలంలో నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగాల కల్పనలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న విషయాన్ని ఈసందర్భంగా గుర్తుచేశారు. 2024లో ఏపి పునర్విభజన చట్టానికి 10 ఏళ్ల కాలపరిమితి ముగుస్తున్నా రాష్ట్రానికి నిధుల సాధనలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత 5 ఏళ్లలో వైకాపా నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం అన్నిరంగాల్లో తీవ్రంగా నష్టపోయిందన్నారు. 29 మంది ఎపిలు ఇస్తే కేంద్ర మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పిన జగన్‌రెడ్డి 31 మంది ఎంపీలను పెట్టుకుని రాష్ట్రానికి ఏం తెచ్చారో చెప్పాలన్నారు. విభజన చట్టంలో కేటాయించిన 11 జాతీయ విద్యా సంస్థలను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొస్తే వాటికి నిధులు కూడ తేలేకపోవటం జగన్‌రెడ్డి వైఫల్యంకాదా? అని ప్రశ్నించారు.. కేంద్ర ప్రాయోజిక పథకాలకు రాష్ట్ర వాటా నిధులు కూడ ఇవ్వలేక వేల కోట్ల కేంద్ర నిధులను నిరుపయోగం చేయటం తప్ప జగన్‌రెడ్డి చేసింది శూన్యం అన్నారు.

# శేఖర్ కమ్ముల దర్శకత్వంలో...



అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అద్భుతమైన చిత్రాలను రూపొందించటంలో మంచి పేరుతెచ్చుకున్న సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల ప్రస్తుతం సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జునతో మల్టీస్టారర్ చేస్తున్నారు. నారాయణ్ దాస్ కె.నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వరసినిమాస్ ఎల్ఎల్‌పి (ఏషియన్‌గ్రూప్ యూనిట్) బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ప్రొడక్షన్ హౌస్ తమ కొత్త చిత్రాన్ని ప్రకటించింది.. నాగచైతన్య , సాయిపల్లవితో క్లాసిక్ లవ్‌స్టోరీ ప్రస్తుతం జరుగుతునన డిఎన్ఎస్ తర్వాత ఈ మాగ్నమ్ ఓపస్ మూవీ ఎస్వీసిఎల్ఎల్‌పితో శేఖర్ కమ్ముల థర్‌నడ కొలాబరేషన్ శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి , అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. సోనాలి నారంగ్ సమర్పిస్తున్నారు. ఈ కొత్త చిత్రం లార్జర్ దేన్ లైఫ్‌గా ఉండబోతోంది.. ప్రస్తుతం ప్రీపొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. మరిన్ని వివరాలను త్వరలో మేకర్స్ తెలియజేయనున్నారు.

# రామ్‌చరణ్ తదుపరి చిత్రం సంగతులు



గ్లోబల్ స్టార్‌రామ్‌చరణ్.. బుచ్చిబాబు సాన, వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ పాన్‌ఇండియా ఫిల్మ్ ఆర్‌సి 16 అత్యంత భారీ బడ్జెట్ భారీస్థాయిలో వెంకట సతీష్‌ను ఎమ్మెల్యే నిర్మించున్నారని తెలిపారు. గ్లోబల్ స్టార్‌డమ్ తన తదుపి చిత్రం ఆర్‌సి 16 కోసం ఉప్పెన లాంటి బాక్ట్‌బస్టర్ డెబ్యూ యంగ్ టాలెంటెడ్ దర్శకుడు బుచ్చిబాబు సానతో జతకట్ట నున్నారని అన్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పిస్తోంది.

# హర్షచెముడు 'సుందరం మాస్టర్' రెడీ



ఆర్ టి టీం వర్క్స్, గోల్డెన్ మీడియా పతాకాలపై మాస్‌మహారాజా రవితేజ, సుధీర్‌కుమార్ కుర్రు నిర్మిస్తున్నచిత్రం సుందరం మాస్టర్.. ఈచిత్రంలో హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు.. అల్‌రెడీ ఇది వరకు వదిలిన కంటెంట్ అందరిలోనూ ఆసక్తికల్గించింది.. ఒక గ్రామంలో కష్టపడే ఉపాధ్యాయుడి చుట్టూ సుందరం మాస్టర్ కథ ఉంటుంది. మిర్యాల మెట్ల అనే మార్మూల గ్రామంలో ఇంగ్లీషు టీచర్‌గా సుందరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని వయసులవారు ఇంగ్లీషు నేర్చుకోవటానికి విద్యార్థులుగా నమోదుచేసుకుంటారు. సుందరం మాస్టారు వాళ్లందరికీ భాషని ఎలా బోధిస్తారనే దాన్ని వినోదాత్మక చిత్రంగా రూపొందించారు. ఈచిత్రాన్ని ఈనెల 23న విడుదల చేయనున్నట్టు గురువారం ప్రకటించారు. నూతన దర్శకుడు కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం మిర్యాలమిట్ట విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కామెడీ డ్రామా. మాస్ మహారాజ్ రవితేజ ఈచిత్రాన్ని నిర్మిస్తుండటంతో ఈచిత్రానికి మంచి బజ్ ఏర్పడింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.






న్యూ ఫొటో లుక్: ప్రియాంక జవాల్కర్

# 'బిగ్‌బాస్' అమర్‌దీప్, సుప్రీత జంటగా...

బిగ్‌బాస్ ఫేమ్ అమర్‌దీప్‌చౌదరి హీరోగా, నటి సురేఖావాణి కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా నూతన చిత్రం ప్రారంభమైంది.. మహర్షి కూండ్ల సమర్పణలో ఎం3 మీడియా బ్యానర్‌పై మహా మూవీస్‌తో కలిసి ప్రొడక్షన్ నెంబ 2గా మహేంద్ర నాథ్ కూండ్ల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గురువారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి బసిరెడ్డి క్లాప్ ఇచ్చారు. ఏఎం రత్నం కెమెరా స్విచ్చాన్‌చేశారు.. వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు.. నిర్మాత మహేంద్రనాద్ కూండ్ల మట్లాడారు.. ఎం.3 బ్యానర్‌పై ప్రొడక్షన్



నెంబ2గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.,. అమర్‌దఈప్ చౌదరి, సుప్రిత జంటగా నటి స్తున్నారని తెలిపారు. ఇండియన్ సినిమాలో ఇంతవరకు ఎవరూ టచ్ చేయని పాయింట్ అన్నారు.. ఈచిత్రాన్ని మా దర్శకుడు ఎలా తీస్తాడు?.. సినిమా ఎలా ఉంటుంది? తర్వాత మాట్లాడతామని, కానీ సినిమా మాత్రం చాలా కొత్త పాయింట్‌తో ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మల్యాద్రి రెడ్డి మాట్లాడుతూ, మా లాంటి కొత్తవాళ్లని ఎం3 మీడియా ఎంతో ప్రోత్సహించిం దన్నారు. ఇంకా మాలాంటి కొత్తవాళ్లని, యంగ్ టాలెంట్ ఉన్నవాళ్లని ఎంకరేజ్ చేస్తూనే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో అమర్ చౌదరి, సుప్రిత, సీనియర్ హీరోయిన్ తేజస్వీ, గౌతమ్ కృష్ణ, సురేఖావాణి, కమెడియన్ రఘు, నటుడు, దర్శకఉడు తల్లాడ సాయికృష్ణ తదితరులు మాట్లాడారు.

# రొమాంటిక్ కామెడీతో 'మిస్ పర్ఫెక్ట్'

బిగ్‌బాస్ ఫేమ్ అభిజిత్ నటించిన వెబ్ సిరీస్ మిస్ పర్ఫెక్ట్ .. ఈ వెబ్‌సిరీస్‌లో లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీరోల్ చేశారు.. ఈ వెబ్‌సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు.. ఫిబ్రవరి 2 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మిస్ పర్ఫెక్ట్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.. ఈ సందర్భంగా ఈసిరీస్ హైలెట్స్‌ను హీరో అభిజీత్ అందించారు.. మిస్ పర్ఫెక్ట్ వెబ్‌సిరీస్‌లోతాను రోహిత్ అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నానని తెలిపారు. చాలా లేజీ పర్సన్‌గా కన్పిస్తానని, జీవితంలో ఎలాంటి లక్ష్యమంటూ ఉండదు. ఏదో డబ్బుకోసం ఉద్యోగం చేస్తుంటాడు కానీ, అదీ సీరియస్‌గా తీసుకోడని తెలిపారు. రోహిత్‌కు ఇష్టమైన విషయం ఒక్కటే వంట చేయటం అనానరు. అది మాత్రం శ్రద్ధగా చేస్తుంటాడని అన్నారు. రియల్ లైఫ్‌లో రోహిత్ లాంటి క్యారెక్టర్స్‌ను చాలా మందిని చూశానని, నా ఫ్రెండ్స్ కూడ అలాంటి వాళ్లు ఉన్నారని తెలిపారు. ఉద్యోగంలో ఇష్టంతో ఉండలేక .. బయటకు



వచ్చిన బిజినెస్‌తో రిస్క్ చేయలేక ఈ సంఘర్షణలో ఉండిపోతారని అన్నారు. ఎవరైనా ఉద్యోగం కాదని వేరే పనిచేయాలనుకఉంటే అది 30-36 ఇయర్స్‌లోనే చేయాలన్నారు. 40 దాటిన తర్వాత రిస్క్ చేయాలన్నాచేయలేరన్నారు. అపుడు ఇంకా బాధ్యతలు పెరిగిపోతాయన్నారు. నా రియల్ లైఫ్‌లో రోహిత్ తో కొంత పోల్చుకుంటూ గానీ, యాక్టర్‌గా నా కెరీర్ విషయంలో మాత్రం సీరియస్‌గా బాధ్యతలు పెరిగిపోతాయన్నారు. కార్యక్రమంలో నటి లావణ్య త్రిపాటి తదితరులు మాట్లాడారు.

# 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'కు విజయ్ దేవకొండ అభినందన

సుహాస్ హీరోగా నటించిన అంబాజీపేట మ్యారేజి బ్యాండును జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్‌మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఈచిత్రం ఈనెల 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా బిగ్ టికెట్ రిలీజ్‌ను స్టార్ హీరో విజయ్ దేవరకొండ చేతులమీదుగా నిర్వహించారు.. ఈ




సినిమాను చూసిన ఆయన చాలా బాగుందంటూ అభిందనలు తెలిపారు. ఇదొక స్పెషల్ మూవీ అని, తప్పకుండా ఘనవిజయం సాధిస్తుందని తెలిపారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, బిగ్‌టికెల్ లాంచ్ చేయటం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మంచి సినిమా ప్రమోషన్‌లో భాగమవటం హ్యాపీగా ఉందన్నారు. ఈసినిమా టీజర్ దగ్గర నుంచి ఒక ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తూ వచ్చిందన్నారు. ఈ మూవీ టీంలోని ప్రతి ఒక్కరూ నాకు దగ్గరి వాళ్లన్నారు.

**గీతానంద్, నేహా సోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం గేమ్ ఆన్.. సీనియర్ నటుడు మధుబాల, ఆదిత్యమీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రలు పోషించారు.. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై , రవికస్తూరి ఈసినిమాను నిర్మించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఫిబ్రరి 2న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల అవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ , ట్రైలర్, పాటలకు మంచి స్పందన వస్తోంది.. సినిమా రిలీజ్ సందర్భంగా హీరో గీతాసింగ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

ఇదొక యూనిక్ స్టోరీ.. రెగ్యులర్‌గా కాకుండా డిఫరెంట్‌గా చేయాలని ప్రయత్నించాం.. హీరో లూజర్ నుంచి విన్నర్‌గా ఎలా మారాడు.. అనేది ఆసక్తికరంగా ఉంటుంది. దీనిలో భాగంగా ఉండే టాస్కులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి.. డైరెక్టర్ దయానంద్ మా

## గొప్ప హిట్ అవుతుంది.



తమ్ముడు కావటంతో స్క్రిప్టు విషయంలో ఇద్దరం బాగా డిస్కస్ చేసుకునే వాళ్లం.. మేమిద్దం కలిసిచాలా షార్ట్‌ఫిల్మ్ చేశాం... తమ్ముడు స్టోరీ రాస్తే నేను యాక్ట్ చేసే వాడిని. అలా మా ఇద్దరి మధ్య మంచి బాండింగ్‌తోపాటు సింక్ ఉడేద.. ఈసినిమా విషయంలో మాకు ఆ ఎక్స్‌పీరియన్స్ బాగా ఉపయోగపడింది. రియల్ టైం సైకలాజికల్‌గా సాగే ఈసినిమాతో ప్రేక్షకులు గేమ్ వర్ల్డ్‌లోకి వెళ్లిపోతారు.. యాక్షన్ సీక్వెన్స్‌లు కూడ చాలా కొత్తగాఉంటాయి.. నేహా సోలంకి, నాకు మధ్య ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ బాగుంటుంది.. ఆమె కూడా ఇందులో కీరోల్ చేసింది.. సీనియర్ ఆర్టిస్టులు మధుబాల గారు, శుభలేఖ సుధాకర్, ఆదిత్యమీనన్ వంటివార్లు ఇందులో నటించటం సినిమా నెక్స్ట్ లెవల్‌కు వెళ్లింది.. మధుబాల గారు ఇప్పటివరకు కన్పించని కొత్త క్యారెక్టర్‌లో కన్పిసానతరు. ఇందులో క్రేజీ బ్యాక్ స్టోరీ ఉంటుంది.. ప్రేక్షకరులు ఎవరూ ఊహించలేరు అనేతంగా ఉంటుంది.. ఆదిత్యామీనన్ గారు గ్రేషేడ్‌లో కన్పిస్తారు.. శుభలేఖ సుధాకర్‌గారు మా తాత పాత్రలో ఇన్‌స్పైరింగ్ చేయనున్నారు.గత మూడు రోజులుగా వేస్తున్న ప్రీమియర్స్‌కు మంచి స్పందన వస్తోంది.. యంగ్ ఏజ్ నుంచి

# 'మార్కెట్ మహాలక్ష్మి' పోస్టర్

కేరింత..మూవీ ఫేమ్ హీరో పార్వతీశం, నూతన పరిచయం హీరోయిన్ ప్రణీకాన్వికా జంటగా నటిస్తున్నచిత్రం మార్కెట్ మహాలక్ష్మి... విఎస్ ముఖేష్ యువ దర్శకత్వంలో , ప్రొడ్యూసర్ అఖిలేష్ కలారు నిర్మించారు. బి2పి స్టూడియోస్ ద్వారా తెరకెక్కిన ఈచిత్రంలో హర్షవర్ధన్, మహబూబ్ బాషా, ముక్కు అవినాష్ నటించారు. ఈమూవీ కాన్సెప్ట్ పోస్టర్‌ను దర్శకుడు, రైటర్ బివిఎస్ రవి ట్విట్టర్ ద్వారా డిజిటల్ లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గతగంలో



హీరో పార్వతీశం తన మూవీస్‌లో ప్రేక్షకులను అలరించారని తెలిపారు. ఈచిత్రం మంచి సక్సెస్ అందుకోవాని టీంకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. దర్శకుడు విఎస్ ముఖేష్ మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీకి కొత్తవాళ్లు ఎవరు వచ్చినా మొదటగా వెల్కమ్ చెప్పి ప్రోత్స హించేవారిలో బివిఎస్ రవిగారు ఒకరు అని అనానరు. మా కాన్సెప్ట్ మోషన్ పోస్టర్ రిలీజ్ చేయమని అడగ్గానే, ఒకే చెపఇ్ప మా టీమ్‌కు బ్లెస్సెస్ చెప్పించనందుకు చాలా సంతోషం అన్నారు.

# నేటినుంచి విశాఖలో రెండోటెస్ట్



**న్యూఢిల్లీ:** ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా విశాఖ వేదికగా శుక్రవారంనుంచి భారత్ ఇంగ్లండ్ రెండోటెస్టు మొదలవుతోంది. సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తుందనుకున్న టీమిండియాకు తొలిటెస్టులో బిగ్‌షాక్ తగిలింది. సీనియర్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా గాయాలతో రెండోటెస్టుకు దూరం అయ్యారు. ఈక్రమంలో యువ బ్యాటర్లతో రోహిత్‌శర్మ జట్టు ఆటతీరుపై ఆసక్తిపెరిగింది. సీనియర్ మాజీక్రికెటర్ హర్భజన్‌సింగ్ రెండోటెస్టులో భారత తుదిజట్టును అంచనావేసాడు. రజత్ పటీదార్‌ను కాకుండా సర్ఫరాజ్‌ఖాన్ జట్టులోకి వస్తాడని అన్నారు. జడేజాస్థానంలో వాషింగ్టన్‌సుందర్ తుదిజట్టులో చోటు సాధిస్తాడన్నాడు. కోహ్లీస్థానంలో రజత్, రాహుల్‌ప్లేస్‌లో సర్ఫరాజ్, జడేజా స్థానంలో సుందర్, సౌరభ్‌కుమార్‌లు జట్టులోకి వచ్చారు. హర్భజన్ అంచనాజట్టులో రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్‌ఖాన్, వాషింగ్టన్‌సుందర్, కెఎస్‌భరత్, అక్షర్‌పటేల్, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, కుల్దీప్ యాదవ్,మ హ్మద్‌సిరాజ్‌లుగా అంచనావేసాడు. అయితే భారత్ సెలక్షన్‌కమిటీ జట్టు ప్రకారంచూస్తే రోహిత్‌శర్మ జైస్వాల్, రజత్‌ఫటీదార్, శుబ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్‌ఖాన్, కెఎస్‌భరత్, ధృవ్‌జురెల్, వాషింగ్టన్‌సుందర్, సౌరభ్‌కుమార్, కుల్దీప యాదవ్, అక్షర్‌పటేల్, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్‌సిరాజ్, జస్‌ప్రీత్‌బుమ్రా, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్‌లుంటారు.



## అండర్19 ప్రపంచకప్‌లో
# యువభారత్ రికార్డ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా గడ్డపై జరుగుతున్న అండర్ 19 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు దూసుకుపోతోంది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోమూడు విక్టరీలు సాధించింది. 200 పరుగుల తేడాతోనే మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గింది. దాంతో టోర్నీ చరిత్రలో ఈఫీట్‌సాధించిన తొలిజట్టుగా యువభారత్ రికార్డుసాధించింది. సూపర్‌సిక్స్‌లోభాగంగా న్యూజిలాండ్‌పై ముషీర్‌ఖాన్ వరుసగా రెండో సెంచరీతో చెలరేగాడు. అనంతరం బౌలర్లు సైమీకకుమార్ పాండే 19 పరుగులిచ్చి నాలుగు వికెట్లు, రాజ్ లింబ్లానీ 17 పరుగులిచ్చి రెండు వికెట్లుతో విజృంభిం చడంతో కివీస్‌ను 214 పరుగుల తేడాతో మట్టికరిపించింది. అండర్19 ప్రపంచకప్‌లో ఉదయ్ సహారన్ నాయకత్వంలోని భారత జట్టు ఆల్‌రౌండ్‌షోతో రఫ్పాడిస్తోంది. తొలుత బ్యాటుతో బాదేసి తర్వాత బంతితో ప్రత్యర్థిజట్లపనిపడుతోంది. ఐర్లాండ్‌పై 201 పరుగుల తేడాతో గెలిచింది. పసికూన అమెరికాను ఒక ఆట ఆడేసింది. 201పరుగుల తేడాతో గెలిచింది. ఫేవరేట్ కివీస్‌పై విజయంతో టీమిండియా గ్రూప్ ఏలో టాప్‌లో ఉంది. ఇక శుక్రవారం జరిగే పోరులో ఉదయ్ సహారన్‌సేన నేపాల్‌ను ఢీకొంటోంది. ఆమ్యాచ్‌లో గెలిస్తే ఎనిమిది పాయింట్లతో సెమీస్‌కు మరింత చేరువైంది. ఇక నాలుగు మ్యాచ్‌లో మూడు సెంచరీలు, ఒక అర్థసెంచరీ బాదిన ముషీర్‌ఖాన్ 325 పరుగులతో టోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్ ఉదయ్ సహరన్ 208 పరుగులతో ఐదోస్థానంలో ఉన్నాడు. ఇక బౌలర్ల జాబితాలో స్పిన్నర్ సౌమీ పాండే 12 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు.

## ప్రోలీగ్ హాకీ టోర్నీకోసం
# భారత్ హాకీటీమ్ రెడీ



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ హాకీ ప్రొలీగ్‌కోసం హాకీ ఇండియా శక్తివంతమైన టీమ్ తయారుచేసింది. భువనే శ్వర్, రూర్కెలాలో జరిగే ఈ టోర్నీకోసం 24 మందితోకూడిన పురుషుల బృందాన్ని ఎంపిక చేసింది. ఇద్దరు గోల్‌కీపర్లు, ఏడుగురు డిఫెం డర్లు, ఎనిమిది మంది మిడ్‌ఫీల్డర్లు, ఏడుగురు ఫార్వర్డ్స్‌తో కూడినస్క్వాడ్‌ను గురువారం ప్రకటించింది. హర్మన్‌ప్రీత్‌సింగ్ కెప్టెన్‌గా, హార్ధిక్‌సింగ్ వైస్ కెప్టెన్‌గా ఉన్న ఈ బృందంలో హరిజీత్‌సింగ్ హుందాల్, విష్ణుకాంత్‌సింగ్‌లు చోటు దక్కించుకున్నారు. లీగ్‌లో టీమిండియా బలమైన స్పెయిన్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, ఐర్లాండ్‌తో తలపడనుంది. పారిస్ ఒలింపిక్స్ నేపథ్యంలో నెదర్లాండ్స్‌కు చెందిన హెర్మన్ క్రూయిస్ ఈమేధ్యే హైపెర్ఫార్మెన్స్ కోచ్‌గా నియ మించారు. పూర్తి జట్టుపరంగాచూస్తే గోల్ కీపర్లుగా శ్రీజేష్‌పరట్టు రవీంద్రన్, కృష్ణన్ బహుదూర్‌పాఠక్‌లుంటారు. డిఫెండర్లుగా జర్మన్‌ప్రీత్‌సింగ్, సుమత్ జుగ్‌రాజ్‌సింగ్, అమిత్ రోహిదాస్, హర్మన్‌ప్రీత్‌సింగ్, వరుణ్‌కుమార్, సంజయ్, విష్ణుకాంత్‌సింగ్‌లుంటారు. మిడ్ ఫీల్డర్లుగా హార్ధిక్‌సింగ్, వివేక్‌సాగర్‌ప్రసాద్, మన్‌ప్రీత్‌సింగ్, నీలకంఠ శర్మ, షంషేర్‌సింగ్; రాజ్‌కుమార్‌పాల్, రవిచంద్రసింగ్‌లుంటారు. ఫార్వార్డ్స్‌గాఈ లలిత్‌కుమార్ ఉపాధ్యాయ్, మందీప్‌సింగ్, గుర్జంత్‌సింగ్, సుఖ్‌జీత్‌సింగ్, అభిషేక్, ఆకాశ్‌దీప్‌సింగ్, అరైజీత్‌సింగ్‌లు ఎంపికయ్యారు. తొలి ఎడిషన్‌లో భువనేశ్వర్‌లో ఫిబ్రవరి 10నుంచి 16వ తేదీవరకూ మ్యాచ్‌లు జరుగుతాయి. తొలిమ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్‌సేన స్పెయిన్‌తో ఉంటుంది. తర్వాత ఫిబ్రవరి 19 నుంచి రూర్కెలలో టోర్నీ ఉంటుంది. ఫిబ్రవరి 25న ఫైనల్ మ్యాచ్‌జరుగుతుంది.




## టెస్ట్‌సిరీస్‌లో టీమిండియాకు
# గాయాల బెడద

### మూడోటెస్టుకు అయినా జడేజా రాక కష్టమే!

**న్యూఢిల్లీ:** స్వదేశంలో ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియాకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. గాయాలకారణంగా కీలక ఆటగాళ్లు ఒక్కొక్కరుగా ఈ సిరీస్‌కు దూరం అవుతున్నారు. తొలి టెస్ట్ సందర్భంగా గాయపడిన స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా మూడో టెస్టుకు కూడా దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. జడు గాయం తీవ్రమైనదని పూర్తిగా కోలుకునేందుకు కనీసం నాలుగునుంచి ఎనిమిది వారాల సమయం పడుతుందని తెలిపింది. జడ్డూ ఒకవేళ రాంచీలో జరిగే నాలుగోటెస్టునాటికి కోలుకుంటే అది అద్భుతమేనని చెపుతున్నారు. మరోవైపు మూడోటెస్ట్‌నుంచ ఇ అందుబాటులో ఉంటాడనుకున్న స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీనుంచి కూడా ఇప్పటివరకూ ఎలాంటి సమాచారం లేదనితెలుస్తోంది. కోహ్లీప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్లు వినవస్తోంది. విరాట్‌నుంచి సమా చారం లేకనే మూడుటెస్టులకోసం టీమిండియా జట్టు ప్రకటన వాయిదాపడింది. స్టార్‌పేసర్ మహ్మద్ షమీ రికవరీపైనా అప్‌డేట్‌లేదు. పరిస్థితినిచూస్తే షమీ మొత్తం సిరీస్‌కే అందుబాటులో వచ్చేలా లేదు. చికిత్సకోసం షమీ లండన్‌లో ఉన్నాడు. తొలిటెస్టులో గాయపడిన ఆటగాడు కెఎల్‌రాహుల్ మాత్రం మూడో టెస్టునుంచి అందుబాటులోకి వస్తున్నట్లు ఎన్సీఏ వర్గాలుచెపుతున్నాయి. రెండో టెస్టుకు వేదిక అయిన వైజాగ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందని అంచనావేస్తున్న భారత్ ఈ మ్యాచ్‌లో భారీ ప్రయోగాలకు శ్రీకారంచుడుతోంది. ఈమ్యాచ్‌లో టీమిండియా నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగనుంది. ఇదే జరిగితే టీమిండియా బుమ్రా ఒక్కడితో బరిలోకి దిగి సిరాజ్‌ను బెంచ్‌కు పరిమితంచేస్తుంది.

# బడ్జెట్‌ప్రసంగంలో ప్రజ్ఞానంద్ ప్రస్తావన



**న్యూఢిల్లీ:** యువతక్రీడల్లో కొత్త అధ్యాయాలు సృష్టిస్తున్నందుకు దేశం గర్విస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2023లో ప్రస్తుతప్రపంచ చెస్ ఛాంపియన్ కార్ల్‌సన్‌కు భారత్‌నంబర్‌వన్ ఆటగాడు ప్రజ్ఞానంద గట్టిపోటీ నిచ్చాడని కొనియాడారు. మధ్యంతర బడ్జెట్ నప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి క్రీడారంగంపై పలు విషాలు మాట్లాడారు. మనయువత క్రీడల్లో కొత్త రికార్డులు నెలకొల్పుతున్నందుకు దేశం గర్విస్తోం దని 2023లో ఆసియా ఆసియా పారాగేమ్స్‌లో మన ఆటగాళ్లు అత్యధిక పతకాలు సాధించారని అన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నదని ప్రపంచ చెస్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌లో ప్రజ్ఞానంద మాగ్నస్ కార్ల్‌సన్‌కు గట్టిపోటీ ఇచ్చారు. 20109లో దేశంలో చెస్ గ్రాండ్‌మాస్టర్లు 20 మంది ఉండగా 2023లో ఆ సంఖ్య 80కి చేరిందని కేంద్ర మంత్రి అన్నారు. 2024లో టాటా స్టీల్‌చెస్ టోర్నీలో చైనా ఆటగాడు లిరెన్‌ను ఓడించిన ప్రజ్ఞానంద విశ్వనాథన్ ఆనంద్‌ను అధిగమించి భారత నెంబర్‌వన్ ర్యాంకు ఆటగాడిగా నిలిచాడు. 12 ఏళ్లకే గ్రాండ్‌మాస్టర్ అయిన ఆతడు ప్రపంచంలో రెండో అతిపిన్న వయస్కుడైన గ్రాండ్ మాస్టర్‌గా రికార్డుసాధించాడు. భారతక్రీడాకారులు 2023 ఆసియాగేమ్స్‌లో 107 పతకాలు ఆసియా పారాగేమ్స్‌లో 111 పతకాలను సాధించి సత్తాచాటాడు.

# పన్ను శ్లాబులు యధాతథం..


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎన్నికల ముందు తాత్కాలిక బడ్జెట్‌లో పన్ను విధానాల్లో మార్పుల జోలికి ఆర్థిక మంత్రి వెళ్లలేదు. ఆదా యపు పన్ను కొత్త విధానంలో వారికి రూ.7 లక్షల వరకు ఎటువంటి పన్ను ఉండదని పునరుద్ఘాటిం చారు. ఇది 2013-14లో రూ.2.2 లక్షలుగా ఉందని గుర్తుచేశారు. కార్పొరేట్ పన్నును దేశీయ కంపెనీలకు 30శాతం నుంచి 22 శాతా నికి, కొన్ని రకాల తయారీ రంగ సంస్థలకు 15శాతానికి తగ్గించినట్లు వెల్లడించారు. ప్రజల సగటు వాస్తవిక ఆదాయం 50శాతం పెరిగి నట్లు చెప్పారు. ప్రత్యక్ష పన్ను లకు సంబంధించి వివాదాస్పద డిమాండ్ నోటీసులు అందు కొన్న వారికి ఊరటనిచ్చారు. 2009-10 మధ్య రూ.25వేల వరకు విలువైన డిమాండ్ నోటీసులను ఉపసంహరిచుకొన్నారు. 2010-11 నుంచి 2014-15 ఆర్థిక సంవత్సరాల మధ్య రూ.10వేల వరకు చెల్లించా లని జారీ అయిన నోటీసులను రద్దుచేశారు. దీంతో



దాదాపు కోటి మంది లబ్ధి పొందనున్నట్లు ఆమె తెలి పారు. వ్యాపారాలను సరళతరం చేయడానికి ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ఆదాయపు పన్ను రిఫండ్ సమయాన్ని తమ ప్రభుత్వం గణనీయంగా తగ్గించిందని ఆర్థిక మంత్రి వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పన్ను వసూళ్ల రూ.26.02 లక్షల కోట్లుగా అంచనా వేసినట్లు నిర్మ లమ్మ తెలిపారు. జిఎస్‌టి పన్ను బేస్ రెండింతలు పెరిగిందని, ఈ యేడాది జిఎస్‌టి నెలవారీ సగటు వసూళ్ల దాదాపు రెట్టింపు పెరిగి రూ.1.66 లక్షల కోట్లకు చేరుకుందని సీతా రామన్ తెలిపారు. దిగుమతి సుంకాలతో సహా ప్రత్యక్ష, పరోక్ష పన్నులలో పన్ను రేట్లలో ఎట ువంటి మార్పులు ఉండబోవని పేర్కొన్నారు. చివరిగా సామాన్య పన్ను చెల్లింపుదారులు ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న పన్ను మినహాయింపు పెంపు అంశాన్ని నిర్మలమ్మ తోసిపుచ్చారు. ఆదాయపు పన్ను శ్లాబులు యధాతథంగా కొనసాగుతాయని తేల్చి చెప్పారు. అయితే పన్ను చెల్లింపు విధానాన్ని రానున్న కాలంలో మరింత సులభతరం చేస్తామని వెల్లడించారు.

# మార్కెట్లపై ప్రభావం లేని బడ్జెట్

### సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని నష్టాలు



**ముంబయి, ఫిబ్రవరి 1:** ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ప్రభావం స్టాక్ మార్కెట్లపై ఎంతమాత్రం చూపించలేదు. బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు స్వల్పనష్టాలనే చవిచూసాయి. పార్లమెంటులో ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత బ్యాంకింగ్, ఆర్థిక, బీమారంగాల షేర్లు పెరుగుతాయని భావిం చారు. కానీ అంతంతమాత్రం గానే నడిచాయి. నిఫ్టీ 21,700 స్థాయికి దిగువననే నమోదుకాగా ఒకదశలో 21,832.95 పాయింట్లవద్ద నడిచింది. ఫిబ్రవరి ఫ్యూచర్స్ ఆప్షన్స్ సిరీస్ పరిమితులు ముగుస్తుం డటంతో సెన్సెక్స్ 106.81 పాయిం ట్లు నష్టపోయి 71,645.30 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 28.25 పాయింట్లు నష్టానికి 21,697.45 పాయింట్ల మధ్య ముగిసింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 0.40శాతం, స్మాల్‌క్యాప్ సూచి 0.22 శాతం నష్టపోయింది. మొత్తంగా చూస్తే మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంక్ సూచి 3.11 శాతం పెరిగింది. నిఫ్టీ ఆటో సూచి 0.53శాతం, నిఫ్టీ బ్యాంకు సూచి 0.42శాతం నిఫ్టీ 50 సూచీల్లో పెరుగుదల నమోదుచేసాయి. అలాగే మీడియా సూచి 1.09శాతం, మెటల్ సూచి 1.03శాతం, నిఫ్టీ రియాల్టీసూచి 0.94శాతం నష్టపోయా యి. బడ్జెట్‌లో ఆర్థిక లోటు 5.1శాతంగా ఉంటుందని అంచనా వేసారు. అంతేకాకుండా మార్కెట్ల నుంచి 14.13లక్షల కోట్లు సమీకరిం చాలని, నికరంగా 11.75 లక్షల కోట్లు సమీకరిం చాలని బడ్జెట్‌లో పొందుపరిచారు. అలాగే క్యాపెక్స్‌పై 11 లక్షల కోట్ల వరకూ ఖర్చు చేయాలని నిర్ణయించడం వల్ల నిరుద్యోగ సమస్యకు విరుగుడు కనిపిస్తుందని, ఉపాధి కల్పన పెరిగి మౌలికవసరుల రంగం వృద్ధిలోకి వస్తుందని చెపుతున్నారు. మొత్తంగాచూస్తే కేవలం తాత్కాలిక బడ్జెట్ కావడం వల్లనో ఏమో కానీ నిర్మలమ్మ బడ్జెట్ ఇన్వెస్టర్లు, కార్పొరేట్లకు అంతగా రుచించలేదని తెలుస్తోంది.

# ప్రపంచమార్కెట్లతో పోటీకోసం ఎంఎస్ఎంఇకి శిక్షణ

**ముంబై, ఫిబ్రవరి 1:** ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా ఎంఎస్ఎంఇలకు శిక్షణ అందించాలని కేంద్రం నిర్ణయించింది. ఇది చిన్నపరిశ్రమల ఆదా య వృద్ధిని సులభతరం చేయడం ముఖ్యమని సీతారామన్ అన్నారు. పెట్టుబడి అవసరాలను తీర్చడానికి, ప్రభుత్వం ఆర్థిక రంగాన్ని సిద్ధం చేస్తుందని నిర్మలమ్మ పేర్కొన్నా రు. ఇదే క్రమంలో అంగన్ వాడీలు, ఆశావర్కర్లకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపచేస్తు న్నట్లు నిర్మలమ్మ పేర్కొన్నారు. అలాగే 9-18 యేళ్ల బాలికలు సర్వైకల్ కేన్సర్ బారినపడ కుండా ఉచితంగా టీకా సౌకర్యాన్ని అందిస్తామని పేర్కొన్నారు. అలాగే రూఫ్ టాప్ సోలార్ పాలసీ కింద కోటీ ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్న ట్లు బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. రానున్న 5 యేళ్లలో పిఎం ఆవాస్ యోజన కింద 2 కోట్ల నూతన ఇళ్లను నిర్మించనున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.




స్టార్టప్ ఇండియా కార్యక్రమం ద్వారా యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల్లో ఒడుదుడుకులు ఉన్నప్ప టికీ, భారత్ స్థిరత్వాన్ని కొనసాగిస్తోందని నిర్మలమ్మ పేర్కొన్నారు. 50యేళ్ల వడ్డీరహిత రుణ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వృద్ధితో రూ.1లక్షల కోట్ల కార్ప స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది దీర్ఘ కాలా నికి రుణాలను తక్కువ వడ్డీ, నిల్ వడ్డీరేట్లకు అందించబడుతుందని వెల్లడించారు. ఇది సూర్యో దయ డొమైన్‌లలో పరిశోధన, ఆవిష్కరణలను గణనీయంగా పెంచడానికి ప్రైవేట్ రంగాలను ప్రోత్సహిస్తుందన్నారు.

# అదానీ నికరలాభం రూ.1,888 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 1:** అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడోత్రైమాసికంలో నికరలాభాలు 1888 కోట్ల రూపాయ లుగా నమోదయింది. రాబడులు కూడా 6.5శాతం పెరిగాయి. మూడో త్రైమాసికంలో నికరలాభాలు రెండురెట్లు పెరిగాయని కంపెనీ ప్రకటిం చింది. బొగ్గుట్రేడింగ్, కొత్త ఎనర్జీ డివిజన్లపరంగా లాభాలు నమోద య్యాయి. కంపెనీ సమిష్టి నికరలాభం 1888 కోట్లుగా ఉంది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో 8.2 బిలియన్ డాలర్లుగా నమోదు చేసింది. రాబడులపరంగాచూస్తే, పన్నులు,తరుగుదలకు ముందు దాని బొగ్గు ట్రేడింగ్ బిజినెస్ 70శాతం పెరిగి 1464 కోట్లకు చేరింది. అదానీన్యూ ఎనర్జీ ఎబిడిటా 194 శాతం పెరిగి 673 బిలియన్ రూపాయలుగా నమోదయింది. భారీ మార్జిన్లు, పరిమాణంపరంగా బొగ్గుపరంగానే ఎక్కువవచ్చాయి. మొత్తం వ్యయంకూడా ఒకటిశాతం పెరిగాయి. రాబడులపరంగా చూస్తే 6.5శాతం పెరిగి 28,336 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. అదానీఎంటర్‌ప్రైజెస్‌తో కూడిన అదా నీ గ్రూప్‌కంపెనీలు హిండెన్‌బర్గ్ సర్వే నివేదికల తర్వా త భారీగా పెరిగాయి. కంపెనీ రాబడులు అంతకు ముందు 147బిలియన్ డాలర్లు ఆవిరిఅయినప్పటికీ మార్కెట్‌విలువలపరంగా వెంటనే రికవరీఅయ్యాయి. కంపెనీ షేర్లు ఇప్పటి కీ దిగువనే ఉన్నాయి.

# గోద్రెజ్ కన్స్యూమర్ షేర్లు జంప్

**ముంబై, ఫిబ్రవరి 1:** ప్రముఖ ఎఫ్ ఎంసిజి మేకర్ అయిన గోద్రెజ్ కన్స్యూమర్‌ప్రోడక్ట్స్ షేర్లు గురువారం భారీగా పెరిగా యి. దాదాపు 11శాతం పెరిగి ఆల్‌టైమ్‌గరిష్టానికి చేరుకున్నాయి. ప్రస్తుతం రూ.1,299 వద్ద ట్రేడయ్యా యి. కంపెనీ డిసెంబర్ త్రైమాసిక ఫలితాలు బాగా ఉండడంతో షేర్లలో పెరుగుదల కనిపి స్తోందని నిపుణులు చెబుతున్నారు. కంపెనీ తన ఆర్థిక ఫలితాలను బుధవారం విడుదల చేసింది. భారతీయ వ్యాపారంలో బలమైన వాల్యూమ్ పెరుగుదల కారణంగా గత యేడాది కాలంలో రూ.546 కోట్ల నుంచి 2024లో దాని ఏకీకృత నికర లాభం రూ.581 కోట్లకు పెరిగింది. అంటే 6.41శాతం వృద్ధి సాధించింది. కన్సాలిడేటెడ్ వాల్యూమ్ 8శాతం వృద్ధి నమోదు చేసింది. భారత దేశ వ్యాపార విభాగంలో గణనీయమైన పరిమాణంలో 12శాతం పెరుగుదల కనిపించింది. అమ్మకాలలో సంవత్సరానికి 9శాతంవృద్ధి నమోదుచేసింది. ఇండోనేషియా లో వాల్యూమ్, అమ్మకాలు వరుసగా 9శాతం, 8శాతం పెరిగాయి. లాటిన్ అమెరికా, సార్క్‌లలో అమ్మకాలు 45శాతం క్షీణించాయి.

# బడ్జెట్ సహా భారత్ ఆర్థిక వ్యవస్థ ఓకే: ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన బడ్జెట్ ప్రవేశపెట్టే అంకం పూర్తైంది. గతంలో మాదిరిగా కాకుం డా కేవలం గంట వ్యవధిలోనే కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని ముగించారు. అయితే దీని ప్రారంభానికి ముందు భారత ఆర్థిక వ్యవస్థపై ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశావహ కామెంట్స్ చేశారు. కొవిడ్-19 ప్రభావాన్ని ఇండియా పూర్తిగా అధిగమించినట్లు ఇంట ర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్, భారత ప్రభుత్వ మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ కెవి సుబ్రమణియన్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఆయా దేశాలు చేసిన ఖర్చు వల్ల ద్రవ్యోల్బణ సమస్య ఏర్పడినట్లు గుర్తుచేశారు. దీనికి తోడు వడ్డీరేట్లు తగ్గించడం వల్ల గ్లోబల్ ఎకానమీ ఇంకా కోలుకో లేదన్నారు. అయితే ఇండియా మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేస్తున్నట్లు చెప్పారు. 2024-25 బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ కనుక పెద్దమొత్తంలో మార్పులు ఉండకపోవచ్చన్నారు. 7.3 శాతం వృద్ధి రేటుకు అవకాశంతో ఆర్థిక వ్యవస్థ మంచి స్థితిలో ఉంది. కాబట్టి ప్రభుత్వం ఇప్పటి వరకు అనుసరించిన విధానాలవైపేమొగ్గుచూపుతుందని భావిస్తున్నట్లుతెలిపారు. అయితే మహిళల కోసం ఏవైనా చర్యలు తీసుకుంటే బావుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ధరలు దిగిరావచ్చు. ద్రవ్యలోటు తగ్గుముఖం పడుతోంది. కరెంట్ ఖాతా లోటు మంచి స్థితిలో ఉంది. ద్రవ్యోల్బణం కూడా అదుపులోనే ఉంది.



# వాణిజ్యం

## ఖాతాల్లో ఉన్న డబ్బుపై ఎలాంటి ప్రభావం ఉండదు: పేటిఎం

**ముంబై, ఫిబ్రవరి 1:** వినియోగదారుల నుంచి డిపాజిట్లు స్వీకరింకుండా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షల వల్ల తమ వార్షిక కార్యకలాపాల లాభంపై రూ.300-500 కోట్ల మేర ప్రభావం ఉంటుందని పేటికం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ (పిపిబిఎల్) గురువారం వెల్లడించింది. అయినప్పటికీ రానున్న కాలంలో కంపెనీ లాభదాయకతను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషి కొనసాగుతుందని తెలిపింది. తాజా వ్యవహారంపై పేటిఎం బ్రాండ్ మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ వివరణ ఇచ్చిం ది. (ఒసిఎల్) ఆర్థిక సేవల సంస్థగా ఒసిఎల్ కస్టమర్లకు వివిధ చెల్లింపుల సాధనాలను అందిస్తోంది. అందుకోసం పేటిఎం పేమెంట్స్ సహా పలు బ్యాంకులతో కలిసి పనిచేస్తోంది. తాజా ఆంక్షల నేపథ్యంలో మా పథకాలు, ప్లాన్లనన్నింటినీ ఇతర భాగస్వామ్య బ్యాంకులకు బదిలీ చేస్తాం. ఇకపై పిపిబిఎల్‌తో కాకుండా కేవలం ఇతర బ్యాంకులతో మాత్రమే పని చేస్తాం అని తెలి పింది. ఆర్‌బిఐ ఆదేశాలను అమలు



చేసేందుకు పిపిబిఎల్ అన్ని రకాల చర్యలు తీసుకుంటోంద ని వెల్లడించింది. ఆర్‌బిఐ తాజా ఆంక్షల వల్ల పొదుపు ఖాతాలు, వ్యాలెట్లు, ఫాస్టాగ్, ఎన్‌సి ఎంసి ఖాతాల్లో ఉన్న డిపాజిట్లపై ఎలాంటి ప్రభావం ఉండదని ఒసిఎల్ స్పష్టం చేసింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న సొమ్మును నిస్సంకోచంగా వినియోగించుకోవచ్చని తెలి పింది. ఆన్‌లైన్‌లో వ్యాపారులకు సేవలందించే పేటిఎం పేమెంట్ గేట్‌వే బిజినెస్ ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతుందని వెల్లడిం చింది. పేటిఎంక్యూఆర్, పేటిఎం సౌండ్‌బాక్స్, పేటిఎం కార్డ్ మెషీన్ కార్యకలాపాలు కూడా యధావిధిగా కొనసాగుతాయని పేర్కొంది. రుణ మంజూరు, బీమా పంపిణీ, ఈక్విటీ బ్రోకింగ్ సేవలతో పిపిబిఎల్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు 2024 ఫిబ్రవరి 29 తర్వాత నుంచి డిపాజిట్ల ను స్వీకరించకూడదని ఆర్‌బిఐ ఆదేశించిన విషయం విదితమే. వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా అప్పటి నుంచి చేయకూడదని స్పష్టం చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14

# యదేచ్ఛగా గంజాయి అక్రమ రవాణా!

యడ్లపాడు, ఫిబ్రవరి 1, పభాతవార్త : జాతీయ రహదారిపై సరిగాఅయిన నిఘాలేక పోవటం వల్ల యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతూనే ఉన్నారు. వారికై వారు ప్రమాదం జరిగితేనో లేక ఏదైనా ఇబ్బందులు వల్ల బయట పడటం తప్ప వారు దొరికిన పాపాన పోలేదు. గతంలోనూ కారు పంచర్ కావటంతో జాతీయ రహదారి నుండి సర్వీస్ రోడ్డులోకి దిగి ప్రక్కనే ఉన్న బ్రిక్స్ కంపెనీలో కారును వదిలి ఇరువురు యువకులు పరారైన సంఘటన చోటుచేసు కుంది. నేడ అదే పరిస్తితి వారు బైకుల మీద నుండి పడిపోవటం వల్ల వారు తీసుకువచ్చినవి బయట పడటం వల్ల వారు దొరికిపోతున్నారేగాని నిఘాల వల్ల ఎక్కడా దొరకటం లేదు. నిత్యం కొన్ని వేల వాహనాలు జాతీయ రహదారిపై ప్రయాణించుతూ ఉంటాయి. అయినా వాటిపై నిఘా గాని లేదా చెక్ పోస్టులు ఏర్పాటుచేసి గాని పూర్తిస్దాయిలో నిఘా లేకపోవటం ఇందుకు ప్రధాన కారణం. అంతే కాకుండా సుదూర ప్రాంతాలకు వెళ్ళే వాహనల డ్రైవర్లు ఏవిధమైన స్తితిలో ఉన్నారో అన్న విషయాలను గుర్తించటం లేకపోవటం ప్రధాన సమస్యగా మారుతు ంది. ఎక్కువగా జరుగుతున్న ప్రమాదాలు ప్రధానంగా మధ్యం సేవించటమే నని ప్రమాదాలు జరిగినప్పుడు తెలుస్తుంది. గతంలో కారులో ఏముందోనని డోర్ తెరచి ఉండగా ప్యాకెట్లు కనిపించటంతో వెంటనే స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వటం జరిగింది. రాజమండ్రీ నుండి చిలకలూరిపేట వైపు వెళుతుందని, అయితే కారు చాయిస్ నెంబరు మాత్రం చెన్నైదిగా చూపుతుందని, కారులో రెండు కిలోల బరువు కలిగిన గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని, వీటి బరువు మొత్తం 240 కేజీలవరకు ఉంటుందన్నారు. వీటి విలువ సుమారు ఒక కోటీ ఇరవై లక్షల వరకు ఉంటుందన్న అనుమానం వ్యక్తపరిచారు. అదే తరహాలో నేడు సీలేరు నుండి హైదరాబాదుకు నూతన విధానంలో బైకులపై యువకులు యదేచ్ఛగా 107కిలోలు బరువు కలిగిన గంజాయి తరలించుతున్నారంటే వారిని



ఎవరూ గుర్తించకపోవటం వారు సుమారు సీలేరు నుండి చిలకలూరిపేట వరకు అయిద వందల కిలోమీటర్లు ప్రయాణించినా వారిపై ఎవరికీ ఎటువంటి అనుమానం రాకపోవటం వారిని ఎవరూ ఎక్కడా ప్రశ్నించకపోవటం వల్లనే ఇటు వంటి అక్రమరవాణాలకు వీరు తెరలేపటం జరిగింది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించవల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇటువంటి వారిపై నిత్యం జాతీయ రహదారిపై నిఘా ఏర్పాటుచేసి పర్యవేక్షణ ఉండే విధంగా ప్రభుత్వం ఇకనైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రూ.10లక్షలు విలువైన గంజాయి పట్టివేత : రూరల్ సిఐ

చిలకలూరిపేట, ఫిబ్రవరి1, ప్రభాతవార్త: నియోజకవర్గ పరిధిలోని తిమ్మాపురం జాతీయ రహదారిపై గంజాయి అక్రమరవాణా చేస్తున్న ఇద్దరు యువకులను పట్టుకొని వారి వద్దనుండి రూ10లక్షలు



విలువచేసే గంజాయిని స్వాధినం చేసుకున్నట్లు చిలకలూరిపేట రూరల్ సిఐ పి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసు వివరాలను వెల్లడించారు. ముద్దాయిలు గంజాయిని హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో వారిని పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన చింతలపూడి శివకుమార్, కిముడు శంకర్ దుప్పలవాడ వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ముగ్గురు పరారీలో ఉన్నట్లు, వీరివద్దనుండి 107 కిలోల గంజాయి స్వాధినం చేసుకున్నామని గంజాయి విలువ షుమారు 10లక్షల రూపాయిలు ఉంటుందని తెలిపారు. వీరివద్ద నుంచి రెండు మోటార్‌సైకిళ్లకూడా స్వాధిన పరుచుకున్నట్లు సిఐ పి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

చిలకలూరిపేట, ఫిబ్రవరి1, ప్రభాతవార్త: పట్టణంలోని చీరాలరోడ్‌లో ఉన్న ప్రగతి పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం, మరియు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ గోపాలం వెన్నెల మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడం, మరియు ర్యాలి నిర్వహించడం ద్వారా సమాజానికి ఓటు



హక్కు గురించి మంచి సందేశం తెలియచేసినట్లవుతందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా పాల్గొన్న లోక్‌సత్తా నేత మాదాసు భాను ప్రసాద్, వినియోగదారుల సంఘం పల్నాడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి మురికి పూడి ప్రసాద్‌లు మాట్లాడుతూ ఓటు కలిగి ఉండటంతో పాటు ఓటు హక్కును సద్వినియోగపరిచి నప్పుడే అది దేశ సంక్షేమానికి, భవిష్యత్‌కు ఉపయోగపడుతుందని తెలిపారు. ఓటు హక్కు కలిగిఉండి ఓటు వేయని వారివలన ప్రజాప్రతినిధులను ఎన్నుకునే కీలక పరిణామాలలో సమతుల్యత కోల్పోవడం వలన, అసమర్థులు పరిపాలన చేబట్టి దేశానికి నష్టం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విద్యార్థులకు వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరూ ఓటు హక్కును అమ్ముకోవద్దని తమ తల్లిదండ్రులకు, సమాజానికి, తెలియచేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు ర్యాలీగా స్కూల్‌నుండి బయలుదేరి గడియారస్దంభం వరకు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ గోపాలం శ్రీకాంత్, వినియోగ దారుల సంఘం పల్నాడుజిల్లా కార్యవర్గ సభ్యులు రవినాయక్, బాబి విక్రం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదం: ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు గాయాలు

యడ్లపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : అర్ధ రాత్రి అదీను అతివేగం..నిద్రావస్తలో ఉండే ప్రయాణికులు..వారి యోగ క్షేమాలే ప్రధానంగా చూసుకోవల్సిన వారు వారిఇష్టాను సారంగా వ్యవహరించటం వల్ల చివరికి వారి ప్రాణాలమీదకే తీసుకు వస్తున్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ సమీపంలోని జాతీయ రహదారి ఎన్‌ఎస్‌ఎల్ సమీపంలో ముందు వెళుతున్న లారీని అర్‌టీసి అద్దెబస్సు ఢీకున్న సంఘటన బుధవారం అర్ధరాత్రి సమయంలో చోటుచేసు కుంది.



సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముందు వెళుతున్న పైపుల లోడు లారీని వెనుక నుండి నెల్లూరు అర్‌టీసి డిపోకు చెందిన ఇంద్ర ఏసీ అద్దెబస్సు విజయవాడ నుండి నెల్లూరు వెళుతున్న సమయంలో ఢీకొనటం జరిగిం దని, ఇందులో ప్రయాణికులు 19మ ంది ఉన్నారని, వారికి స్వల్ప గాయాలు అయ్యాయని, డ్రైవర్ మాత్రం క్యాబిన్‌లో ఇరుక్కుపోవటంతో సిబ్బంది అంతా కలసి అతికష్టం మీద బయటకు తీసి వైద్యశాలకు తరలించటం జరిగిందన్నారు. ప్రమాద సమయంలో డ్రైవర్ చెవులలో హిర్ ఫోన్స్ పెట్టుకొని నిద్రవస్తులోకి చేరుకోవటమే ప్రధాన కారణమైందని, ప్రయాణికులు ఇదే తెలుపుతున్నారని తెలిపారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని తెలిపారు.

## మండలపాడు ఎమ్డీఓగా శ్రీనివాసరావు



యడ్లపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : మండలపాడు మండల పరిషత్ అధికారిగా వై శ్రీనివాసరావు గురువారం విధులలో చేరటం జరిగింది. ఎన్నికల నేపధ్యంలో నిర్వహించుతున్న బదిలీలలో బాగంగా ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం నుండి ఇక్కడకు రావటం జరిగింది. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన వై హనుమారెడ్డి ప్రకాశం జిల్లాకు బదిలీపై వెళ్లారు.

## అర్హతలేని వారికి దొడ్డిదారిలో ఉద్యోగం!?

పెదకాకాని, ఫిబ్రవరి. 1, ప్రభాతవార్త: పెదకాకాని శివాలయంలో వేదపారాయణ ఉద్యోగం నియామకం విషయంలో అర్హతలేని వ్యక్తికి దొడ్డిదారిలో ఉద్యోగ నియమాంకం చేయాలని, శివాలయఉన్నతఅధికారిప్రయత్నాలు చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. వేదపారాయణ ఉద్యోగనికి లక్షల్లో బేరం పెట్టి శివాలయంలో ఉద్యోగం నిర్వహిస్తున్న మేనల్లుడు అయిన సత్య అనే అర్హతలేని వ్యక్తికి ఉద్యోగం ఇవ్వాలని లాంఛప్రాయంగా ఈనెల మొదటివారంలో ఇంటర్వ్యూ



నిర్వహిస్తున్నారని దానికి ఉన్నత అధికారులు కుమ్మక్కై ఉద్యోగ ప్రకటన ఇవ్వటం గతంలో విదితమైన విషయమే ఈనెలలోనే ఉద్యోగఇంటర్వ్యూ జరగటానికి ప్రధాన కార్యాలయం అదనపు కమిసనర్, తిరుపతి ఆర్.జె.సి, కాకాని శివాలయం ఈవో తో పాటుగా కంతేటి త్రినాధకల్యాణ చందు శ్రీకాళహస్తి దేవాలయం అవ్వారి వెంకటరామకృష్ణ నెల్లూరు శ్రీరాజరాజేశ్వరి దేవాలయం నుండి ఈ ఇంటర్వ్యూ నిర్వహించుటకు కమిటిగా నియమించు బడ్డారు. గతంలో ఈనియమాంకంపై అవకతవకలు జరిగినట్టు పత్రికలో శీర్షికగా వచ్చినప్పటికి ఉన్నత అధికారులు ఏమాత్రం తగ్గకుండా ఫేక్ సర్టిఫికేట్ పెట్టి అర్హతలేని వ్యక్తికే ఉద్యోగం కట్టబెట్టే దిశగా ఉన్నత అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని క్రిందస్థాయి ఉద్యోగస్తులు, గ్రామస్తులు భావిస్తున్నారు. జనవరి. 31వతేదిన జరిగిన వేలం పాటల్లో కూడా బహిరంగంగావేలం వేస్తామనిచెప్పి, నాలుగు గోడల మధ్య వేలపాటలు నిర్వహించారని, ఈఉద్యోగం ఇంటర్వ్యూలు కూడా నాలుగుగోడల మధ్యరహస్యంగా కాకుండా బహిరంగంగా, లైవ్ కెమెరాలతో చేయవలసిందిగా, అలా చేస్తేనే అర్హతగలవారికి ఉద్యోగం వస్తుందని గ్రామస్తులు భావిస్తున్నారు. అర్హతలేని వారికి దొడ్డిదారిలో ఉద్యోగం వచ్చిన, వేద విద్య అదరణ సాంప్రదాయాలు తగ్గిపోయి క్రమంగా దొంగపండితులు చేరి అసలకే సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రమాదం ఉందని భక్తులు, గ్రామస్తులు వాపోతున్నారు.

## గ్రంథాలయాధికారికి సత్కారం

పెదకాకాని, ఫిబ్రవరి. 1ప్రభాతవార్త: పెదకానిగ్రంధాలయాన్ని అభివృద్ధి చేసినందుకు 75వ గణతంత్రదినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి,



జిల్లాగ్రంధాలయసంస్థరాజకుమారి ఇరువురి చేతుల మీదగా ఉత్తమగ్రంథాలయాధికారిగా వేముల విజయ్‌కుమార్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా గ్రంథాలయాధికారి విజయ్‌కుమార్‌ని ప్రభుత్వఅధికారులు ,రాజకీయపార్టీనాయకులు పెదకాకాని గ్రామస్తులు పూలమాలలతో, పుష్పగుచ్చాలతో, దుశాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది, ఈకార్యక్రమంలో లింగంగుంట కిశోర్, పాటిబండ్ల మంత్రయ్య, లింగంగుంట రవి, బండ్లమూడి ప్రవీణ్‌కుమార్, మద్దాల ఎలియ, బంగారు అశోక్, సంకురి వందు, సంగుల జయప్రకాష్, కారుమంచు ఏసొబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిన్నారికి స్థానం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : అసాధారణ ప్రతిభతో పట్టణానికి చెందిన రెండు సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారి దేసు వేదాన్ష్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు సాధించారు.



పట్టణానికి చెందిన బంగారు వ్యాపారి దేసు శేఖర్ మనుమడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. అవినాష్ - వైష్ణవి కుమారుడు వేదాన్ష్. ఐబిఆర్‌హెచివర్ కార్యక్రమంలో భాగంగా 20 జంతువులు, 20 పళ్ళు, 15 శరీర అవయవాలు, 12 మంచి అలవాట్లు, 27 స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు, 30 నివాస గృహ వినియోగ వస్తువులు, ఆంగ్ల అక్షర మాలిక, 25 రకాల చర్యలను వేదాన్ష్ నిర్దేశించిన సమయంలో పూర్తి చేసి రికార్డు సాధించాడు.

## అనీల్‌కుమార్ యాదవ్ ఎంపిక చారిత్రాత్మక నిర్ణయం : మంత్రి అంబటి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : నరసరావుపేట ఎం.పి.గా అనీల్‌కుమార్ యాదవ్ ఎంపిక చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. మాజీ ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు పార్టీని వీడి వెళ్ళడం దుర్మార్గమన్నారు. ఇలాంటి నిర్ణయాలు



సరైనవి కావన్నారు. బిసిలందరూ ఐక్యంగా అనీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించుకోవాలన్నారు. ఎందరో ప్రముఖుల చరిత్ర కలిగిన పార్లమెంట్ స్థానానికి వైకాపా బిసిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ధైర్యం, సమర్థత సిఎం వై.ఎస్.జగన్‌కు విశ్వాసపాత్రుడు, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన అనీల్‌కు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో క్రేజ్ ఉందన్నారు. లావు శ్రీకృష్ణదేవరాయలుకు సంబంధించి ఎం.పి.గా గుంటూరు స్థానాన్ని కేటాయించారని తెలిపారు. అయినా ఆయన పార్టీని వీడిపోవడం అన్యాయంగా ఉందని మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటీ ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ పాల్గొన్నారు.

## టిడిపి ఇన్‌ఛార్జి కన్నా ప్రత్యేక పూజలు




రాజుపాలెం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : మండలంలోని బెల్లంకొండ అడ్డరోడ్డు వద్ద ఉన్న కొల్లూరు ప్రసన్నాంజ నేయస్వామి దేవాలయంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ గురువారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పి.పెద్దిరాజు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### టిడిపిలో చేరిన వైకాపా కుటుంబాలు...

పట్టణంలోని ఆటోనగర్ యూనియన్ అధ్యక్షులు షేక్.శిలార్, తోట రాజా ఆధ్వర్యంలో 22 కుటుంబాల వారు గురువారం తెలుగుదేశంపార్టీలో టిడిపి ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో ముస్తఫా, బాజీ, గౌస్, శివాజీ, సుభాని, రాము, జిలానీ, బాషా, అబ్దుల్ మేస్త్రీ, రబ్బాని తదితరులు ఉన్నారు. పార్టీలో చేరినవారికి కన్నా పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆటోనగర్‌లో మిత్ర ఆటో వర్కర్స్ యూనియన్ కార్యాలయాన్ని కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్లినేడి రామస్వామి, ఆతుకూరి నాగేశ్వరరావు, రామకృష్ణ, రాంబో బుడే, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.


## నియోజకవర్గంలో మాజీమంత్రి కన్నా పర్యటన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ గురువారం మండలంలోని గుజ్జర్లపూడి గ్రామంలో పర్యటించారు. ముందుగా



గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఇంటికి వెళ్ళి టిడిపి మేనిఫెస్టో గురించి వివరించారు. తెలుగుదేశం, జనసేన కూటమిని బలపరచాలన్నారు. రాష్ట్రంలో టిడిపికి విజయ అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. రానున్నది తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. సిఎంగా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌటా శ్రీనివాసరావు, భీమినేని వందనాదేవి, ఎల్లినేడి రామస్వామి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, సంధ్య, బుడే తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన మల్లీశ్వరి



పెదకూరపాడు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మల్లీశ్వరి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన నరసింహారావు బదిలీపై వెళ్ళారు. ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె ఎంపిపి బెల్లంకొండ మీరయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే సూపరింటెండెంట్‌గా సాల్మన్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ షరీఫ్, వైకాపా నేతలు కిషోర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## అలరించనున్న ప్రదర్శన

గుంటూరు విద్య, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : సూపర్ జోడి రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 4, ఆదివారం రాత్రి 9గంటలకు జీ టివిలో ప్రసారం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత ఆదివారం ప్రసారమైన సూపర్ జోడి మొదటి ఎపిసోడ్ నవ్వులు, భావోద్వేగాలు, అదిరిపోయే ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించిందని వెల్లడించారు. రెండో ఎపిసోడ్ కూడా ప్రతిభ, అందం, వినోదం సమ్మేళనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తుందని తెలిపారు. యాంకర్ ఉదయభాను వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్న ఈ షోకి అందాల తారలు మీనా, శ్రీదేవి విజయ్‌కుమార్‌తో పాటు ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘుమాస్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ముఖ్యఅతిధిగా హాజరుకానున్నట్లు వెల్లడించారు.

## తహశీల్దార్ నాంచారయ్యకు సన్మానం

కొల్లిపర, పిబ్రవరి 1 ప్రభాతవార్త: మండల తహశీల్ధార్ నాంచారయ్య తిరుపతి జిల్లాకు బదిలీ అయ్యారు. బదిలీని పురస్కరించుకుని మండల రెవిన్యూ అధికారులు, సిబ్బంది తహశీల్ధార్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్ధార్ నాంచారయ్య మాట్లాడుతూ కొల్లిపర తహశీల్ధార్‌గా కొల్లిపర మండలంలో పదవీ



బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు రెవిన్యూ అధికారులు అందించిన సహకారం తాను ఎప్పటికీ మరువనన్నారు. ఎఎస్‌ఓ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ నాంచారయ్య అంకిత భావంతో పనిచేసి పలువురు మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయర్స్ డిప్యూటి తహశీల్ధార్ జీవిఎస్‌ఎన్ మూర్తి, ఆర్‌ఐ శ్రీనివాసరావు, విఆర్‌వోలు, విఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లిపర ఎమ్డీఓగా విష్ణుప్రసాద్ బాధ్యతల స్వీకారం

కొల్లిపర, పిబ్రవరి 1 ప్రభాతవార్త: బదిలీలలో భాగంగా కొల్లిపర మండలానికి నూతన ఎంపీడీఓగా విష్టుప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. కృష్ణాజిలా రెడ్డిగూడెం మండలంలో పనిచేస్తున్న విష్టుప్రసాద్ బదిలీపై కొల్లిపర ఎంపీడీఓగా వచ్చారు. ప్రస్తుతం ఎంపీడీఓగా పనిచేస్తున్న విజయలక్ష్మీ ప్రకాశం



జిల్లా రేచర్ల మండలం బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ విష్టుప్రసాద్ మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి చేయటంలో తనవంతు కృషి చేస్తానన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఏఈ కె.రవిశంకర్, పరిపాలనాధికారి చంద్రమోహన్, ఈఓపిఆర్‌డి పూర్ణశంకరరావు పాల్గొన్నారు.

## కొల్లూరు ఎమ్డీఓగా లక్ష్మీకుమారి



కొల్లూరు, పిబ్రవరి 1 ప్రభాతవార్త: కొల్లూరు మండల పరిషత్ కార్యాయానికి నూతన ఎంపీడీఓగా లక్ష్మీకుమారి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ లక్ష్మీకుమారి మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర సప్తాహ ఉత్సవాలు

తెనాలి, పిబ్రవరి 1 ప్రభాతవార్త: స్థానిక కొత్తపేటలోని తాలూకా హైస్కూల్ గ్రౌండ్‌లో శ్రీవిద్యాపీఠం, శ్రీసాలి గ్రామ మఠం ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బాల స్వామీజీ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న శ్రీ గోవింద నామ జప మజ్ఞ పూర్ణాహుతి, శ్రీ వెంకటేశ్వర సప్తాహ వైభవోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం



స్వామివారికి సుప్రభాతసేవ, తొమాల సేవ, విశేష పూజలు, ప్రత్యేక హోమాది కార్యక్రమాలు పండితులు ఆగమోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు నంబూరు వెంకటకృష్ణమూర్తి, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం, సభ్యులు కోనా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'ఎస్ఐ వెంకటేశ్వర్లు సేవలు అభినందనీయం'

తెనాలి, పిబ్రవరి 1 ప్రభాతవార్త: విధి నిర్వహణలో నిబద్దతగా వ్యవహరిస్తూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ తెనాలి రూరల్ ప్రాంతంలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు అభినందనీ యులని వక్తలు కొనియాడారు. అనంతరం ఎస్ఐ వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.




## అమృతలూరు ఎమ్డీఓగా స్వరూపరాణి

అమృతలూరు, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త: అమృతలూరు నూతన ఎంపిడిఓగా కె.స్వరూపరాణి గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఈమె ప్రకాశం జిల్లా చినగంజామ్ మండలం ఎంపిడిఓగా పనిచేసి బదిలీపై అమృతలూరు వచ్చారు. ఇప్పటి వరకు ఎంపిడిఓగా పని చేసిన షేక్ మహబూబ్ సుభానీ కృష్ణజిల్లా బదిలీ అయినట్లు సమాచారం. నూతన ఎంపిడిఓగా పదవీబాధ్యతలు తీసుకున్న స్వరూపరాణికి ఎఓ కె.వాణి, కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.



## చిరంజీవితో తోట చంద్రశేఖర్ భేటీ

గుంటూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : కేంద్ర మాజీమంత్రి కొణిదెల చిరంజీవి తో ఏపి బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ భేటీ అయ్యారు. చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు లభించడం పట్ల ఆయనకు తోట శుభాకాంక్షలు తెలిపారు. సినీ వినీలాకాశంలో స్వయంకృషితో అంచెలంచెలుగా



ఎదగడంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చిరంజీవి తెలుగు ప్రజలకు చేరువయ్యారని తోట కొనియాడారు. తోట జనసేనలో చేరుతారన్న విస్తృత ప్రచారం జరుగుతున్న నేపధ్యంలో వీరివురి కలయిక ప్రాధాన్యతను సంతరించుకుంది. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలతోపాటు పలు అంశాలపై వీరిమధ్య ఆసక్తికర చర్చ జరిగినట్లు తెలుస్తుంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ టిక్కెట్ చంద్రశేఖర్ ఆశిస్తున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతుంది. ఈ నేపధ్యంలో తోట రాజకీయ ప్రయాణం ఎటువైపు సాగుతుందో వేచి చూడాలి.

## డిఎస్సీ పేరిట మరోసారి జగన్‌మార్క్ ద్రోహం : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,ఫిబ్రవరి1,ప్రభాతవార్త: డిఎస్సీ మంత్రి వర్గం ఆమోదం అంటూ నిరుద్యోగులకు తనదైన రీతిలో ద్రోహం చేసేందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డి సిద్ధమయ్యారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. గురువారం ప్రత్తిపాటి నివాసంలో జరిగిన



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రతిపక్షంలో ఉండగా హామీ ఇచ్చిన మెగా డిఎస్సీ మాట ఏమైందో ఇప్పుడైనా సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు. ఎన్నికల ముందు డిఎస్సీ అంటూ జగన్ సర్కార్ నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ప్రత్తిపాటి మండిపడ్డారు. అధికారంలోకి రాగానే యువతకు 2.3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారని, ఏటా జాబ్ క్యాలెండర్ అని, మెగా డీఎస్సీ అని హామీలు ఇచ్చారని ప్రత్తిపాటి తెలిపారు. ఆ మాటలు నమ్మి ఒక్క డిఎస్సీ కోసమే 7లక్షల మంది నిరుద్యోగులు నిద్రాహారాలు మాని,అప్పులుచేసి కోచింగ్‌లు తీసుకుంటూ అహోరాత్రులు కష్టపడుతున్నారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. 5 సంవత్సరాలుగా వారందరి జీవితాలలో చెలగాటమాడింది కాకుండా ఇప్పుడు 6వేల పోస్టులతో నోటిఫికేషన్ అనడం దుర్మార్గమని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులోనూ 2 సంవత్సరాలు గౌరవవేతనంతో అప్రెంటీస్‌షిప్ విదానం తిరిగి తీసుకురావడం మరింత దారుణమేకాకుండా నయవంచన అని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. జగన్ ప్రతిపక్షంలో ఉండగా తన నోటితోనే అన్న 23వేల ఉపాధ్యాయపోస్టులు 6వేలకు ఏలా తగ్గాయో చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. ఉత్తుత్తి ఉద్యోగ నోటిఫికేషన్‌లతో వైకాపా ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని మండిపడ్డారు. సిఎం జగన్‌రెడ్డి కుర్చీ పీకడానికి నిదుద్యోగులు సిద్దంగా ఉన్నారని ప్రత్తిపాటి విమర్శించారు.

## 'జగన్‌ను నమ్మితే మిగిలేది కన్నీళ్లే'

చిలకలూరిపేట,ఫిబ్రవరి1,ప్రభాతవార్త: జగన్‌ను నమ్మితే ఎవరికైనా చివరకు మిగిలేదని కన్నీళ్లు, నిర్వేదమే అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సమగ్రశిక్షణ కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తన, పర అన్నభేదం లేకుండా నమ్మివచ్చిన ప్రతి ఒక్కరిని నిండాముంచి, రోడ్లపై వదిలివేసారని, ఇది ఒక్కటే అతడికి తెలిసిన విద్య అని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. షర్మిల, ఆర్కే, బాలినేని మొదలు ఇటీవల వైకాపా అభ్యర్ధిత్వాల ఖరారులో బదిలీలు అయిన వైకాపా ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జులకథలే అందుకు నిదర్శనమని తెలిపారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి టిడిపి



శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానంగా ప్రజలతో ఏ విధంగా మమేకం అవ్వాలి, ఓటర్ల జాబితా పరిశీలన, బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ తదితర కార్యక్రమాలను ప్రజలలోకి ఏ విధంగా తీసుకెళ్లేందుకు సమాయత్తం కావాలో వివరించారు. అనంతరం ప్రస్తుత సమకాలీన పరిస్దితులకు అనుగుణంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను చైతన్యం చేసేందుకు వారిలో అవగాహన కల్పించేందుకు వివిధ అంశాలపై వారికి శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా పార్టీ నాయకులు పోలింగ్ కేంద్రాల పరిధిలోగల ఇంటింటికి వెళ్లి జాబితాలోని లోటుపాట్లను పరిశీలించాలని అన్నారు. సామాజిక మాద్యమాలలో పార్టీ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకెళ్లడం లక్ష్యంగా చేసుకుని పార్టీ శ్రేణులంతా శ్రమించాలని కోరారు. బూత్ కన్వీనర్లు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు, గ్రామ, మండల కమిటీలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ సందర్బంగా బాగా పనిచేసిన టిడిపి నాయకులు, క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్‌చార్జులను ప్రతిపాటి అభినందించారు. ప్రత్తిపాటి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ జగన్ వ్యక్తిగతం, రాజకీయ జీవితాలు రెండింటిలో పదేళ్ల క్రితం దగ్గరగా ఉన్నది ఏవరు, ఇప్పుడు వారెక్కడ ఉన్నారో అన్న ఒక్కటి గమనిస్తేచాలు అతడి విశ్వసనీయత ఏమిటో ఇట్టే తెలిసిపోతుందని అన్నారు. నమ్మించి తడిబట్టతో గొంతులు కోసే అలాంటి మనస్తత్వం ఉన్నవ్యక్తికి అధికారం ఇచ్చి రాష్ట్ర ప్రజలు కూడా అన్నివిధాలు నష్టపోయారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు.

## కొణతం ఆదేమ్మకు ఘననివాళి

చిలకలూరిపేట,ఫిబ్రవరి1,ప్రభాతవార్త: పట్టణంలోని 33వ వార్డులోని సంజీవనగర్‌కు చెందిన టిడిపి నాయకురాలు కొణతం ఆదెమ్మ మరణించారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం 33వ వార్డులోని ఆదెమ్మ నివాసానికి వెళ్లి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితోపాటు మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, క్లస్టర్ ఇన్‌చార్జి కందుల రమణ, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## బిసీలకు సిఎం జగన్ ప్రాధాన్యత : 'మల్లెల'

చిలకలూరిపేట, ఫిబ్రవరి1,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుల,మత, ప్రాంతభేదాలు లేకుండా అందరికి సమాన అవకాశాలు కల్పిస్తున్నారని వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గానికి బీసి సామాజికవర్గానికి చెందిన మాజీమంత్రి, శాసనసభ్యుడు పోలుబోయిన అనీల్‌కుమార్ యాదవ్‌ను ఇన్‌చార్జిగా నియమించడం ద్వారా బీసి సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి ప్రాతినిద్యం కల్పించారని అన్నారు. అదేవిధంగా చిలకలూరిపేట వైసిపి శ్రేణులు ఎంపి అభ్యర్ధిగా అనిల్‌కుమార్ యాదవ్ నియామకాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. 2019 ఎన్నికలలో తెలుగురాష్ట్రాల చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖితమయ్యేలా 151 అసెంబ్లీ స్ధానాలలో జగనన్న నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి



వచ్చిందని అన్నారు. నాటినుండి నేటివరకు సామాజిక సాధికారతకు సిఎం జగన్మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని రాజేష్‌నాయుడు తెలిపారు. రానున్న ఎన్నికలలో నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో వైఎస్ ఆర్‌సిపి ఎంపితో సహ 7ఎమ్మెల్యే స్దానాలలో వైసిపి అత్యధిక మెజారిటీతో గెలవబోతుందని రాజేష్‌నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,వైస్ చైర్మన్లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, చిలకలూరిపేట ఎంపిపి దేవినేని శంకరరావు, జడ్‌పిటిసి కోడె సుధారాణి, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, మారుబోయిన నాగరాజు, చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల పార్టీ అధ్యక్షులు గుత్తా వేమలయ్య, ఘంటా శంకర్, మైనారిటి కార్పోరేషన్ స్టేట్ డైరక్టర్ షేక్ దరియావలి, మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి,కందుల శ్రీకాంత్,బిసిసెల్ అధ్యక్షుడు గుంజి వీరాంజనేయులు, సయ్యద్ సిరాజ్,తదితరులు పాల్గొన్నారు.


## చిలకలూరిపేట రోటరీక్లబ్ వృత్తిసేవా పురస్కారాలు

చిలకలూరిపేట,ఫిబ్రవరి1,ప్రభాతవార్త: పట్టణంలో చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పలు రంగాలలో విశిష్టసేవలు అందించిన వారికి వృత్తిసేవా పురస్కారాలను బుధవారం రాత్రి రోటరిక్లబ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలోఅందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రోటరిజిల్లా మాజీ గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వివిధ విభాగాలలో విశేష సేవలు అందించిన వారిని గుర్తించి ఈ అవార్డులు అందచేస్తున్నట్లు తెలిపారు. అలా అవార్డులు




పొందిన వారిపైన మరింత భాధ్యతను పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశిష్ట అతిధి తేలప్రోలు వీరయ్యచౌదరి అవార్డు గ్రహీతలను పూలదండలతో సత్కరించి వారికి క్లబ్ ద్వారా మెమెంటో మరియు సర్టిఫికెట్లు అందించారు. కాగా వృత్తిసేవా పురస్కార గ్రహీతలైన డాక్టర్ కందుల రంగారావు, డాక్టర్ డి గిరికుమార్, డాక్టర్ రావి సాంబశివరావు, డాక్టర్ బిఎన్‌రావు, మరియు ఎపిఎస్‌ఆర్టీసి సూపరింటెండెంట్ రొటేరియన్ కరణం వెంకట శివలను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలోక్లబ్ అధ్యక్షులు కాపు వెంకట్రావు, కార్యదర్శి ఆళ్ల వేమనరెడ్డి, క్లబ్ డైరక్టర్లు తోటకూర వేంకటనారాయణ, కక్కెర నాగేశ్వరరావు, గల్లా సాంబశివరావు, దండా లక్ష్మినారాయణ,కందిమళ్ల అంజిబాబు, ముత్తినేని వెంకటేశ్వర్లు, చిలుకూరి శ్రీనివాసరావు, ఉప్పుటూరి ప్రసాద్, కొల్లా శివప్రసాద్, క్లబ్ సభ్యులు మరియు ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఎంపి అభ్యర్తిగా అనీల్‌కుమార్ రాకతో పల్నాడు వైకాపా స్వీప్ చేస్తుంది : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : నరసరావుపేట ఎం.పి.గా అనీల్‌కుమార్ యాదవ్ పోటీలో ఉండటం వలన వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను క్లీన్ స్వీప్ చేస్తుందని, భారీ మెజార్టీతో ఎం.పి, ఎమ్మెల్యేల సీట్లను కైవసం చేసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. అధిష్ఠానం ప్రకటించిన ఎం.పి.అభ్యర్థి అనీల్ సిఎం వై.ఎస్.జగన్‌కు ఎంతో విశ్వాస పాత్రుడని, నమ్మిన బంటు అని తెలిపారు. అసెంబ్లీ బయట, వెలుపల పార్టీ బలోపేతానికి ఆయన కృషి అభినందనీయమన్నారు. అంబేద్కర్, జ్యోతిరావుపూలే ఆశయాలను మాటల్లో చెప్పడం



కాదని చేతుల్లో సిఎం వై.ఎస్.జగన్ చేసి చూపుతున్నారని, ఈ కోవలోకే అనీల్ కుమార్ ఎం.పి.గా ఇక్కడకు వస్తున్నారని తెలిపారు. నా బిసిలు, నా ఎస్.సి, నా ఎస్.టి.లు అని సిఎం జగన్ చెప్పే మాటలు ప్రత్యక్షంగా మనకు కనపడుతున్నాయని తెలిపారు. మరో వైపు టిడిపి, చంద్రబాబు బిసిల పట్ల చూపే కపట ప్రేమ స్పష్టంగా తెలుస్తుందన్నారు. గతంలోనూ నరసరావుపేట పార్లమెంట్ నుండి నెల్లూరుకు చెందిన నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, మేకపాటి జగన్‌మోహన్‌రెడ్డి, తాజాగా అనీల్‌కుమార్ ఇక్కడ ఘన విజయాలు సాధించారని తెలిపారు. ఈ నెల 5,6,7,8,9 తేదీలలో అసెంబ్లీ సమావేశాలు పూర్తైన తర్వాత అనీల్‌కుమార్ నియోజకవర్గానికి వస్తారన్నారు. ఆయనకు పార్టీలకు అతీతంగా పల్నాడు జిల్లాలోని బిసిలు స్వాగతం పలికి ఆయనకు బంపర్ మెజార్టీని ఎన్నికల్లో ఇవ్వాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు ఇ.ఎం.స్వామి, అచ్చి శివకోటి, షేక్.ఖాజావలి, రాంబాబు, కందుల ఎజ్రా, వేముల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డీవో



నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : నరసరావుపేట ఆర్డీవోగా బదిలీపై వచ్చిన పి.సరోజిని గురువారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. ఇటీవల ఎన్నికల కమీషన్ అధికారుల బదిలీల్లో భాగంగా 22 మంది డిప్యూటీ కలెక్టర్లను, ఆర్డీవోలను బదిలీ చేశారు. ఈ నేపథ్యంలోనే సరోజిని నరసరావుపేట డివిజన్‌కు వచ్చారు. కాగా నరసరావుపేట ఆర్డీవో ఎం.శేషిరెడ్డి బదిలీ అయ్యారు. చీరాల నుండి వచ్చిన ఆర్డీవో సరోజిని కి స్వాగతం పలుకుతున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. డివిజన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను వారికి రెవిన్యూశాఖ ద్వారా అందిస్తారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## ఆల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంఏఎం ఫార్మసీ విద్యార్థుల ఎంపిక

నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : ఆల్ బ్యాడ్మింటన్ మహిళా పోటీలకు ఎంఏఎం ఫార్మసీ విద్యార్థులు ఎంపికయ్యారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు అభినందించారు. 2023-2024 యూనివర్శిటీ టీమ్ ఎంపికకు సంబంధించిన



జరిగిన పోటీలలో తమ కళాశాల విద్యార్థులు ముగ్గురు ఎంపిక కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. గొట్టం లక్ష్మిస్నేహలత, బొజ్జ యమున, డి.రాణి ఎంపికైన వారిలో ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లోనూ మంచిగా రాణించాలని ఈ సందర్భంగా ఎం.ఆర్.శేషగిరిరావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బొల్లా కోటేశ్వరరావు, జె.శంకర్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## 'జయహో బిసి'ని విజయవంతం చేయండి : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : నియోజకవర్గంలో నిర్వహించనున్న జయహో బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీలోని బిసి నాయకులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. జయహో బిసి కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి స్దాయిలో విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. తెలుగుదేశం బిసిలకు రాజకీయ భవిష్యత్తును, పదవులను ఇచ్చిందన్నారు. జయహో బిసి సభ నుండి డాక్టర్ అరవింద్‌బాబు శమర




శంఖారావం పూరిస్తారని తెలిపారు. చంద్రబాబునాయుడు బిసిలపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలని డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, కొక్కెర గంగాధర్ యాదవ్, నరసింహారావు, కడియం కోటి సుబ్బారావు, నాగరాజు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## 'నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం'

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : నిరుద్యోగులను వైకాపా ప్రభుత్వం మోసం చేసిందని తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఆయన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మెగా డిఎస్సీతో 23 వేల ఉద్యోగాలు ఇస్తానని ప్రస్తుతం ఆరు వేలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. ఎన్నికలు 65 రోజులు ఉండగా ఈ పోస్టులు ఇస్తానని చెప్పడం మోసం కాదా అన్నారు. అసెంబ్లీలోనూ, బహిరంగ సభల్లోనూ 23 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తానని గతంలో చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన నోటిఫికేషన్‌ను నిరుద్యోగులు ఎంతమాత్రం విశ్వసించరని తెలిపారు. వైకాపా ప్రభుత్వ మోసాలను గమనిస్తున్నారని తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలి : ఎస్పీ

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలని ఎస్పీ వై. రవిశంకర్‌రెడ్డి అన్నారు. వినుకొండలో గురువారం పల్నాడు జిల్లాకు సంబంధించి సమీక్షా సమావేశాన్ని గుంటూరు ఐజీ పాల్‌రాజు, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిలు అధికారులతో నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. ముందస్తు జాగ్రత్తలను



తీసుకోవాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోలీస్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్. రాఘవేంద్ర, డిఎస్పీలు చిన్నికృష్ణ, కె.వి.మహేష్, పల్లపు రాజు, ఆదినారాయణ, జగదీష్, సి.ఐ.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేత తూర్పు గోదావరి జిల్లా జట్టు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : క్రికెట్ పోటీలలో విజేతగా తూర్పు గోదావర జిల్లా జట్టు నిలిచింది. 67వ స్కూల్ గేమ్స్‌లో భాగంగా నరసరావుపేట వేదికగా జనవరి 29 నుండి 31వతేదీ వరకు పోటీలు జరిగాయి. స్దానిక స్టేడియంలో విజేతలకు గురువారం బహుమతులను ప్రధానం చేశారు. కార క్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి హాజరై బహుమతులను పంపిణీ చేశారు. క్రీడలు క్రమశిక్షణతో పాటు ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. 13 జిల్లాల నుండి బాలికలు నరసరావుపేటకు రావడం సంతోషమన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్, వ్యాయామ ఉపాధ్యాయులు పూజల శ్రీనివాసరావు, విక్రమ్‌సింగ్ పాల్గొన్నారు.

## మాచర్ల మున్సిపల్ కమిషనర్‌గా వెంకటదాస్



మాచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తః మున్సిపల్ కమిషనర్‌గా వెంకటదాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను మర్యాద పూర్వకంగా కలుసుకొని పూలమొక్కలు అందించారు.

## 'వైకాపా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతాం'



మాచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తః విద్యారంగంపై చిన్నచూపు చూపుతున్న వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు చైతన్య అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇంత వరకు ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేశారని మండిపడ్డారు. విద్యారంగాన్ని విస్మరించిన వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. ఈ సమావేశంలో చెన్నం రాజు, జలగం ఉషాకుమార్, నాగేశ్వరరావు, వంశి, కోటేశ్వరరావు, నరేంద్ర, హరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం



మాచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తః వెల్దుర్తి యర్రబాలెంలో గురువారం మాచర్ల సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమంగా 20 మద్యం బాటిళ్లు కలిగి ఉన్న మండ్లి పెద పిన్నయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పిన్నయ్యను సెబ్ స్టేషన్‌కు తరలించారు.

## అచ్చిరెడ్డి కుటుంబానికి వెంకట్రామిరెడ్డి పరామర్శ



మాచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తః పట్టణంలోని 31వ వార్డుకు చెందిన మధిర అచ్చిరెడ్డి గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పట్టణంలోని అచ్చిరెడ్డి గృహానికి చేరుకొని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.

## నేడు ఆసరా.. ప్రారంభోత్సవం

మాచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తః పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిధికి సంబంధించి వైఎస్ఆర్ నాలుగో విడత ఆసరా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరుకానున్నారు.

## 'యాగంటి' కి మాతృవియోగం



మాచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తః మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నేత యాగంటి మల్లికార్జునరావుకు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి హనుమాయమ్మ అనారోగ్య కారణాలతో మరణించారు. విషయం తెలుసుకున్న పట్టణ ప్రముఖులు, రాజకీయ నేతలు అధికంగా యాగంటి గృహానికి చేరుకున్నారు. హనుమాయమ్మ భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. వీరిలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి, సాదనాల నరసయ్య, కుర్రి శివారెడ్డి, బండ్ల శ్రీనివాసరావు, కొమెర దుర్గారావు, డాక్టర్ రామకోటయ్య, బీజేపీ నేత కూనిశెట్టి వెంకటేశ్వర్లు ఉన్నారు.

## 'జగనన్నను మరోమారు సిఎంను చేసుకుంటాం'

మాచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తః రానున్న ఎన్నికల్లో జగనన్నను గెలిపించి మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.



గురువారం పట్టణంలోని మానుకొండ కల్యాణ మండపంలో జరిగిన వైఎస్ఆర్ నాలుగో విడత ఆసరా ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యమన్నారు. పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా 684 సంఘాలకు రూ. 7,86,15,318 కోట్లు విలువైన చెక్కులను అందజేశారు. మహిళలు ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, కౌశల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలశౌరిని కలిసిన జనసేన నేతలు

గురజాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తః మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరిని గురువారం గురజాల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కటికం అంకారావు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పల్నాటి రాజకీయాలపై చర్చించారు. బాలశౌరిని దుశ్శాలువలతో సన్మానించి



శ్రీపాతపాటమ్మ చిత్రపటాన్ని అందించారు. బాలశౌరిని కలిసిన వారిలో జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాశీం సైదా, ప్రోగ్రాం కమిటి సభ్యుడు సలీం, పెదకులిమి కిరణ్‌కుమార్, పసుమర్తి మణి, ప్రసాద్, అజీస్, వంశి, మధిన, వీరేశ్వరరావు, స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం తదితరులు ఉన్నారు.

## పిఎం విశ్వకర్మ అవగాహన సదస్సు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : పట్టణంలో ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఆధ్వర్యంలో పిఎం విశ్వకర్మ అవగాహన సదస్సు నిర్వహించారు. ఐఈడిఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.ఎల్.ఎస్.రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకం ద్వారా 18 రకాల చేతి వృత్తుల వారికి బ్యాంక్‌ల నుండి ఆర్ధిక సహాయం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్ధికంగా ఎదగాలనేది ఈ పథకం లక్ష్యమన్నారు. మొత్తం 200 మంది విశ్వకర్మ పథకం ప్రయోజనాలను తెలుసుకున్నారు. వేదికపై జిల్లా పంచాయితీ అధికారి ఎన్.వి.భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాస రామ్‌ప్రసాద్, డైరెక్టర్ విజయలక్ష్మి, అధికారులు సంజీవ్‌రావు, హనుమయ్య, బంగారుబాబు, నాయకులు సుతారం వాసు, బొప్పూడి సాయిప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదల డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్: డాక్టర్ రూత్‌రాణి

పొన్నూరు, ఫిబ్రవరి 1,(ప్రభాతవార్త): పట్టణంలో పేదల డాక్టర్‌గా, పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించే వైద్యునిగా స్వర్గీయ డాక్టర్ నల్లమోతు రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ ప్రాంత ప్రజల హృదయాన్ని గెలుచుకున్నారని మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి అన్నారు. స్థానిక రవి కార్డియాక్ డయాబెటిక్ కేర్ సెంటర్‌లో ఫౌండర్స్‌డే సెలబ్రేషన్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రూత్‌రాణి మాట్లాడుతూ డాక్టర్ రవీంద్రనాథ్



ఠాగూర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గెలుపు, ఆ తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గెలుపుకు విశేషమైన కృషి చేశారన్నారు. అయితే విధి వక్రించి మరణించడం జరిగిందన్నారు. ఇటు రాజకీయంగా, అటు వైద్య పరంగా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆశయ సాధనకు కుటుంబ సభ్యులమంతా కృషి చేస్తున్నామన్నారు. ఫౌండర్స్‌డే సెలబ్రేషన్స్ సందర్భంగా వైద్యశాలలో హైపర్ టెన్షన్ క్లినిక్‌ను ప్రారంభించామన్నారు. ప్రతి సోమవారం సాయంత్రం 4గంటలకు ఈ క్లినిక్ పనిచేస్తుందన్నారు. డాక్టర్ నల్లమోతు కిరీట్ రతన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హైపర్ టెన్షన్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. హైపర్ టెన్షన్ అనేది సైలెంట్ కిల్లరని చెప్పారు. 40సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ బిపి చెక్ చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ 130/80 ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అధిక రక్తపోటు వల్ల అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టి విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పేద, గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నట్లు చెప్పారు. అందులో భాగంగానే పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి తమ వైద్యశాలలో అవగాహన కల్పించేందుకు హైపర్ టెన్షన్ క్లినిక్‌ను ప్రారంభించామన్నారు. బత్తుల రఘువీర్ మాట్లాడుతూ శారీరక శ్రమ లేకపోవడం వల్లే హైపర్ టెన్షన్ అనేది వస్తుందన్నారు. ఎక్కువగా మద్యం సేవించేవారిలో, జంక్‌ఫుడ్ తినేవారిలో, సిగరెట్, బీడీలు తాగేవారిలో ఇలాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ శ్రమ తప్పకుండా వారానికి 150నిముషాలు వ్యాయామం చేయాలన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన ఆహారపదార్థాలను తీసుకోవాలన్నారు. తొలుత డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వ్యవసాయ సలహా మండలి మండలాధ్యక్షుడు లంకపోతు పిచ్చిరెడ్డి, వైకాపా రైతు విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వల్లూరు ప్రసాదరావు, మునిసిపల్ మాజీ డిప్యూటీ లీడర్ బోయిన శివనాగరాజు, వైకాపా వాణిజ్యవిభాగం మాజీ అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా, వైకాపా మాజీ జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య, నాయకులు రఘురాం విద్యాసాగర్, నాయకులు షేక్ సుల్తాన్, షేక్ నాగూర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ సిఐగా భాస్కర్



పొన్నూరు, ఫిబ్రవరి 1,(ప్రభాతవార్త): పొన్నూరు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పొన్నూరు భాస్కర్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సిఐగా పనిచేసిన అల్తాఫ్ హుస్సేన్ నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఇక్కడ ఉన్న ఖాళీలో భాస్కర్ చేరారు. 2009బ్యాచ్‌కు చెందిన భాస్కర్ గతంలో నిజాంపట్నం, అడవులదీవి, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌లలో ఎస్సైగా విధులు నిర్వహించారు. ఆ తర్వాత రైల్వేలో పనిచేస్తూ సిఐగా ఉద్యోగోన్నతి పొంది ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలోని సమస్యలను తెలుసుకుని మెరుగైన రీతిలో ప్రజలకు సేవలందిస్తామని చెప్పారు. పట్టణంలోని ట్రాఫిక్ సమస్య, ఇతర సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు కూడా జరుగుతున్న నేపథ్యంలో రౌడీషీటర్ల కదలికలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారు ఎంతటివారైనా సహించేది లేదన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి సమస్యలను పరిష్కరించుకోవాలని, తద్వారా మెరుగైన సమాజాన్ని స్థాపించవచ్చని చెప్పారు.

## నిరంతరం క్లెయిమ్‌లను స్వీకరిస్తాం



పొన్నూరు, ఫిబ్రవరి 1,(ప్రభాతవార్త): అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు నిరంతరం క్లెయిమ్ లను స్వీకరిస్తామని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన వివిధ రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల విడుదలైన ఓటర్ల తుదిజాబితాలో ఏమైనా తప్పులుంటే సరిచేసుకునేందుకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు బిఎల్ఓలు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని అధికారికి సూచించారు. అందుకు స్పందించిన హరిహరనాథ్ ప్రతి బిఎల్ఓతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. విధుల్లో అలసత్వం వహించే ఏ ఒక్క బిఎల్ఓను వదిలిపెట్టేది లేదన్నారు. సమావేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్‌కేదార్‌నాథ్, మునిసిపల్ కమిషనర్ షేక్ నయీం అహమ్మద్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, వైకాపా నాయకులు బొద్దులూరి రంగారావు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, గోపిశెట్టి వాసు, రుద్రపాటి ఆదిశేషు, టిడిపి నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, సిపిఐ నాయకుడు ఆరేటి రామారావు తదితరులున్నారు.

## మెరుగైన పెన్షన్ అందజేత సిఎం జగన్‌కే సాధ్యం



పొన్నూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: మెరుగైన రీతిలో పెన్షన్ అందించే ఘనత ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే సాధ్యమని అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము)అన్నారు. పట్టణంలో పలు వార్డుల్లో నూతనంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాము మాట్లాడుతూ రూ.3వేలు ఫించన్ ఇవ్వడమంటే సామాన్యమైన విషయం కాదన్నారు. గత ప్రభుత్వాలు రూ.వెయ్యి ఇచ్చేందుకే చేతులెత్తేశారన్నారు. జగన్మోహనరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఫించన్‌ను ఇంటి వద్దకే తీసుకొచ్చి ఇప్పించే ఏర్పాటు చేశాడన్నారు. గతంలో ఫించన్ కోసం పోస్టాఫీజులు, బ్యాంకుల చుట్టూ పడిగాపులు కాయాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. అర్హత ఉంటే చాటు ఇంటికే పెన్షన్ వస్తుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

నోట్ :ఈ వార్తకు5 పిని వాడగలరు. రైటప్:5)క్రీడాకారున్ని అభినందిస్తున్న నాయకులు

## క్రీడాకారులను ప్రోత్సహించాలి



పొన్నూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముస్లీం మైనార్టీ నాయకుడు షేక్ నాజర్ అన్నారు. చెన్నైలో ఖేలో ఇండియా నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ అండర్-18 ఛాంపియన్‌షిప్‌లో పొన్నూరు మండలం, ములుకుదురు గ్రామానికి చెందిన సీహెచ్ వంశీ బంగారు పతకాన్ని సాధించి రాష్ట్రానికి ఖ్యాతిని తెచ్చాడు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు వంశీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మొల్లా కరీమ్, సయ్యద్ సంధాని,షేక్ ఖయ్యూం, అలీషా, తాడికొండ రత్నబాబు, ఎంపిటిసి వెంకటేశ్వరరావు, కందుల వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సిఐగా కోటేశ్వరరావు



పొన్నూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: పొన్నూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా యాదాల కోటేశ్వరరావు గురువారం విధుల్లో చేరారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చేర్పులు మార్పుల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన మీసాల రాంబాబు సత్తెనపల్లికి బదిలీ అయ్యారు. 2009బ్యాచ్‌కు చెందిన కోటేశ్వరరావు బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వివిధ పోలీస్ స్టేషన్‌లలో పనిచేశారు. మంగళగిరి పట్టణ ఎస్సైగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ పొన్నూరు రూరల్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. సర్కిల్‌పై పూర్తి అవగాహన పెంచుకొని, కిందిస్థాయి సిబ్బంది సూచనలు, సలహాలతో పాటు ప్రజల యొక్క సూచనలు, సలహాలు కూడా తీసుకొని ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండే విధంగా చూస్తామన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని చెప్పారు.

# బాపట్ల జిల్లా వార్త



## 'రహదారి భద్రత మన అందరి బాధ్యత'

బాపట్ల,ఫిబ్రవరి1, ప్రభాతవార్త: రహదారి భద్రత మన అందరి భాద్యత, నిభందనలను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్ సురేష్ తెలిపారు. స్థానిక ఎన్జీవోహోంలో గురువారం 35వ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా బాపట్ల జిల్లా రవాణా శాఖ అధ్వర్యంలో డ్రైవర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత మనందరి బాధ్యత అనే లక్ష్యంతో ద్విచక్రవానదారులు తప్పని సరిగా



హెల్మెట్ దరించాలన్నారు.అదే విధంగా ఫోర్ విల్లర్ వాహనదారులు సీటు బెల్ట్‌ను పెట్టుకోవాలన్నారు. వాహన దారులు వాహనాలను నడిపే సమయంలో సెల్ ఫోన్ వినియోగించకూడదన్నారు.మద్యం సేవించి ,నిర్లక్ష్యంగా వాహనం నడిపితే ప్రమాదాలకు గురవుతారన్నారు. పరిమితికి మించి అటోలలో ప్రయాణించడం ప్రమాదకరమన్నారు.వేగం కన్నా ప్రాణాలు ముఖ్యమన్నారు. మన మీద అదారపడి అనేక మంది కుటుంబ సభ్యులు ఉంటారనే విషయాన్ని ప్రతి వాహనదారుడు తెలుసుకుని వాహనాలను నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనీఖీ అధికారులు సిహెచ్ రామ్‌బాబు,డిబివి రంగారఆవు,సహాయ మోటారు వాహన తనీఖీ అధికారులు పి.అంకమ్మరావు,బి.కిషో ర్‌బాబు,ఏపిఎస్ఆర్‌టిసి డిఫో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా గెలుపు ఖాయం: 'వేగేశన'కు ప్రజలు ఘనస్వాగతం

బాపట్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ,జనసేన ఉమ్మడి అభ్యర్థిని తానే అని టికెట్ మనదే, గెలిచేది కూడా మనమేనని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఇంటింటి మీ మాట.నాబాట కార్యక్రమంలో బాగంగా



గురువారం పట్టణంలోని 27వ వార్డు,కర్లపాలెం మండలంలోని ఎంవిరాజు పాలెం గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,జనసేన పార్టీ అద్యక్షులు పవన్‌కళ్యాణ్ లు కలిసి బాపట్ల నియోజకవర్గంలో జనసేన,టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా బీఫారం నాకు ఇవ్వబోతున్నారన్నారు. బాపట్ల నియోజకవర్గంలో ఈ సారి జనసేన,టిడిపి సంకీర్ణ ద్వారా గెలవబో తున్నామన్నారు.తెలుగుదేశంపార్టీ,జనసేనపార్టీ ఉమ్మడి అభ్యర్థిగా ముందుకు వెళుతున్న ప్రజలు అందరూ అశీర్వదింస్తున్నారన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పథకంతో ఏడాదికి రూ.15వేల రూపాయలు తల్లి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పూర్ టూ రిచ్ పథకం ద్వారా పేదలను రిచ్‌గా చేసేందుకు ఎంతో ఉపయోగం ఉటుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందినఅధికారులకు ఆత్మీయ వీడ్కోలు

బాపట్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: బాపట్ల జిల్లా పోలీస్ విభాగంలో విదులునిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులకు గురువారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఘనంగా సన్మానించారు.స్థానిక జిల్లా ఎస్పీక్యాంపు కార్యాలయంలో పదవీ విరమణ పోందిన అధికారులకు అత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఇన్స్‌పెక్టర్, కె.మహాలక్ష్మి,ఎస్సై చీరాల ట్రాఫిక్ డి.సోలో మోన్‌రాజు,ఏఎస్ఐ కారంచేడు పి.శ్యామ్‌సుందర్ లను



అయన ప్రత్యేకంగా అభినందించారు.సుదీర్ఘ కాలం పోలీస్ శాఖలో వివిధహోదాలలో నిబద్ధత,అంకిత భావంతో విదులు నిర్వర్తించా రన్నారు.సుదీర్ఘ కాలం పోలీస్ శాఖలో సేవలు అందించడానికి సహాయ సహాకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.పదవీ విరమణ తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ ,ఆరోగ్యం పై దృష్టి సారిస్తూ అహ్లాదకరంగా గడపాలని కాంక్షించారు. పదవీ విరమణ అనంతరం ఏ విదమైన అవసరం వచ్చినా మీకు మీ కుటుంబ సభ్యులతో పాటు మేము కూడా తోడుంటామన్నారు.ఏ అవసరం వచ్చినా మా వంతు సహాయాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,ఏఆర్‌డిఎస్పీ ఎమ్ డిహెచ్ ప్రేమ్‌కుమార్,డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ వి.మల్లికార్జున,వెల్ఫేర్ ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్,పదవి విరమణ పొందిన సిబ్బంది,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అధిష్ఠానం మాటిచ్చింది: 'పులుగు'

బాపట్ల,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: బాపట్ల తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ సీటు తనదేనని ఈ మేరకు పార్టీ అదిష్టానం తనకు మాట ఇచ్చిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల అసెంబ్లీ సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్న పులుగు మధుసూదనరెడ్డి తెలిపారు.బాపట్ల పట్టణంలోని వన్‌వే రోడ్డులో గురువారం నూతనంగా టిడిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించారు. ఈసందర్భంగా పులుగు



మధుసూధనరెడ్డి మాట్లాడుతూ టిడిపి ఆధిష్టానం తనకు మాట ఇచ్చిందని తనను నియోజకవర్గంలో ప్రచారం చేసుకునెందుకు కూడా అనుమతి ఇచ్చారన్నారు. అందులో భాగంగానే పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం బాపట్లలో ద్విచక్రవాహన ర్యాలి నిర్వహించారు.ర్యాలీ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంబమై అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి భారీ గజమాలను క్రేన్ సహాయంతో వేసారు. అక్కడ నుంచి ర్యాలీ పాత గడియారస్థబం మీదుగా పాత బస్టాండ్ వరకు సాగింది.మున్సిపల్ కార్యాలయం వద్ద తమ సమస్యల పరిస్కారం కోసం ధర్నాచేస్తున్న ఎపిటిఫ్ టీచర్స్‌కు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమణారెడ్డి,సుధాకర్‌రెడ్డి,యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా...విజ్ఞాన్స్ మహోత్సవం

పొన్నూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: చూసేందుకు రెండు కళ్ళు చాలనంత....రికార్డులు హోరెత్తేంత....గుండెల్లో స్ఫూర్తి నింపేంత...మది పులకించేంత...ఆటల మందాలను చూసి మురిసిపోయేంత...తుళ్ళింతలు...కేరింతలతో మూడు రోజులపాటు విద్యార్థుల సందడితో కళకళలాడే జాతీయస్థాయి విజ్ఞాన్స్ మహోత్సవ్-2024 పండుగను చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. విజ్ఞాన్స్ మహోత్సవాన్ని ఈ ఏడాది వినూత్నంగా నిర్వహించడంతో జాతీయస్థాయిలో క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలను



ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన చిందు యక్షజ్ఞానం ఆర్టిస్ట్ గడ్డం సమ్మయ్య(పద్మశ్రీ అవార్డు గ్రహీత-2024)మాట్లాడుతూ చిందు యక్షజ్ఞానం కళతో వేలాది మంది ప్రజలను చైతన్యపరిచానని చెప్పారు. అతి చిన్న వయస్సు నుంచే ప్రభుత్వ సంక్షేమకార్యక్రమాలైన మద్యపాన నిషేధం, అక్షరాస్యత, కుటుంబ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత వంటి



కార్యక్రమాలపై వేలాదిగా ప్రదర్శనలు ఇచ్చి ప్రజల్లో చైతన్యం తెచ్చానన్నారు. గ్రామీణ ప్రాంత కళైన చిందు యక్షజ్ఞానానికి తాను చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ రఘు కుంచె మాట్లాడుతూ యువతలో అంతర్లీనంగా సృజనాత్మక శక్తులు ఉంటాయని, వాటిని వెలికితీసేందుకు ఈ మహోత్సవం ఉపయోగపడుతుందన్నారు. చదువు అంటే పుస్తకాలు ఒక్కటే కాదని క్రీడలు,



సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రాధ్యాంశాలేనని చెప్పారు.యువత తమ సహజ శక్తియుక్తులను దేశ ప్రయోజనాలకు ఉపయోగించాలన్నారు. యువత కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఫిజికల్లఆ ఉన్నట్లయితే మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారని చెప్పారు. మహోత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా



ఎలా పనిచేయాలనే విషయాలు తెలుస్తాయన్నారు. ఎవరైతే ఇటువంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారో వారే అందరికంటే ముందుగా జీవితంలో స్థిరపడతారని చెప్పారు. కళాకారులు పలు నృత్య రూపకాలకు అనుగుణంగా నర్తించి మంత్రముగ్ధుల్ని చేశారు. ముఖ్యంగా జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఓలలాడించాయి. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే ధ్యానం, యోగాతోనే సాధ్యమని చూపించిన నృత్య ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజే కాలేజ్ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ డ్రైవ్

మంగళగిరి, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : స్థానిక విజయ కాలేజ్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన ఆత్మకూరులో ఎన్ఎస్ఎస్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళగిరి విజే డిగ్రీ కళాశాల డైరెక్టర్ ప్రగధ రాజశేఖర్ మాట్లాడుతూ పల్లెలు దేశ సౌభాగ్యానికి పట్టుకొమ్మలు అందుకు పల్లెలు బాగుపడితే దేశం అభివృద్ధి చెందినట్లేనని అన్నారు. పల్లెలను సంస్కరించడానికి ప్రతి పౌరుడు బాధ్యతగా ఉండాలని ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును ఉద్దేశించి ప్రారంభ ఉపన్యాసం




చేశారు.గురువారం విజె కళాశాల దత్తత గ్రామమైన ఆత్మకూరు గ్రామంలో కళాశాల వాలంటీర్లచే ప్రిన్సిపాల్ నాదెండ్ల శ్రీనివాసరావు,ప్రొగ్రామ్ ఆఫీసర్ ఎస్.శంకర్ జి.సురేష్ పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ఏర్పాటుచేశారు.గ్రామాభివృద్ధి పరిశుభ్రత వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుగ్గా పాల్గొన్నారు.గ్రామంలో వాటర్ బెడ్ క్లీనింగ్ చేశారు.అలాగే గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి,గ్రామస్తుల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

## 3వ సత్యషిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

మంగళగిరి, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : మండల పరిధిలోని పెదవడ్లపూడి గ్రామంలో 3వ తేదిన భగవాన్ శ్రీషిర్డి సాయిబాబు మందిరంలో 18వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం తెలిపారు.గురువారం సాయంత్రం సాయిబాబు మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాతూరి మాట్లాడుతూ ఈ వార్షికోత్సవాల సందర్భంగా ఉదయం 5గంటల నుంచి మందిరంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగుతా యన్నారు.ఈ సందర్భంగా లక్ష మంది భక్తులు బాబా దర్శనానికి వస్తున్నారని, సుమారు



70వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు దగ్గుబాటి పురంధేశ్వరీ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్,ఐపిఎస్, యూఎస్ఏ నుండి కూడా ప్రముఖులు వస్తున్నారని నాగభూషణం పేర్కొన్నారు.ఈ సందర్భంగా సినీ సంగీత గాయని గాయకులచే సంగీత విభావరి జబర్ధస్త్ షో కళాకారులచే హాస్యవల్లరి,మిమిక్రీ షో లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతా యన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు పూర్తి చేశామని అందరూ పాల్గొనాలని పాతూరి నాగభూషణం విజ్ఞప్తి చేశారు.

# గుంటూరు వార్త

# చిరుమామిళ్లలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి మంత్రి రజనీ శంకుస్థాపన

నాదెండ్ల,ఫిబ్రవరి1,ప్రభాతవార్త: మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో గురువారం 30 పడకల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణానికి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని శంకుస్థాపన చేశారు. అనంతరం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి మంత్రి విడదల రజిని, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ విద్య,వైద్య రంగంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగనన్న సారధ్యంలో ఎపిలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందని అన్నారు. నాడు-నేడు నిధులతో ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ,నూతన అసుపత్రుల నిర్మాణం, వైద్య కళాశాలల నిర్మాణం, ఆరోగ్య సురక్ష క్యాంపులు, ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటింటికి వైద్యులు వచ్చి పరీక్షించే విధానం తదితర సేవలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నేడు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు



అందుతున్నాయని తెలిపారు. వైద్య,సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రూ6కోట్ల వ్యయంతో ఈ ఆసుపత్రిని నిర్మించనున్నట్లు తెలిపారు. వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ముఖ్యంగా పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులో నాణ్యమైన, మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం కృషిచేసిందని అన్నారు. అనారోగ్యకారణంగా ఏ పేదవాడు అప్పులపాలు కాకూడదని, సంక్షేమం, అబివృద్ధితో పాటు పేదలందరూ అరోగ్యంగా జీవించాలనేదే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. చిలకలూరిపేట పట్టణంలో100పడకల ఆసుపత్రిని పారంభించుకున్నామని, అదేవిధంగా చిరుమామిళ్లలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరుపుకోవడం శుభపరిణామని అని రాజేష్‌నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పిడతల ఝాన్సీసాగర్, జడ్పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, గ్రామ సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మి, సింగారెడ్డి కోటిరెడ్డి, ఉపసర్పంచ్ మేకల హనుమాయమ్మ, ఎంపిపిటిసి సభ్యులు, యామర్తి సునీత, నాదెండ్ల సొసైటీ అధ్యక్షులు కురుకుంట్ల వెంకటరెడ్డి, గద్దె కోటేశ్వరరావు, అల్లడి రవికుమార్, జెట్టి లక్ష్మినారాయణ, కోయలమాడి సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, తులం సుధాకర్, మైలా రాజేష్, మారుబోయిన నాగరాజు, తాళ్ల అంజిరెడ్డి, కాట్రగడ్డ రామకృష్ణ, పంగులూరి వెంగళరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవతార గద్దర్‌కు నివాళి

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : తన ఆట,పాటలను పనిముట్లుగా చేసుకొని ప్రజలను చైతన్యవంతుల్ని చేసిన విప్లవతార గద్దర్ అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.కార్యక్రమంలో గాయకుడు,రచయిత కనగాల జయకుమార్ మాట్లాడుతూ అట్టడుగున ఉండే ప్రజల జీవిత తాత్వికతను అర్ధం చేసుకున్న ప్రజావాగ్గేయకారుడైన గద్దర్




ప్రభుత్వాల గుండెల్లో గుబులు రేపాడన్నారు.ఆయన అభినవ వాగ్గేయకారుడని,ఆయనలా ఆలోచింపచేసిన వ్యక్తి బహుశా అరుదుగా ఉంటారన్నారు.జిల్లా రచయితల సంఘం కార్యదర్శి ఎం.సుభాని మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేసి తన ఆట,పాటల ద్వారా అందరిగుండెల్లో చెరగని ముద్ర వేసి వాటిని మనకు వదిలివెళ్ళిపోయిన గద్దర్ పోరాటం అమరం అన్నారు.విశ్లేషకులు గూడవల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుమీద ఒక కల్చరల్ యూనివర్సిటిని ఏర్పాటు చేయాలని,ఆయన అముద్రిత పాటల్ని పుస్తకాలుగా ముద్రించే బాధ్యతను తెలంగాణా కొత్త ప్రభుత్వం స్వీకరించాలన్నారు.కార్యక్రమంలో రాజశేఖర్, సాయిబాబు,నారాయణలు,చైతన్యగీతాలు ఆలాపించారు.

## మద్యపాన సేవనం.. ఓ పెనుభూతం

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : మద్యపాన సేవనం..మన పాలిట ఓ పెనుభూతం,శాపమని త్వరగా గ్రహించాలని ఈ తాగుడు అనే వినాశకర అలవాటును దూరంలో ఉంచగలిగితేనే ఆరోగ్యం పదికాలాల పాటు వర్థిల్లుతుందని అవగాహన సంస్థ ఆరోగ్య సదస్సులో పాల్గొన్న ఆరోగ్యాభిలాషులు,మంచి ఆరోగ్య ప్రచారకులు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ప్రముఖ మానసిక వైద్యనిపుణులు డాక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆలా ్కహాల్ తాగేవారు ప్యాటీలివర్,లివర్ సిర్రోసిస్ వంటి ప్రాణాంతక వ్యాధులబారిన పడుతుండడం అత్యంత ఆందోళనకరమైన విషయమన్నారు.మధుమేహ వ్యాధి నిపుణులు వి.వి.రామ్‌కుమార్ మాట్లాడుతూ మద్యాన్ని మంచినీళ్ళలాగా తాగుతూపోతే ప్రొటిన్ లెవల్స్ తక్కువై విపరీత అలసట కు గురికావడం,శరీరంతోపాటు కాళ్ళలో వాపు వచ్చి పొత్తికడుపులో ద్రవాలు పేరుకుపోవడం, రక్తంతోకూడిన వాంతులు,చివరికి ప్రాణనష్టం జరిగే స్థితి వస్తుందన్నారు.సభలో ఎవికె సుజాత,జమదగ్ని తదితరులు ప్రసంగించారు.

## ముగిసిన ఉరుసు

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : హజరత్ కాలే మస్తాన్‌షా అవులియా 132వ ఉరుసు మహోత్సవాలు గురువారంతో ముగిశాయి.ఐదు రోజులపాటు వైభవోపేతంగా ఉత్సవాలు జరిగాయి.సుదూరప్రాంతాలనుంచి సైతం భక్తులు విచ్చేసి దర్గాను దర్శించుకొని పూజలు చేశారు.చివరిరోజు గురువారం కావడంతో బాబాకు ప్రత్యేక పుష్పాలంకరణ జరిగింది.భక్తులకు అన్నసంతర్పణ చేశారు.వైద్యనిపుణులు దర్గా వద్ద అనారోగ్యం పాలైనవారిని పరీక్షించి మందులు ఉచితంగా పంపిణీచేశారు.బాబా ఆశీనులైన కుర్చీని యధాస్థానంలో ఉంచడంతో ఉరుసు ముగిసిందని ధర్మకర్త రావి రామో ్మహనరావు దూండేశ్వరీ లు తెలిపారు.

## ఆక్రమణలకు బ్రాండ్ అంబాసిడర్ ముస్తఫా

**--రాష్ట్ర టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు**

గుంటూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు ముస్తఫా వారి కుటుంబం గుంటూరు నగరంలో ఆక్రమణల బ్రాండ్ అంబాసిడర్లుగా మారారని,గుట్కా,గంజాయి వ్యాపారాలతో గుంటూరు ప్రతిష్టను దిగజార్చారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు ఆరోపించారు.గురువారం ఉదయం కొరిటెపాడులోని టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.ముస్తఫా పదవిని అడ్డుపెట్టుకొని ఆమె కుమార్తె నూరి ఫాతిమా బహిరంగంగా అధికారం చాలాయిస్తే తెరవెనుక గిల్లుడుతో అల్లుడు కొడుకు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు.బలహీన వర్గాలకు చెందిన బ్రహ్మానందరెడ్డి స్టేడియం దగ్గర రజక కల్యాణ మండపం రజకసత్రం జిఎంసీ కళ్యాణ మండపాన్ని ముస్తఫా కుటుంబ సభ్యులు అన్యాక్రాంతం చేశారని విమర్శించారు.మైనార్టీలకు చెందిన జిఎంసీ లాన్ జాన్ భాషా షాదిఖానా,అంజుమనల్ షాదిఖానా పక ్కన స్థలాన్ని ఆక్రమించుకున్నారన్నారు.అంజుమన్ సంస్థను,మసీదులను తమ ఆధీనంలోకి తీసుకొని ఇష్టారాజ్యాంగా వ్యవహరించారన్నారు.కాపులకు చెందిన జిఎంసీ కాపు కళ్యాణ మండపంపై కన్నేశారన్నారు.చంద్రబాబుపై అవాకులు చవాకులు పేలుతున్న నూరి ఫాతిమా మీ భర్త భూ దందాలకు,నాశి రకం కాంట్రాక్టులకు తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.నూరి ఫాతిమా మీ భర్త రెడ్డిపాలెంలోని 30ఎకరాల వక్ఫ్‌బోర్డు స్థలంలో పాగా వేయడానికి ప్రయత్నించింది నిజం కాదా..తూర్పు నియోజకవర్గంలో మామ హోదాని అడ్డుపెట్టుకొని కాంట్రాక్టు చేజిక్కించుకున్నది వాస్తవం కాదా అని కంచన్ల ప్రశ ్నించారు.గుంటూరు నగరంలో గంజాయితో మీ కుటుంబ సభ్యులు పట్టుబడటం,గుట్కా విక్రయాలకు సంబంధించి మాజి ఎస్పీ ఇన్‌ట్రాగేషన్ చేయడం వాస్తవం కాదా అని ఆయన నిలదీశారు.

## అరాచక పాలనకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి

గుంటూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : జగన్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని,రాష్ట్ర ప్రజలను ఓట్లు అడిగే నైతికహక్కు జగన్‌రెడ్డికి లేదని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు.గురువారం అర్బన్ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్‌రెడి ్డ నాశనం చేశారని ఆరోపించారు.రాష్ ్ట్రంలో ఎవరైనా వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే,వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.సామాజిక సాధికారిక యాత్ర పేరుతో యాత్ర చేస్తున్న వైసీపీకి ఆ నైతిక హక్కుందా అని ప్రశ్నించారు.రానున్న ఎన్నికల్లో వైసీపీ గుర్తు ఫ్యాన్‌కు ఓటువేస్తే మెడకు ఉరితాడు బిగించుకున్నట్లేనని అన్నారు.సంక్షేమ పథకాల పేరుతో కల్లోలం సృష్టిస్తున్న వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పడేందుకు ప్రజలు సిద ్ధంగా ఉన్నారన్నారు.వైసీపీ కక్షపూరిత రాజకీయాలతో రాష్ట్రాభివృద్ధి ముందుకు కదల్లేదని ఆరోపించారు.

## కార్యకర్తలకు అందుబాటులో ఉంటా:సుచరిత

తుళ్లూరు, ఫిబ్రవరి1, ప్రభాతవార్త: వైసీపీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని తాడికొండ నియోజకవర్గ వైసీసీ సమన్వయకర్త మేకతోటి సుచరిత అన్నారు. గురువారం తుళ్లూరు మండల పరిధిలోని వెంకటపాలెం టీటీడీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెంకటపాలెం, మందడం,



తాళ్లాయపాలెం, ఐనవోలు గ్రామాల్లో పర్యటించి స్థానిక వైఎస్సార్ సీపీ నేతలతో సమావేశమయ్యారు. వైఎస్సార్ సీపీలో కార్యకర్తలకే అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజవకర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, తుళ్లూరు మండల వైఎస్సార్ సీపీ అద్యక్షుడు కొప్పుల శేషగిరిరావు, గుంటూరు జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ తుమ్మూరు రమణారెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు బత్తుల కిషోర్, శృంగారపాటి సందీప్, ఆరేపల్లి జోజి తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలోనే 6,100 పోస్టులతో డిఎస్సీ నోటిఫికేషన్

## - టీచర్ అభ్యర్థులకు తీపివార్త: ఎంపి విజయసాయిరెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో టీచర్ అభ్యర్థులకు తీపికబురు అందించిందని, 6,100 పోస్టులతో ఒకటి రెండు రోజుల్లో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుందని రాజ్యసభసభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్‌మీడియా వేదికగా గురువారం పలు అంశాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 185 కేంద్రాల్లో 15 రోజులపాటు డిఎస్సీ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ విద్య అమలుకు శ్రీకారం:**
విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిన జగన్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వ పాఠశాల్లో ఐబి 'ఇంటర్నేషనల్ బాకలారేట్) విద్య అమలుకు శ్రీకారం చుట్టిందని విజయసాయిరెడినడ తెలిపారు. ఈమేరకు ఎస్సీ ఈఆర్టీ ఐబీ బోర్డు ఒప్పందం జరిగిందని తెలిపారు. ఈమేరకు ఈ ఏడాది ఉపాధ్యాయులు, అధికారులకు ఐబీపై శిక్షణ అందించనున్నట్టు తెలిపారు. 2025 సంవత్సరం నుంచి ఒకటో తరగతిలో ఐబీ సిలబస్ ప్రారంభం కానుందని,



ఉమ్మడిగా సర్టిఫికెట్ అందించనున్నట్టు తెలిపారు.. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయికి ప్రభుత్వ విద్యను తీసుకెళ్లిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదే అని అన్నారు.

**ఇంధన రంగంలో పెట్టుబడుల ప్రవాహం:**
రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతంలో భారీగా సోలార్, విండ్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయని, ఇంధన రంగంలో రూ,.22,302 కోట్ల పెట్టుబడులతో 5300 మందికి ప్రత్యక్షంగా వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని విజయసాయిరెడ్డి తెలిపారు.

## జిల్లా నూతన ఎస్పీగా తుషార్ డూడి

గుంటూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి: : గుంటూరు జిల్లా నూతన ఎస్పీగా తుషార్ డూడి బాధ్యతలు సీ ్వకరించారు.గుంటూరు జిల్లా ఎస్పీగా ఉన్న ఆరీఫ్ హాఫీజ నుండి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు.మొదటిగా ఎస్పీ కార్యాలయంలోని దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించి బాధ్యతలు



చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో మహిళల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తూ ముందుకు సాగుతానని నూతన ఎస్పీ తుషార్ డూడి తెలియజేశారు.అనంతరం గతంలో ఎస్పీగా పనిచేసిన ఆరీఫ్ హాఫీజ కు పోలీసు అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

## జిల్లా ఎస్పీకి ఉన్నతాధికారుల అభినందన

గుంటూరు విద్య, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : రాష్ట్ర ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీగా బదిలీ అయిన సందర ్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ను జిల్లా ట్రాన్స్‌పోర్టు డిప్యూటీ




కమీషనర్ కరీం,జిల్లా అటవీ శాఖాధికారి మహబూబ్ భాషా,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జమీర్ భాషా,ఆల్ మేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ జానీభాషా,జిల్లా అధ్యక్షులు కార్పొరేషన్ బాషాలు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలతో వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర తాత్కాలిక బడ్జెట్ పట్ల హర్షం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : కేంద్రంలో మోడీ ప్రభుత్వం తాత్కాలిక బడ్జెట్ ద్వారా దేశ ప్రజలకు ముఖ్యంగా రైతులకు మహిళలకు యువతకు ప్రోత్సాహాలు కల్పిస్తూ స్వయం సహాయకంగా అభివృద్ధి చెందడానికి దోహదకారిగా ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి,రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వి.పాండురంగ విఠల్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థా ్ధనికంగా విలేకరులతో విఠల్ మాట్లాడుతూ భారతదేశంలోని పేద బడుగు బలహీన వర్గాలకు రైతులకు,మహిళలకు కావలసినటువంటి పథకాల ద్వారా 2047నాటికి భారతదేశం ఆర్థికంగా ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉండే విధంగా ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు.గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గ్రామీణ ఉపాధికి 86వేల కోట్లు,వ్యవసాయ రంగానికి 125లక్షల కోట్లు ప్రకటించడం ద్వారా వ్యవసాయానికి రైతులకు మేలు చేసే బడ్జెట్ అని చెప్పటంలో సందేహం లేదని తెలిపారు.ఇలాంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రధాని నరేంద్రమోదీ,నిర్మలా సీతారామన్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వి.పాండురంగ విఠల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసు_్తన్నట్లు వెల్లడించారు.

## నిధుల సాధనలో వైసీపీ ప్రభుత్వం విఫలం

గుంటూరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : 2024లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి 10ఏళ్ళ కాలపరిమితి ముగుస్తున్నా రాష్ట్రానికి నిధుల సాధనలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తంచేశారు.గత 5ఏళ్ళలో వైసీపీ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోయిందని,25మంది ఎంపిలు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా తెస్తానని ఉత్తరకుమార ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి...31మంది ఎంపిలను పెట్టుకొని రాష్ట్రానికి ఏం సాధించారో చెప్పాలని డిమాండ్ చేశారు.విశాఖపట ్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం 53ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన..జగన్ ప్రభుత్వం ఇప్పటికి ఆ భూమిని అప్పగించకపోవడం ముమ్మాటికి మీ నిర్లక్ష్యం కాదా? అని ప్రశ్నించారు.భూమి ఇస్తే పనులు మొదులు పెడతామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశి ్వని వైష్ణవ్ ప్రకటన చూసి వైసీపి నాయకులు సిగ్గుపడాలన్నారు.విభజన చట్టంలో కేటాయించిన 11జాతీయ విద్యాసంస్థలను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొస్తే వాటికి



నిధులు కూడా తేలేకపోవడం జగన్‌రెడ్డి వైఫల్యం కాదా? అని నిలదీశారు.ఏపికి ప్రత్యేకహోదా సాధనకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు ఈ బడ్జెట్ సమావేశాలు చక్కటి అవకాశమని వైసీపీ నాయకులకు రాష్ట్రం పట్ల ఏమాత్రం చిత్తశుద్ది ఉన్నా...రాష్ట్రానికి ప్రత్యేకహోదా,విభజన హామీల సాధనకే కేంద్రంపై పోరాటం చేయాలని మన్నవ మోహనకృష్ణ వైసీపీ ప్రభుత్వానికి సూచించారు.

## సాంఖ్యిక శాస్త్రంలో జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : వర్సిటీలోని సాంఖ్యాకశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 1,2తేదిల్లో యుజిసి సౌజన్యంతో జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సత్యనారాయణ తెలిపారు.సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ "మ్యాథమెటిక్స్,స్టాటిస్టిక్స్ అండ్ డేటా అనాలసిస్ యూజింగ్ ఆర్" అనే అంశంపై



నిర్వహిస్తున్న ఈ జాతీయ సదస్సుకు కెనా ్య,ఢిల్లీ,మణిపాల్,రాజస్థాన్,తెలంగాణాలతోపాటు ఆంధ్రప్రదేశ్ నుంచి పలువురు కీలకోపన్యాసకులు హాజరవుతారని పేర్కొన్నారు.సదస్సుకు పరిశోధన పత్రాలు పంపించేవారు ఫిబ్రవరి 20వ తేది లోగా పంపాలని సూచించారు.బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,దూరవిద్య డైరెక్టర్ ప్రొఫెసర్ బి.నాగరాజు,సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు,ప్రొఫెసర్ ఏ.వాసుదేవరావు,ప్రొఫెసర్ కె.చందన్,డాక్టర్ రామ్‌కిరణ్,డాక్టర్ జిలానీ,డాక్టర్ శేఖరం తదితరులు పాల్గొన్నారు.

## 4న 'అవగాహన'లో ఆరోగ్య సభ

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 12ఏండ్ల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ ్యసభల్లో భాగంగా ఈ వారం యూరిన్ ఇన్‌ఫెక్షన్,బిపి,కిడ ్నల సంబంధిత వ్యాధులపై సభ ఏరా ్పటుచేసిందని సంస్థకార్యదర్శి కొండా శివ రామిరెడ్డి తెలిపారు.ఫిబ్రవరి 4వ తేది ఆది వారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభకు ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మీదేవి బోరెడ్డి ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు.ఆరోగ్యాభిలాషులందరూ "మన వద్దకే మన డాక్టర్లు" అంటూ అవగాహన సంస్థ నిర్వహిస్తున్న ఆరోగ్యసభకు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
కొత్తపేట బ్రాంచ్ (12920), చీరాల, బాపట్ల జిల్లా, పిన్ కోడ్ - 523157.

**డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత పేర్లు మరియు చిరునామా: శ్రీమతి గంజి మానస అలియాస్ మరియమ్మ, భర్త: కొండల రాయుడు, ప్రొప్రయిటర్ : శ్రీ సాయి గ్రౌండ్ నట్ మిల్, డి.నెం.3-119, పాపయపాలెం, వేటపాలెం మండలం - 523157. యూనిట్ చిరునామా: మెస్సర్స్ శ్రీ సాయి గ్రౌండ్ నట్ మిల్, ప్రొప్రయిటర్ : శ్రీమతి గంజి మానస అలియాస్ మరియమ్మ, భర్త : కొండల రాయుడు, డి.నెం.2-29-30/2, కారంచేడు రోడ్డు, పేరాల - 523157.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: EB-MSME-CC A/c No: 38724703646, EB-GECL A/c No: 39444994475.
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.20-01-2024 నాటికి రూ.10,93,492/- (అక్షరాల పది లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : 20-01-2024, ఎన్‌పిఏ తేది: 29-11-2023.
V) ఆస్తి వివరములు: శ్రీమతి గంజి మానస అలియాస్ మరియమ్మ, భర్త : కొండలరాయుడు గారికి చెందిన ఆస్తి : ఐటమ్-1: ప్రకాశం జిల్లా, చీరాల సబ్ డిస్ట్రిక్ట్, చీరాల మున్సిపాలిటీ, పేరాల, కారంచేడు రోడ్డు, సమీప డోర్ నెం.2-29-30, పేరాల గ్రామము ఎస్.నెం.132/2 లోని ఎ.0.56.1/2 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో 435.92 చ॥గ॥లు లేదా 364.42 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : వాకా శరత్ కుమార్ రెడ్డి గారి స్థలం ఈ వైపు - 76.00 లింకులు, దక్షిణం : తులసి కోటేశ్వరరావు గారి స్థలం ఈ వైపు - 118.00 లింకులు, పడమర : గంజి కొండల రాయుడు గారి స్థలం ఈ వైపు - 76.00 లింకులు, ఉత్తరం : ఐటమ్ నెం.2 స్థలం ఈ వైపు - 119.00 లింకులు.
ఐటమ్-2: ప్రకాశం జిల్లా, చీరాల సబ్ డిస్ట్రిక్ట్, చీరాల మున్సిపాలిటీ, పేరాల, కారంచేడు రోడ్డు, సమీప డోర్ నెం.2-29-30, పేరాల గ్రామము ఎస్.నెం.132/2 లోని ఎ.0.56.1/2 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో 155.00 చ॥గ॥లు లేదా 129.58 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఐటమ్ నెం.3 ఉమ్మడి బాట ఈ వైపు - 27.00 లింకులు, దక్షిణం : ఐటమ్ నెం.1 స్థలం ఈ వైపు - 119.00 లింకులు, పడమర : గంజి కొండల రాయుడు గారి స్థలం ఈ వైపు - 27.00 లింకులు, ఉత్తరం : మోదుకూరి లక్ష్మయ్య గారి స్థలం ఈ వైపు - 119.00 లింకులు.
ఐటమ్-3: ప్రకాశం జిల్లా, చీరాల సబ్ డిస్ట్రిక్ట్, చీరాల మున్సిపాలిటీ, పేరాల, కారంచేడు రోడ్డు, సమీప డోర్ నెం.2-29-30, పేరాల గ్రామము ఎస్.నెం.132/2 లోని ఎ.0.56.1/2 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో 42.00 చ॥గ॥లు లేదా 35.112 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఉమ్మడి బాట ఆస్తి. హద్దులు : తూర్పు : రాజా వీధి ఈ వైపు - 27.00 లింకులు, దక్షిణం : వాకా శరత్ కుమార్ రెడ్డి మరియు వాకా భరత్ కుమార్ రెడ్డి గార్ల స్థలం ఈ వైపు - 373.00 లింకులు, పడమర : ఐటమ్ నెం.2 స్థలం ఈ వైపు - 27.00 లింకులు, ఉత్తరం : మోదుకూరి లక్ష్మయ్య గారి స్థలం ఈ వైపు - 373.00 లింకులు.
పైన తెలిపిన ఐటమ్స్ (ఐటమ్ నెం.1 విస్తీర్ణం 435.92 చ॥గ॥లు + ఐటమ్ నెం.2 విస్తీర్ణం 155.00 చ॥గ॥లు + ఐటమ్ నెం.3 విస్తీర్ణం 42.00 చ॥గ॥లు, మొత్తం కలిపి ఒకే ఐటమ్‌గా కలదు) స్థలం, అందు గల సిమెంట్ ఫ్లేక్స్ షెడ్ అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు. (సేల్ డీడ్ నెం.2231/2018, తేది.27.04.2018 ప్రకారం)

పైన చెప్పబడిన ఋణ గ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచ్, చీరాల, బాపట్ల జిల్లా., వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదులు/ ఋణగ్రహీత/హామీదారు సంతకములు సరిగా లేనందున/నోటీసులు తిరిగి వచ్చినందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 01-02-2024
ప్రదేశం : కొత్తపేట
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా